# అథ సప్తమోఽధ్యాయః

## సువర్ణముఖర్యా కల్యానదీసఙ్గమః

భరద్వాజః :-

సువర్ణముఖరీం తత్ర సఙ్గతా మఙ్గళప్రదా ।
కల్యా నామ నదీ పుణ్యా కాళిన్దీ జాహ్నవీమివ ॥ 1

వృషభాచలసమ్భూతా తీర్థరాజవిరాజితా ।
నదీనాముత్తమా కల్యా కలుషౌఘవినాశినీ ॥ 2

నానాతరులతావ్రాత విభూషితతటద్వయా ।
మునిసఙ్ఘసుఖాఽఽవాసా పుణ్యాశ్రమసముత్కటా ॥ 3

ద్విజదత్తార్ఘ్యవిలసత్ కుశాక్షతలసత్తటా ।
అప్సరఃకుచకస్తూరీ పక్షాలనపఙ్కిలా ॥ 4

దన్తావలకటచ్యోత న్మదామ్బుసురభీకృతా ।
విప్రభూపాలవితత మఖయూపశతావృతా ॥ 5

అనావిలజలాపూర తోషితాశేషమానవా ।
ఏకైవాలం పరాకర్తుం మహానద్యోస్తు పాతకమ్ ॥ 6

తయోః సఙ్గతయోః స్తోతుం మహిమానం క ఈశతే ।
యత్ర బ్రహ్మశిలా నామ సరిన్మధ్యే చ వర్తతే ॥ 7

అగస్త్యతపసా పశ్చాత్ గయాసాన్నిధ్యమేతి చ ।
నదీద్వయజలే తత్ర స్నాతా పుణ్యే కురూద్వహ ॥ 8

మఖానాం పౌణ్డరీకాణాం శతస్య ఫలమాప్నుయుః ।
బ్రహ్మహత్యాదిపాపాని సమాయాన్తి పరిక్షయమ్ ॥ 9





# ఏడవ అధ్యాయము

## సువర్ణముఖరీనదితో కల్యానది కలయుట

భరద్వాజుడు:-

శుభప్రదమై పవిత్రమగు కల్యానది, కాళింది గంగానదిని కలిసినట్లు సువర్ణముఖరీనదిలో వచ్చి చేరెను. 1

ఈ కల్యానది శ్రీ వేంకటాచలమున పుట్టినది. తీర్థరాజములతో ప్రకాశించునది. నదులలో శ్రేష్ఠమైనది. పాపసముదాయముల పారద్రోలునది. 2

అనేక వృక్షములతోను తీవెలసముదాయములచే నలంకరింపబడిన రెండు తీరములు కలది. మునుల గుంపులకు సుఖముగా నివసించు స్థానమైనది. పవిత్రకుటీరములచే గొప్పదై యుండునది. 3

బ్రాహ్మణులర్పించిన దర్భలు అక్షతలచే ప్రకాశించు తీరముకలది. అప్సరాంగనలు స్తనముల కలంకారముగా ధరించిన కస్తూరిని కడుగుటచే కలుషితమైనది. 4

మదగజముల గండస్థలములనుండి స్రవించుచున్న మదజలముచే పరిమళించుచున్నది. బ్రాహ్మణులు రాజులు యజ్ఞమునకై పాతిన నూర్లకొలది స్తంభములచే నిండినది. 5

నిర్మల జలములచే మనుజుల నందరను సంతసపరచునది. పాపములను పారద్రోలుట కా రెండునదులలో నొకనదియే సమర్థమగుచుండ 6

సువర్ణముఖరీనదియు కల్యానదియు రెండును కలిసిన కలయిక యొక్క మాహాత్మ్యమును వర్ణింప నెవరును సమర్థులుకాజాలరు. ఈనదీ మధ్యభాగమున బ్రహ్మశిలయను నొక పెద్ద బండరాయి ఉన్నది.

అనంతర మా కల్యానది అగస్త్యుని తపముచే గయలో చేరుచున్నది. ఆ రెండు నదులు కలయు పవిత్రస్థలమున స్నానమొనరించిన వారు 8

వంద పౌండరీకయజ్ఞముల ఫలమును పొందుదురు. 9

తత్రాభిషేకపూతానాం నదీద్వితయసఙ్గమే ।
సఙ్గతా భవనాశిన్యా కృష్ణవేణీవ పావనీ ।
రాజతే స్వర్ణముఖరీ కల్యయా సఙ్గతా తదా ॥ 10

అథోదీచ్యాం మహానద్యాః యోజనార్ధే విరాజితే ।
యోజనోత్సేధసహితో విఖ్యాతో వేఙ్కటాచలః ॥ 11

సర్వేషామేవ తీర్థానాం ఆశ్రయోఽయం నగోత్తమః ।
అఞ్జనానన్తవృషభ నీలకేసరిపోత్రిణః ॥ 12

ఏతాన్యుపవనాన్యద్రేః స్యుర్నారాయణవేఙ్కటౌ ।
వరాహవపుషా పూర్వం స్వీకృతత్వాన్మధుద్విషా ॥ 13

వరాహక్షేత్రమిత్యార్యైః కీర్తితోఽయం మహీధరః ।
సువర్ణముఖరీతీరే విఖ్యాతే వేఙ్కటాచలే ॥ 14

వసత్యచ్యుతో నిత్యం అబ్ధీన్ద్రతనయాఽన్వితః ।
తస్మిన్ గిరౌ శ్రియా సార్ధం వసన్తం వేఙ్కటాధిపమ్ ॥ 15

సేవన్తే సిద్ధగన్ధర్వ మునిమానవదానవాః ।
తస్మిన్ విన్యస్తచిత్తానాం భక్తానాం పురుషోత్తమే ॥ 16

వాఞ్ఛితాన్యాశు సిద్ధ్యన్తి నశ్యన్తి విపదో ఽర్జున ।
యే స్మరన్తి జగన్నాథం వేఙ్కటాద్రినివాసినమ్ ॥ 17

అర్జునః:-
నిరస్తదోషాస్తే యాన్తి శాశ్వతం పదమవ్యయమ్ ।
వేఙ్కటాద్రౌ మహాపుణ్యే సురాసురనమస్కృతః ॥ 18

కథం ప్రాదురభూద్దేవో భగవాన్ కమలాపతిః ।
కస్య వా కృతినస్తత్ర ప్రసన్నో నిజమద్భుతమ్ ॥ 19





రెండు నదులును కలయు స్థలమున స్నానమొనరించినవారికి బ్రహ్మహత్యాదిపాపములు పూర్తిగా నశించును. గంగలో కలసిన పవిత్రకృష్ణానదివలె కల్యతో కలసి స్వర్ణముఖరీనది విరాజిల్లుచున్నది. 10

ఆ మహానది కుత్తరమున అర్ధయోజనదూరమున ఒక యోజనము ఎత్తుగల ప్రసిద్ధమైన శ్రీ వేంకటాచలపర్వతము ప్రకాశించుచున్నది. 11

సకల తీర్థరాజములకు నీ పర్వతము వాసస్థానమైనది. అంజనాద్రి, శేషాద్రి, వృషభాద్రి, వృషాద్రి, ఘనాద్రి, వరాహాద్రి 12

అను నవి వేంకటాచలమునకు ఉపవనములవంటి పర్వతములు పూర్వము శ్రీమన్నారాయణుడు వరాహరూపముతో నారాయణ వేంకటపర్వతములను స్వీకరించుటచే 13

నీ పర్వతమును "వరాహక్షేత్ర" మని పూజ్యులు పరిగణింతురు. సువర్ణముఖరీ నదీతీరమునందలి ప్రసిద్ధ శ్రీ వేంకటాచలమున 14

శ్రీమన్నారాయణుడు సముద్రుని కుమార్తెయగు శ్రీదేవితో గూడి నిత్యనివాసము నొనరించుచున్నాడు. ఆ పర్వతమున శ్రీదేవితోగూడ నివసించుచున్న శ్రీవేంకటాచలపతిని 15

సిద్ధులు, గందర్వులు, మునులు, మనుజులు, రాక్షసులు సేవించుచున్నారు. ఆ శ్రీమన్నారాయణునియందు మనస్సునుంచిన భక్తులకు 16

అర్జునా ! కోరినకోరికలు వెంటనే సిద్ధించి ఆపదలు నశించును. వేంకటాచల నివాసియగు శ్రీ శ్రీనివాసుని తలంచువారికి 17

**అర్జునుడు :-**
దోషములు నశించి నిత్యమును నాశరహితమునగు మోక్ష సామ్రాజ్యము లభించునని భరద్వాజమహర్షి తెలిపినంతనే అర్జునుడు మహర్షీ! పరమ పవిత్రమగు వేంకటాచలమున దేవతల చేతను రాక్షసులచేతను నమస్కరించబడు 18

శ్రీమన్నారాయణు డెట్లవతరించెను. ఏ పుణ్యాత్మున కనుగ్రహించి తన యద్భుతమును, 19

రూపం ప్రకాశయాఞ్చక్రే భుక్తిముక్తిఫలప్రదమ్ ।
విష్ణోర్దేవాధిదేవస్య మహిమానం మహామునే ॥ 20

శ్రోతుమిచ్ఛామి తత్త్వేన తన్మే కథయ విస్తరాత్ ।

## శ్రీవేంకటాచలవాసి భగవద్వైభవవర్ణనమ్

భరద్వాజః-
శృణు వేఙ్కటనాథస్య మహిమానం సమాహితః ॥ 21

విస్తరేణ సమాఖ్యాతుం బ్రహ్మణాఽపి న శక్యతే ।
ధన్యోఽసిఽఽదేవదేవస్య మాహాత్మ్యం మధువిద్విషః ॥ 22

యద్భక్తియుక్తోఽభూత్తాత శ్రోతుం మతి రరిన్దమ ।
కృతపుణ్యోఽస్మ్యహం పార్థ సర్వభూతపతేర్హరేః ॥ 23

పవిత్రాణి చరిత్రాణి స్తోష్యన్తే యన్మయాఽధునా।
పురా భాగీరథీతీరే జనకాయ మహాత్మనే ॥ 24

క్రతుదీక్షాప్రసక్తాయ విశుద్ధజ్ఞానశాలినే ।
వామదేవేన కథితాం కథాం పాపప్రణాశినీమ్ ॥ 25

కథయిష్యామి తే పార్థ విష్ణుకీర్తనపావనీమ్ ।
సర్వేషామేవ భూతానాం ఆద్యో నారాయణః ప్రభుః ॥ 26

జగన్మయో జగత్కర్తా చిత్స్వరూపో నిరఞ్జనః ।
సహస్రశీర్షా భగవాన్ సహస్రాక్షః సహస్రపాత్ ॥ 27

యస్య భాసా జగదిదం విభాతి సచరాచరమ్ ।
తస్మాత్పరతరం తేజః తస్మాత్పరతరం తపః ॥ 28

తస్మాత్పరతరం జ్ఞానం యోగస్తస్మాత్పరో న చ ।
విద్యా తస్మాదపి పరా నాస్తి పార్థ! నరర్షభ ! ॥ 29





భుక్తిని, మోక్ష(ఐహిక పారలౌకిక) ఫలముల నొసంగు రూపమును ప్రకాశింపజేసెను. ఓమహర్షీ! దేవతల కాదిదేవుడగు శ్రీమన్నారాయ ణుని మహిమను యథార్థముగా 20

వినగోరుచున్న నాకు విస్తారముగా దాని నెఱింగింపుమ'ని ప్రార్థించెను.

## శ్రీ వేంకటాచలమున నివసించు భగవంతుని వైభవమును వర్ణించుట

**భరద్వాజుడు:-**

అంత భరద్వాజు డతనితో శ్రీ వేంకటేశుని మహిమను సావధానుడవై వినుము. 21

మధువను రాక్షసుని సంహరించిన దేవదేవుడగు శ్రీవేంకటా చలపతి మహిమను విస్తారముగా నెఱింగించుటకు బ్రహ్మకైనను శక్యముకాదు. 22

వినుటకు నాయనా! శత్రుసంహారక! నీకు భక్తితో కూడిన బుద్ధికలుగుటచే నీవు ధన్యుడవు. అర్జునా! సర్వప్రాణులకు ప్రభువగు శ్రీమన్నారాయణుని 23

పవిత్ర చరిత్రములను స్తుతించుటచే నేను పుణ్యాత్ముడను. పూర్వము గంగ యొడ్డున మహాత్ముడును, 24

యజ్ఞదీక్షితుడును, పరిశుద్ధజ్ఞానము కలవాడునగు జనకునకు వాసుదేవుడు తెలిపినదియు, పాపములను నశింపచేయునదియు 25

శ్రీమన్నారాయణుని స్తుతించుటచే పవిత్రత నొనగూర్చునదియు నగు చరిత్రమును తెలిపెదను. ప్రాణుల కన్నిటికిని శ్రీమన్నారాయణుడే ఆది పురుషుడు. 26

జగత్తునంతను వ్యాపించియున్నవాడు. జగత్తునకు కర్తయైన వాడు, జ్ఞానస్వరూపుడు దోషరహితుడు షడ్గుణపూర్ణుడు. అనేక శిరస్సులను, నేత్రములను, పాదములను కలవాడు. 27

ఎవనికాంతిచే నీ జంగమస్థావరాత్మక ప్రపంచమంతయు ప్రకాశించు చున్నదో అతనికంటె గొప్ప తేజముకాని, తపముకాని 28

జ్ఞానము కాని యోగము కాని విద్యకాని పురుషాగ్రణీ ! అర్జునా! లేదు సుమీ. 29

సర్వేష్వపి చ భూతేషు సదా సన్నిహితః ప్రభుః ।
సర్వాణ్యపి చ భూతాని తస్మిన్నేవాఽసతే సుఖమ్ ॥ 30

స ఏవ యజ్ఞో యజ్వా చ సాధనం స్రుక్స్రువాదికమ్ ।
ఫలం ఫలప్రదాతా చ తత్సమ్ప్రాప్యా గతిస్తథా ॥ 31

వహ్నౌ ప్రణీతే పశునా ప్రోక్షితేన ప్రజుహ్వతి ।
యే తం ప్రయాన్తి తే యాన్తి గతిం తత్ప్రతిపాదితామ్ ॥ 32

కర్మబన్ధం పశుం కృత్వా జ్ఞానాగ్నౌ సమ్ప్రవర్తితే ।
యే జుహ్వతే తముద్దిశ్య తే తత్సాయుజ్యభాగినః ॥ 33

హరి స్సదాశివో బ్రహ్మా మహేన్ద్రః పరమః స్వరాట్ ।
సర్వేశ్వరస్య తస్యైతే పర్యాయాః పరికీర్తితాః ॥ 34

సమాహితోఽనుసన్ధత్తే య ఇదం పరమాత్మనః ।
నారాయణస్య మాహాత్మ్యం స నయాతి పునర్భవమ్॥ 35

చిదానన్దమయస్సాక్షీ నిర్గుణో నిరుపాధికః ।
నిత్యోఽపి భజతే తాం తాం అవస్థాం స యదృచ్ఛయా॥ 36

పవిత్రాణాం పవిత్రం యో హ్యగతీనాం పరా గతిః ।
దైవతం దేవతానాఞ్చ శ్రేయసాం శ్రేయ ముత్తమమ్ ॥ 37

బోధ్యానాం బోధ్య ఏకోఽసౌ ధ్యేయానాం ధ్యేయఉత్తమః।
వినయానాం సమధికో వినయో నయసంయుతః ॥ 38





పరాత్పరుడు సకల ప్రాణులయందు నెల్లపుడు వ్యాపించియున్నాడు. ప్రాణులన్నియు నాతనియందే సుఖించుచున్నవి. 30

అతడే యజ్ఞము. అతడే యజ్ఞము నొనరించువాడు, ఆ యజ్ఞానుష్ఠాన మునకు సాధనములగు నేతిని హోమము చేసెడి మానిగంటె మొదలగు పరికరములును, యజ్ఞఫలమును, యజ్ఞఫలము నొసంగువాడును, ఆ ఫలముచే పొందదగిన స్థానము నాతడే 31

వధింపబడి సంస్కరింపబడిన యాగపశువును వ్రేల్చుటచే అగ్ని హోత్రము బాగుగ మండుచుండగా దానిని సేవించుకొనినవారా మంత్రములచే చెప్పబడిన గతిని పొందుదురు. 32

తాము తావించిన పుణ్యపాపములను పశువుగాచేసి జ్ఞానమనెడు అగ్ని ప్రజ్జ్వలించుచుండగా భగవదర్పణబుద్ధితో నాహుతిని గావించు వారా నారాయణుని సాయుజ్యమును బడయుదురు. 33

హరి సదాశివుడు, బ్రహ్మ, మహేంద్రుడు, పరబ్రహ్మము, స్వరాట్ అను పేరులు శ్రీమన్నారాయణునకు మరియొకనామధేయములుగా ప్రసిద్ధి నొందుచున్నవి. 1. ఎల్లప్పుడును మంగళస్వరూపుడు, 2. స్వరూపగుణములచే అంతటను వ్యాపించియుండువాడు 3. పరమైశ్వర్యసంపన్నుడు 4. కర్మస్పర్శలేనివాడు. 34

ఎవడీ భగవంతుడగు నారాయణుని ఈ మాహాత్మ్యమును నిర్మలచిత్తముతో ననుసంధించునో వాడు మరల జన్మించడు. 35

జ్ఞానానందస్వరూపుడును, సాక్షీభూతుడును, హేయగుణ రహితుడును, తనకు కారణములు లేనివాడును, నిత్యుడైనను తన సంకల్పముచే నాయారూపములను స్వీకరించుచున్నాడు. 36

పవిత్రమైనవాటిలో పవిత్రుడును, దిక్కులేనివారికి గొప్పదిక్కును, దేవతలకు దైవమును, శుభముల కుత్తమశుభమైనవాడును, 37

తెలియదగిన వానిలో నొకే ముఖ్యమగు తెలియదగినవాడును, ధ్యానింపతగిన వాటిలో నుత్తమముగా ధ్యానింపతగినవాడును, వినయములలో నీతితోగూడిన గొప్ప వినయమైనవాడును, 38

తేజసాం జనకం తేజః ప్రకృష్టం తపసాం తపః ।
ఆధారః సర్వభూతానాం అనాద్యన్తో జనార్దనః ॥ 39

తస్యేదం భావవిజ్ఞానే మూఢా బ్రహ్మాదయోఽపి చ।
అజో గృహ్ణాతి జననం సర్వాత్మా హన్తి విద్విషః ॥ 40

స్వతన్త్రోఽపి స్వభక్తానాం పరతన్త్రః ప్రవర్తతే ।
స సాక్షీ కర్మణాం దేవః సర్వజ్ఞో గరుడధ్వజః ॥ 41

తస్య స్వరూపం మునయో మృగయన్తే సమాహితాః ।
సఙ్కర్షణో వాసుదేవః ప్రద్యుమ్నశ్చ తథా పునః ॥ 42

అనిరుద్ధ ఇతి ఖ్యాతం తన్మూర్తీనాం చతుష్టయమ్ ।
కీర్తితః ప్రణవః పశ్చాత్ హృదయం తస్య భాస్వరమ్ ॥ 43

భగవాన్ వాసుదేవశ్చ మన్త్రోఽయం తత్ప్రకాశకః ।
మన్త్రరాజమిమం నిత్యం ప్రజపేద్యః సమాహితః ॥ 44

## భగవత్కృత భూతసృష్ట్యాదివర్ణనమ్

స విష్ణోః కరుణాయోగాత్ సిద్ధీనాం భాజనం భవేత్ ।
ఆపన్నివారకః సమ్పత్ ప్రాపకో భుక్తిముక్తిదః ॥ 45

యథా ససర్జ భూతాని కల్పాదావేష మాధవః ।
తత్సర్వం కథయిష్యామి సమాహితమనాః శ్రుణు ॥ 46

తస్య చిన్తయతస్సర్గం తేజోరూపం పరం హరేః ।
విరిఞ్చి ఇతి విఖ్యాతం రాజసం గుణమాశ్రితమ్ ॥ 47

తస్య దేవస్య వదనాత్ శక్రో దేవః సపావకః ।
జజ్ఞే యశ్చ త్రిలోకేశః పాకకర్మణి యః ప్రభుః ॥ 48





తేజస్సుల పుట్టుక కాధారమైన తేజమును, తపస్సులలో గొప్పతపమును, సకల ప్రాణుల కాధారమైనవాడును, ఆది, అంతము లేనివాడును, జనార్ధనుడు 39

అగు శ్రీమన్నారాయణుని స్వరూపము బ్రహ్మాదులు నెఱుంగజాలని యజ్ఞులగుచున్నారు. బ్రహ్మ కంతర్యామియై సృష్టించుచున్నాడు. సర్వవ్యాపియగు పరమాత్మ శత్రువులను సంహరించుచున్నాడు. 40

శ్రీమన్నారాయణుడు స్వతంత్రుడైనను భక్తులకు పరతంత్రుడై యుండును. సర్వము నెఱుంగజాలిన గరుడవాహనుడగు శ్రీమన్నారాయణుడే మనము చేయు కర్మలకు సాక్షిభూతుడు. 41

ఆ శ్రీమన్నారాయణుని స్వరూపమును ఏకాగ్రచిత్తముతో మునులు వెదకుచుందురు. సంకర్షణుడు, వాసుదేవుడు, ప్రద్యుమ్నుడు, 42

అనిరుద్ధుడను నాలుగును భగవంతుని వ్యూహములు. ప్రకాశించు ఓంకారము భగవంతుని హృదయము. 43

"భగవాన్ వాసుదేవ" అను మంత్రమాపరమాత్మను ప్రకాశింప జేయునది. (ఓం నమో భగవతే వాసుదేవాయ) అనునీ మంత్రరాజ మును నిత్యమేకాగ్ర చిత్తముతో జపించిన మనుజుడు 44

### భగవంతుడొనర్చిన సృష్ట్యాదులను వర్ణించుట

భగవదనుగ్రహముచే సకల సిద్ధులను బడయగలడు. శ్రీమన్నారాయణుడు ఆపదలను బాపువాడు. సంపదలనొసంగు వాడు, ఇహపరలోక సౌఖ్యముల నొసంగువాడు45

కల్పాదియందీ శ్రీమన్నారాయణుడు ప్రాణులనెట్లు సృజించెనో చెప్పెదను సావధానముగా వినుము. 46

సృష్టినిగూర్చి ఆలోచించుచున్న శ్రీమన్నారాయణుని గొప్ప తేజము రజోగుణము ప్రధానమైన బ్రహ్మయని విఖ్యాతిని పొందినది. 47

ఆ శ్రీమన్నారాయణుని ముఖమునుండి త్రిలోకముల ప్రభువగు దేవేంద్రుడును అన్నిటిని పక్వమొనరించుటకు నాథుడగు అగ్నియు పుట్టిరి. 48

మనసశ్చాభవచ్చన్ద్రః కరుణానిత్యశీతలాత్ ।
అపాం సర్వౌషధీనాఞ్చ మిత్రాణాం రక్షకస్సదా ॥ 49

నేత్రాభ్యా ముదభూత్సూర్యః తస్య విశ్వప్రకాశకః ।
శీతోష్ణవర్షకృత్కాల కారణం తేజసాం నిధిః ॥ 50

ప్రాణేభ్యో ఽ స్య జగత్ప్రాణః సమీరః సమజాయత ।
ధర్తా గ్రహర్క్షస్వర్గఙ్గా విమానానాం మహాబలః ॥ 51

నాభిదేశాత్సముత్పన్నం అన్తరిక్షం మహాత్మనః ।
తస్యాసీచ్ఛిరసో వ్యోమ భూతసమ్భవకారణమ్ ॥ 52

పాదామ్బుజాభ్యాముదభూత్ భూమిర్భూతగణాశ్రయాః ।
వినిఃసృతా దిశః సర్వాః శ్రోత్రాభ్యాం పరమాత్మనః ॥ 53

భూర్భువాద్యాస్తథా లోకాః స్మరణాత్తస్య జజ్ఞిరే ।
రసాతలాదిలోకాశ్చ యక్షరక్షోగణాశ్రయాః ॥ 54

ముఖబాహూరుపాదేభ్యో జనయామాస స క్రమాత్ ।
బ్రాహ్మణాన్ క్షత్రియాన్ వైశ్యాన్ శూద్రాదీంశ్చ కురూద్వహ॥ 55

ఛన్దాంసి యజ్ఞాస్తురగా గావో మేషావికాదయః ।
అతర్క్యప్రభవాం తస్మాత్ ఉత్పత్తిం ప్రతిపేదిరే ॥ 56

సఙ్కల్పాద్దేవదేవస్య తస్య స్థావరజఙ్గమమ్ ।
భూతజాతమభూత్కాలో భూతో భావీ భవంస్తథా ॥ 57

పిబత్యమ్బు సముద్రాణాం బడబానలరూపధృక్ ।
కల్పాన్తకాలే తత్సర్వం విసృజత్యాత్మని స్థితమ్ ॥ 58

సఞ్చారయతి భూతానాం వృత్తిం సూర్యేన్దురూపధృక్।
తమోనిరసనాచ్చాపి కాలధర్మప్రవర్తనాత్ ॥ 59





ఎల్లపుడును దయచే చల్లనగు మనసునుండి నీటికిని ఔషధముల కన్నిటికిని, స్నేహశీలురకు రక్షకుడగు చంద్రుడు జనించెను. 49

శ్రీమన్నారాయణుని కనులనుండి ప్రపంచమును ప్రకాశింపజేయు నట్టి చలి వేడి వర్షములను కలిగించు కాలమునకు కారణుడును, తేజస్సులకు నిధియునగు సూర్యుడు జనించెను. 50

శ్రీమన్నారాయణుని ప్రాణములనుండి జగత్తునకు ప్రాణమైన వాడును, లెస్సగ సంచరించువాడును గ్రహములు నక్షత్రములు, ఆకాశగంగలను, విమానములను ధరించు మహా బలశాలియగు వాయువు జనించెను. 51

శ్రీమన్నారాయణుని నాభి ప్రదేశమునుండి ఆకాశము పుట్టెను. అతని శిరస్సు నుండి ప్రాణులు పుట్టుటకు కారణమగు ఆకసము జనించెను. 52

పాదపద్మములనుండి ప్రాణికోటి కాధారమగు భూమియు, చెవులనుండి సకల దిక్కులును పుట్టెను. 53

శ్రీమన్నారాయణుని సంకల్పము వలన భూలోకము, భువర్లోక మును, యక్షులకు రాక్షసుల సమూహముల కాశ్రయములగు పాతాళలోకాదులును జనించెను. 54

ఓ యర్జునా! శ్రీమన్నారాయణుని ముఖమునుండి బ్రాహ్మణులును, బాహువులనుండి క్షత్రియులును, తొడలనుండి వైశ్యులును, పాదములనుండి శూద్రులును 55

వేదములు, యజ్ఞములు, గుఱ్ఱములు, ఆవులు, మేకలు, గొఱ్ఱెలు మొదలగునవి యన్నియు యెట్లు పుట్టెనో తెలియకుండ పుట్టినవి. 56

ఆ శ్రీమన్నారాయణుని సంకల్పమువలన చరాచరాత్మకమగు సకల ప్రాణులును, భూత, భవిష్యద్వర్తమానకాలములును సృజింపబడెను. 57

బడబానలరూపమున సముద్రములలోని నీటినిత్రాగి తన యందలి యా నీటినంతను కల్పాంతమున విడచును. 58

సూర్యచంద్రుల రూపమున చీకటిని పోగొట్టుట కాలధర్మములను నడపుట మూలముగ సకల ప్రాణుల వ్యాపారములను సాగించుచున్నాడు. 59

జగన్తి కల్పవిరమే విన్యస్య స్వోదరాన్తరే ।
లీలాబాలాకృతి శ్శేతే వటపత్రే మహాంబుధౌ ॥ 60

అథ చోదగ్రభోగీన్ద్ర భోగతల్పే సుఖోచితే ।
యోగనిద్రామవాప్నోతి సద్వితీయోఽబ్జవాసయా ॥ 61

నాభికాసారసమ్భూతాత్ జనయామాస పఙ్కజాత్ ।
సర్వేషాం జగతాం నాథో విధాతారం చతుర్ముఖమ్ ॥ 62

లీలా హ్యేషా ముకున్దస్య స్వేచ్ఛాయోగప్రవర్తినః ।
విజ్ఞాయతే న కేనాఽపి యాథార్థ్యేన స ఈశ్వరః ॥ 63

యదా ధర్మస్య హాని స్స్యాత్ అధర్మో వర్ధతే యదా ।
యదా వా మహతీం పీడాం భజన్తే దేవతాగణాః ॥ 64

యదాఽవలేపదుర్వారాః యాన్తి వృద్ధిం సురద్రుహః ।
భూమే ర్భూమిజనానాఞ్చ యదోదేతి మహద్భయమ్ ॥ 65

యదా వా నిజభక్తానాం సాధూనామనివారితా ।
దురన్తాతఙ్కజననీ విపత్ సముపజాయతే ॥ 66

తదా తదనురూపాణి రూపాణ్యాస్థాయ కౌతుకాత్ ।
అధర్మమవధూయాఽశు కురుతే జగతో హితమ్ ॥ 67

సృజతి విధిసమాఖ్యో రాజసేనాఽత్మజోఽసౌ
వహతి హరిసమాఖ్యః సత్త్వనిష్ఠః ప్రపఞ్చమ్ ।
హరతి హరసమాఖ్యస్తామసీమేత్య వృత్తిం
మధుమథనమహిమ్నామస్తి వేత్తా న కోఽపి ॥ 68

యజ్ఞాఙ్గైః కృతసకలాఙ్గసన్ధిబన్ధం వారాహం వపురధిగమ్య లోకనాథః ।
శైలేఽస్మిన్నభజదసౌ యథా నివాసం తద్వక్ష్యే శృణు విబుధాధినాథసూనో॥69

ఇతి శ్రీస్కాన్దపురాణే తీర్థఖణ్డే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే
సృష్ట్యాది వర్ణనం నామ సప్తమోఽధ్యాయః





శ్రీమన్నారాయణుండు ప్రళయకాలమున ప్రపంచమును తన గర్భమున నుంచుకొని చిన్నబాలుని రూపముతో సముద్రమున మఱ్ఱియాకుపై పవళించెను. 60

సుఖముగానుండు గొప్పదైన ఆదిశేషుని శరీరముచే నమర్పబడిన పానుపుపై శ్రీదేవితోగూడ యోగనిద్రలో నుండును. 61

నాభియనెడు సరస్సునబుట్టిన పద్మమునుండి సకలజగత్తులకును ప్రభువగు శ్రీమన్నారాయణుడు నాల్గుముఖములుకల సృష్టికర్తయగు బ్రహ్మను సృజించెను. 62

ఇది యంతయు సంకల్పమాత్రముననే ప్రవర్తించు శ్రీమన్నారాయ ణుని లీల, శ్రీమన్నారాయణు నెవ్వరును యథార్థముగా నెరుంగ జాలరు. 63

ఎప్పుడు ధర్మము నశించునో, అధర్మము వృద్ధిపొందునో, దేవతా సమూహము లెపుడు మిక్కిలి బాధచెందునో 64

రాక్షసులెపుడు గర్విష్ఠులై వారింప శక్యముకాక వృద్ధినొందుదురో భూమికిని, భూలోకవాసుల కును ఎపుడు గొప్పభయము సంభవించునో 65

ఎపుడు తన భక్తులగు సజ్జనులకు అడ్డుటకు శక్యము కాని మిక్కిలి భయంకరమగు నాపద సంభవించునో 66

అపుడందులకు తగిన యవతారములను కుతూహలముగా ధరించి వెంటనే అధర్మమును పోగొట్టి లోకకల్యాణము నొనగూర్చును. 67

శ్రీమన్నారాయణుడు పుత్రుడగు బ్రహ్మయను పేరుతో రజోగుణము నాశ్రయించి ప్రపంచమును సృజించుచున్నాడు. శ్రీమన్నారాయణుడు హరియను పేరు కలవాడై సత్త్వగుణోపేతుడై ప్రపంచమును రక్షించుచున్నాడు. హరుడను పేరున తమోగుణనిష్ఠుడై ప్రపంచమును సంహరించుచున్నాడు. శ్రీమన్నారాయణుని మహిమ నెవరును యెఱుంగజాలరు. 68

దేవేంద్రనందనా! శ్రీమన్నారాయణుడు యజ్ఞాంగములచే సమస్త అవయవములను కూర్చుకొనిన వరాహరూపమునంది ఈ పర్వతమున నెట్లు నివసించెనో చెప్పెదను వినుము. 69

**శ్రీస్కాందపురాణమున తీర్థఖండమున శ్రీ వేంకటాచల మాహాత్మ్యమున**
**సృష్ట్యాదులను వర్ణించుట అనెడు ఏడవ అధ్యాయము.**

# అథ అష్టమోఽధ్యాయః

## వరాహకృత ధరణ్యుద్ధరణక్రమః

భరద్వాజః-

పురా నిశాత్యయే ధాతుః ప్రబుద్ధో మధుసూదనః ।
పునః ప్రవృత్తిం భూతానాం అన్వియేష ధియా భృశమ్॥ 1

వినా వసుమతీమన్యే భూతౌఘధరణక్షమాః ।
న భవన్తీతి హృదయే తర్కస్తస్యాజని ధ్రువః ॥ 2

అపశ్యత్ప్రణిధానేన మహీం పాతాళగోచరామ్ ।
అతిమాత్రభయోద్విగ్నాం పరీతాం మహతాఽమ్బునా॥ 3

ప్రతిపేదే తదా రూపం భూసముద్ధరణోచితమ్ ।
ఉపాకర్మోష్ఠ మనల జిహ్వం ప్రణవఘోషణమ్ ॥ 4

చతురామ్నాయచరణం ప్రాయశ్చిత్తఖురాఞ్చితమ్ ।
ప్రాగ్వంశకాయం విలస ద్దర్భరోమావలీయుతమ్ ॥ 5

ప్రవర్గ్యావర్తసమ్పన్నం దక్షిణాగ్న్యుదరాన్వితమ్ ।
స్రుక్తుణ్డమఖిలైః సర్వైః సంవిభక్తాఙ్గసన్ధికమ్ ॥ 6

దివ్యసూక్తసటాజాలం పరబ్రహ్మశిరస్తథా ।
హవ్యకవ్యరయోపేతం విశుద్ధపశుజానుకమ్ ॥ 7

ఉక్తాత్యుక్తాదికచ్ఛన్దో మార్గతన్త్రబలాన్వితమ్ ।
సర్వయజ్ఞమయం దివ్యం వారాహం రూపమాస్థితః ॥ 8

అన్వేష్టుం ధరణీమబ్ధేః వివేశ సలిలాన్తరమ్ ।
దంష్ట్రాబాలశశాఙ్కోత్థ లసత్కాన్తిచయైర్ద్రుతాత్ ॥ 9







# ఎనిమిదవ అధ్యాయము

## వరాహస్వామి భూమినుద్ధరించిన విధము

భరద్వాజుడు -

బ్రహ్మకు రాత్రి గడచినంతనే శ్రీమన్నారాయణుడు యోగనిద్రనుండి మేల్కాంచి
మరల ప్రాణులను సృష్టింపవలెనని సంకల్పించెను. 1

శ్రీమన్నారాయణుని మనమున "భూదేవితప్ప ఇతరు లెవరును ప్రాణిసమూహముల
భరింపజాలరను" నూహ కలిగెను. 2

పాతాళలోకమున కనుపించుచున్నట్టియు, మిక్కిలి భయముగొని యున్నట్టియు,
విపరీతమైన నీటితో చుట్టుముట్టియున్నట్టియు భూమిని ధ్యానదృష్టితో చూచెను. 3

ఆ భూమి నుద్ధరించుటకై తగినట్టిదియు సంస్కారపూర్వకముగా వేదమును చదువ
మొదలిడు కర్మయే పెదవిగను, అగ్నిహోత్రము నాలుకగను ఓంకారము
గర్జనముగను, 4

నాల్గువేదములు పాదములుగను, ప్రాయశ్చిత్తమే డెక్కలుగాను, యజ్ఞశాల
పురోగృహమే శరీరముగను ప్రకాశించు దర్భలే రోమములుగను 5

అగ్నిష్టోమాదియజ్ఞములకు అంగభూతమైన యాగవిశేషమే సుడిగా (నాభిగా) కలిగి
యుండి, దక్షిణాగ్నులే ఉదరముగను, స్రుక్కులే మూతిగను సకలవిధయజ్ఞసామగ్రులచే
నొనర్పబడిన యవయవ సంఘాతము కలిగి, 6

దివ్యసూక్తములనెడు జూలును, పరబ్రహ్మమే తలగను, హవ్యకవ్యములే వేగముగా
కలిగి పరిశుద్ధ యజ్ఞపశువే తొడలుగా గలిగి 7

ఉదాత్తానుదాత్తస్వరితప్లుత స్వరరూపమగు సిద్ధాంతబలముతో నొప్పు
సర్వయజ్ఞాంగములచే కూడిన దివ్యమగు వరాహ రూపమును ధరించి 8

కోర యనెడు చార చంద్రునినుండి ప్రసరించి ప్రకాశించు కాంతిపుంజము భూమిని
వెతుకుటకై అకస్మాత్తుగ సముద్రజలము లోపల ప్రవేశించెను. 9

కల్పాన్తసమయస్ఫీతం తమిస్రమపసారయన్ ।
అభిభూతామ్బుభృద్ఘోషైః ముహుః బ్రహ్మాణ్డకన్దరాన్ ॥ 10

నినాదముఖరాన్ కుర్వన్ గాఢైర్ఘురుఘురుస్స్వనైః ।
ఖురప్రఖురవిన్యాసైః జర్జరీకృతవిగ్రహమ్ ॥ 11

ఇతస్తతో విలుఠయన్ ఉరగాణామధీశ్వరమ్ ।
తీవ్రైర్నిఃశ్వాసపవనైః ఆపాతాలం సరిత్పతేః ॥ 12

ప్రాపయన్నతలస్పర్శం అన్తరం దర్శనీయతామ్ ।
అతిదీర్ఘేణ పోత్రేణ మగ్నోన్మగ్నేన వారిధేః ॥ 13

సంక్షోభితాని పాథాంసి కుర్వన్నన్తర్యయౌ తథా ।
సప్తపాతాలమూలాధః స్థితాం తోయే భయాకులామ్ ॥ 14

వేపమానాం సమాలోక్య ధరణీం హృష్టమానసః ।
తామారోప్య స్వదంష్ట్రాగ్రం ఉన్మమజ్జ సరిత్పతేః ॥ 15

సంస్తూయమానో మునిభిః జనలోకనివాసిభిః ।
తస్మిన్నుద్వహతి ప్రేమ్ణా దేవే వసుమతీం క్షణమ్ ॥ 16

ప్రతిసీరా బభూవామ్భో వారిధేర్మఙ్గలోచితా ।
తదుత్తారణవేలాయాం వరాహవపుషోఽర్జున ॥ 17

గమ్భీరఘోషైరమ్భోధిః ప్రాప మఙ్గలతూర్యతామ్ ।
ఉద్వృత్తవీచీవిక్షిప్త శీకరాసారసఙ్గతః ॥ 18

భేజే ముక్తాఫలచయో మఙ్గలాక్షతవిభ్రమమ్ ।
ఉదూఢా తేన దేవేన సా బభౌ సలిలాఽఽప్లుతా ॥ 19

గాఢరాగసముత్పన్న స్వేదక్లిన్నతనూరివ ।
ఇత్థముద్ధృత్య భగవాన్ మహీం పాతాలమూలతః ॥ 20





ఆ కాంతిపుంజములచే ప్రళయకాలమున దట్టముగా నలమి కొనియున్న చీకటిని తొలగించుచు మేఘగర్జనమును ధిక్కరించు 10

పెద్దవైన ఘురుఘురుధ్వానములచే బ్రహ్మాండములను ప్రతిధ్వనింప జేయుచు, డెక్కలను దృఢముగా మోపుచుండుటచే శిథిలమగుచున్న శరీరముగల 11

నాదిశేషుని ఇటునటు దొర్లించుచు, తీవ్రమగు నిట్టూర్పు గాడ్పులచే సముద్రము యొక్క లోపలభాగమునంతను 12

పైకి కాన్పించున ట్లొనరించుచు, మునుగుచు తేలుచున్న మిక్కిలి పొడవైన ముట్టెతో వరాహరూపముచే 13

సముద్రముయొక్క నీటిని కలతనొందించుచు లోనికి జొచ్చెను. ఏడు పాతాళలోకముల క్రింద భయోద్విగ్నయై యుండి 14

వణుకుచున్న భూమినిగాంచి సంతసించినవాడై ఆ భూమిని తన కోరలపై నుంచుకొని 15

జనలోకమున నివసించు మునులచే స్తుతింపబడుచు సముద్రమునుండి లేచెను. ప్రేమతో నట్లు శ్రీమన్నారాయణుడు భూమిని లేవనెత్తగనే 16

సముద్రమునందలి నీరు ఒక్కక్షణకాలము మంగళార్థమూవేయు తెఱవలెనాయెను. ఆ భూదేవి నుద్ధరించు సమయమున వరాహ రూపుడగు శ్రీమన్నారాయణుని యొక్క 17

గంభీరములగు ధ్వనులచే సముద్రము మంగళవాద్యముల ధ్వనిని బడసెను. పైకి లేచిన కెరటములచే నెగురగొట్టబడుచున్న తుంపరుల వర్షముతో గూడిన18

ముత్యాలసమూహము, మంగళాక్షతలో యను భ్రమను వహిం చెను. ఆ వరాహస్వామి పై కెత్తిన భూదేవి నీటితో తడిసి, 19

గొప్పది యగు ననురాగముచే నుద్భవించిన చెమటచే తడసిన శరీరము కలదివలె ప్రకాశించెను. ఇట్లు వరాహస్వామి భూదేవిని పాతాళలోకమునుండి లేవనెత్తి20

సుదృఢం స్థాపయామాస మధ్యేఽమ్బునిధిపాథసామ్ ।
తేనోద్ధృతాయాం మేదిన్యాం పూర్ణం తదమ్బునభోన్తరే ॥ 21

జలం తత్కృతమర్యాదాఽవ్యవచ్ఛిన్నమభూత్తదా ।
సంస్థాప్య పృథివీమిత్థం తదుర్వ్యాధారసిద్ధయే ॥ 22

దిగ్గజానహిరాజఞ్చ కమఠఞ్చ న్యవేశయత్ ।
తేషామపి చ సర్వేషాం ఆధారత్వేన సాదరమ్ ॥ 23

అవ్యక్తరూపాం స్వాం శక్తిం యుయోజ చ దయానిధిః।
తతో ధరాం సముద్ధృత్య స్థితం కిటితనుం హరిమ్ ॥ 24

తుష్టువుః సనకాద్యాస్తం జనోలోకనివాసినః ।
తదా వరాహవపుషం ఆరాధ్య పురుషోత్తమమ్ ।
తదాజ్ఞయా జగద్బ్రహ్మా యథాపూర్వమకల్పయత్ ॥ 25

అర్జునః :-
కల్పాన్తసలిలే మగ్నా కథం తిష్ఠతి భూరియమ్ ।
సప్తపాతాలలోకాధః కిమాధారా మహామునే ॥ 26

కల్పకాలః కియానేషః స్యాత్తద్వృత్తిశ్చ కీదృశీ ।
ఏతద్విస్తార్య సకలం మమ బ్రహ్మన్! మునే! వద ॥ 27

## కల్పవృత్తాంత వర్ణనపూర్వకం శ్వేతవరాహావతారవర్ణనమ్

భరద్వాజః :-
వినాడికానాం షష్ట్యా స్యాత్ నాడికైకా దినం భవేత్ ।
తత్ షష్ట్యా దివసాస్త్రింశత్ మాసః పక్షద్వయాత్మకః ॥ 28

మాసౌ ద్వావృతురిత్యుక్తం తైః షడ్భిర్వత్సరో భవేత్ ।
అయనద్వితయాకారః శీతవర్షోష్ణసంశ్రయః ॥ 29





సముద్ర నీటిమధ్యమున స్థిరముగా నిలిపెను. అందువలన భూమ్యాకాశములు నిండి 21

సముద్రజలము భగవంతునిచే నేర్పరుపబడిన హద్దును మీరెను. ఇట్లు భూమిని నిలిపి, దాని కాధారముగా 22

దిగ్గజములను, శేషుని, కూర్మమును ప్రవేశపెట్టెను. వాటినన్నిటిని భరించుటకై ఆదరముతో

దయాసముద్రుడగు శ్రీమన్నారాయణుడు కనబడని తన శక్తిని నియమించెను. అట్లు భూదేవి నుద్ధరించి నిలచిన వరాహరూప ధారియగు శ్రీమన్నారాయణుని 24

జనలోకనివాసులగు సనకాదిమహర్షులు ఆరాధించి సంతసించిరి. శ్రీమన్నారాయణుని ఆజ్ఞచే చతుర్ముఖుడు ప్రపంచమును యథాప్రకారముగా సృజించెను అని తెలిపినంతనే

**అర్జునుడు**

అర్జునుడు ప్రళయకాల నీటిలో ఈ భూమిఎట్లుండెను? సప్తపాతాళ లోకములకు క్రిందుగా దేని నాధారముగా స్వీకరించి యుండెను? 26

ఈ భూమికి కల్పకాలమెంతయో? అపుడది ఏవిధముగా నుండునో? దానిని నాకు విస్తారముగా నెఱింగింపుమని భరద్వాజు నడిగెను. 27

## ప్రళయకాల వృత్తాంతమును వర్ణించు శ్వేత వరాహావతార వర్ణనమ్

**భరద్వాజుడు :-**

అర్జునుని ప్రశ్నకు భరద్వాజుడిట్లు చెప్పదొడంగెను. అరువది విఘడియలతో నొక ఘడియ యగును. అరువది ఘడియలతో నొక దినమగును. ముప్పది దినములతో శుక్లకృష్ణ పక్షములతో గూడిన నొక మాసమగును. 28

రెండుమాసములొక ఋతువు. అట్టి యారుఋతువులతో శీతకాలము, వర్షకాలము, వేసవికాలములతో కలసి ఆరారు మాస ములుగా విభజింపబడిన రెండయనములొక సంవత్సరమగును. 29

దేవాసురాణామన్యోన్యం అహోరాత్రం విపర్యయాత్ ।
ఉత్తరం దక్షిణం భానోః అయనే తే యథాక్రమమ్ ॥ 30

మానుషాబ్దైః ఖఖవ్యోమ ఖాక్షిపావకసాగరైః ।
మహాయుగం భవేత్పార్థ కృతాద్యాకారసంయుతమ్॥ 31

సప్తత్యా సైకయా కాలో యుగానామన్తరం మనోః ।
అస్మిన్ శ్వేతవరాహాఖ్యే కల్పే జాతాన్ మనూన్ శృణు॥ 32

స్వాయంభువః స్యాత్ప్రథమః తతః స్వారోచిషో మనుః ।
ఉత్తమస్తామసాఖ్యశ్చ రైవతశ్చాక్షుషాహ్వయః ॥ 33

ఏతే గతాః ప్రాఙ్మనవః షట్ సేన్ద్రసురతాపసాః ।
వైవస్వతో వర్తతేఽద్య సప్తమో మనురర్జున ॥ 34

ఆదిత్యవసురుద్రాద్యాః తత్కాలే దేవతాగణాః ।
ఇష్ట్వాఽశ్వమేధశతకం తేజస్వీ ప్రాప శక్రతామ్ ॥ 35

విశ్వామిత్రోఽహమత్రిశ్చ జమదగ్నిశ్చ కాశ్యపః ।
వసిష్ఠో గౌతమశ్చైవ తే వై సప్తర్షయోఽర్జున ॥ 36

ఇక్ష్వాకుప్రముఖాః శూరాః మనుపుత్రా మహాబలాః ।
అవనీం పాలయామాసుః నిత్యం ధర్మపరాయణాః ॥ 37

సూర్యదక్షబ్రహ్మధర్మ రుద్రాణాం పఞ్చ సూనవః ।
సావర్ణిరౌచ్యభౌమాద్యాః భవిష్యన్మనుసప్తకమ్ ॥ 38

చతుర్దశ విధాతుస్తే భవన్తి మనవోఽహని ।
తత్కల్పసఞ్జ్ఞం తస్యాన్తే నిశా స్యాత్తత్సమా శృణు ॥ 39

దినావసానసమయే బ్రహ్మణః పాణ్డునన్దన ।
జాయతేఽవగ్రహో ఘోరః పృథివ్యాం శతవార్షికః ॥ 40





సూర్యుని సంచారభేదములచే ఉత్తరాయనమనియు, దక్షిణాయన మనియు రెండు అయనములుండును. అందు దక్షిణాయనము దేవతలకు రాత్రి రాక్షసులకు పగలు, ఉత్తరాయనము దేవతలకు పగలు రాక్షసులకు రాత్రిగాను పరిగణింపబడును. 30

మనుష్య మానముతో డెబ్బదిమూడులక్షల యిరువదివేల సంవత్సరములు కృత త్రేతద్వాపరకలియుగములతో కలసి ఒక మహాయుగముగా పరిగణింపబడును. 31

డెబ్బదియొక్క యుగముల కాలము ఒక మన్వంతరమగును. ఈ శ్వేతావరాహకల్పమున పుట్టిన మనువులను వినుము. 32

మొదట స్వాయంభువ మనువు పిమ్మట స్వారోచిష మనువు, అనంతర ముత్తముడు, తామసాఖ్యుడు, రైవతుడు, చాక్షుషుడను వారలు పుట్టిరి. 33

వీరార్గురును తొల్లింటి మనువులున్ను అప్పటి ఇంద్రునితోను దేవర్షులతోను గతించిపోయిరి. అర్జునా! ఇపుడేడవవాడగు వైవస్వత మనువు కలడు. 34

ఆకాలమున సూర్య, వసు, రుద్రాది దేవతా సమూహము లుండిరి. వారలలో తేజశ్శాలియగువాడు నూరశ్వమేధయాగముల నొనరించి దేవేంద్రపదవినందెను. 35

విశ్వామిత్రుడు, నేను, అత్రి, జమదగ్ని, కశ్యపుడు, వసిష్ఠుడు, గౌతముడను వారేడ్గురును సప్తర్షులని పరిగణింపబడుదురు. 36

శూరులును, మహాబలవంతులును, ధర్మమార్గప్రవర్తకులును ఇక్ష్వాకు మొదలగు మనుపుత్రులు భూమిని పాలించిరి. 37

సూర్య, దక్ష, బ్రహ్మ, ధర్మ, రుద్రులకు అయిదుగురు పుత్రులగు సావర్ణి రౌచ్య భౌమాదులు రాబోవు ఏడ్గురు మనువులు. 38

బ్రహ్మకు పగటివేళ పదునాల్గురు మనువులు గడచిపోదురు. దానినే కల్పమందురు. అది ముగియగానే రాత్రియగును. దానిని చెప్పదను వినుము. 39

బ్రహ్మకు పగలుగడచు సమయమున భూమిలో నూరు సంవత్సర ములు భయంకరమైన అనావృష్టి సంభవించును. 40

తస్మిన్ అవగ్రహే పృథ్వ్యాం నీరసాయాం ధనఞ్జయ ।
చతుర్విధాని భూతాని సమాయాన్తి పరిక్షయమ్ ॥ 41

తదా తప్తశరాకారైః ఉపేతో ఘర్మదీధితిః ।
మయూఖైరగ్నిసదృశైః వమద్భిః పావకచ్ఛటాః ॥ 42

వినష్టగ్రామనగర శైలవృక్షాదికాననా ।
కూర్మపృష్ఠోపమోర్వీ స్యాత్ తప్తాయఃపిణ్డసన్నిభా ॥ 43

తతో విధాతుర్గాత్రేభ్యః సముత్పన్నాః మహాఘనాః ।
ఆచ్ఛాదయన్తో గగనం గర్జితధ్వానబన్ధురాః ॥ 44

సితపీతారుణశ్యామాః చిత్రవర్ణాశ్చ భీషణాః ।
శైలేభసౌధవృక్షాది నానారూపసమన్వితాః ॥ 45

తే శతాబ్దమితం కాలం మహావృష్టిం వితన్వతే ।
తేనామ్భసా శమంయాతి సూర్యోద్భూతో మహానలః॥ 46

భూయశ్చ నవ వర్షాణి వర్షన్త్యుగ్రం మహాఘనాః ।
తదమ్భసా సముద్వేలాః వికృతిం యాన్తి వార్ధయః ॥ 47

కల్పాన్తామ్బుదనిర్ముక్తం లోకాన్ వ్యాప్నోతి తజ్జలమ్ ।
భూర్భువః స్వర్మహర్లోకాన్ ఆవృణోతి తమో మహత్॥ 48

తదా నిమగ్నా సలిలే మహీ పాతాలమూలగా ।
అనష్టా కథమప్యాస్తే బ్రహ్మశక్త్యవలమ్బితా ॥ 49

అథ నిఃశ్వాససమ్భూతో మారుతో బ్రహ్మణోఽర్జున ।
ఉత్సారయతి తాన్ సర్వాన్ కల్పాన్తోత్థాన్ మహాఘనాన్॥ 50





ఆ యనావృష్టివలన భూమిలో పంటలులేక నిస్సారముగా నాలుగు భూతములు క్షీణించిపోవును. 41

అప్పుడు సూర్యుడు బాగుగా కాలిన బాణములవలెను, అగ్ని జ్వాల లవలెను, నిప్పులను గ్రక్కుచున్న కిరణములతో కూడియుండును. 42

అప్పుడు భూమి గ్రామములు, నగరములు, పర్వతములు, వృక్షములు, అడవులు మొదలగునవి నశించినదై తాబేటివీపు వలెను, ఎర్రగా కాలిన ఇనుపగుండువలె నుండును. 43

అటు పిమ్మట బ్రహ్మగాత్రములనుండి పుట్టినవై, ఆకాశమును కప్పివేయుచు, గర్జనధ్వనులచే నిలబడమైనవై మేఘములు 44

తెల్లని పచ్చని ఎరుపు నలుపు చిత్రవర్ణములు కలవై భయంకర మైనవై పర్వతములవలెను, ఏనుగులవలెను, మేడలవలెను, వృక్షములవలెను ననేక రూపములను ధరించి 45

నూరు సంవత్సరముల వరకు గొప్ప వర్షమును వర్షించును. ఆ వర్షముచే సూర్యునివలన పుట్టిన గొప్పమంటలు తగ్గిపోవును. 46

మరల నా మేఘములు తొమ్మిది సంవత్సరములు భయంకర ముగా వర్షించును. ఆ నీటిచే సముద్రములు విస్తరించి తమ యొడ్డుల నతిక్రమించును. 47

ప్రళయాంతమునందలి మేఘములనుండి వెడలిన ఆ నీరు లోకములన్నిటిలో వ్యాపించును. భూలోక భువర్లోక మహర్లోక ములను గాఢాంధకారము వ్యాపించును. 48

అపుడు భూమి పాతాళలోక మూలమునజేరి నీటిలోమునిగి బ్రహ్మశక్తి నాధారముగా గొని నశించక నిలచియుండును. 49

బ్రహ్మయొక్క నిట్టూర్పు గాడ్పులచే పుట్టిన వాయువు ప్రళయకాలమున వచ్చిన మేఘములనన్నిటిని తొలగించివేయును. 50

ఏం ప్రవృద్ధఃపవనః శతసంవత్సరాత్మకమ్ ।
కాలం నిరన్తరం వాతి దుర్నివారరయోత్థితః ॥ 51

తముగ్రమనిలం హిత్వా హరేర్నాభిసరోరుహే ।
యోగనిద్రామవాప్నోతి తస్మిన్ పాథసి పద్మభూః ॥ 52

యోగనిద్రానుషక్తస్య యాతి తస్య జగద్విభోః ।
తావతీ శర్వరీ పార్థ దినం యావత్ప్రమాణకమ్ ॥ 53

నిశాయాం సమతీతాయాం ఉత్థితో వేగవాన్ పునః ।
సృజత్యఖిలజన్తూన్వై పూర్వవచ్ఛాసనాద్ధరేః ॥ 54

కల్పే కల్పే సముచితైః రూపైః పాతి జగద్ధరిః ।
అస్మిన్ కల్పే శ్వేతవర్ణం ప్రాప్తవాన్ యజ్ఞపోత్రితామ్॥ 55

వరాహవపుషా దేవో విహరన్నవనీతలే ।
స్వపూర్వనియతాఽవాసం ప్రపేదే వేఙ్కటాచలమ్ ॥ 56

స్వామిపుష్కరిణీ తీరే చరంశ్చిరమధోక్షజః ।
భక్త్యా పరమయా యుక్తం అపశ్యజ్జలజాసనమ్ ॥ 57

సమ్పూజ్య ప్రార్థయామాస బ్రహ్మా తం భూతభావనమ్।
"పురాతనీం నిజాం స్వామిన్ భజ దివ్యాం తనూ"మితి॥ 58

గృహీత్వాఽనునయం తస్య త్యక్త్వా తాం సూకరాకృతిమ్।
అనన్యభజనీయాం స్వాం ప్రాప విశ్వాత్మికాం తనుమ్॥ 59

తథా స్థితం గిరౌ తత్ర కృత్వాఽప్యుత్సాహమూర్జితమ్।
ద్రష్టుం న శేకుః సర్వేఽపి కాలేన బహునాఽపి చ॥ 60

అర్జునః :-
దర్శనస్మరణాదీనాం హరిరిత్థమగోచరః ।
కథం ప్రత్యక్షతాం ప్రాప మానుషాణాం మహామునే॥ 61





ఇట్లు పెరిగిన వాయువు నూరు సంవత్సరములు వారింప శక్యముకాని వేగముతో నెల్లపుడు వీచుచునేయుండును. 51

ఆ విపరీత వాయువును వీడి శ్రీమన్నారాయణుని నాభికమల మున ఆ నీటిలో బ్రహ్మ యోగనిద్రలో నుండును. 52

యోగనిద్రలోనున్న బ్రహ్మకు పగలెంత లెక్కప్రకారముండునో రాత్రి గూడ నంతలెక్కగనే యుండును. 53

రాత్రి గడచినంతనే బ్రహ్మ వేగముగా మేల్కాంచి పూర్వమువలెనే ప్రాణుల నన్నిటిని భగవదాజ్ఞచే సృజించును. 54

శ్రీమన్నారాయణుడు ప్రతికల్పమునను తగిన రూపములను ధరించి జగత్తును పరిపాలించును. కావున నీ కల్పమునను శ్వేతయజ్ఞవరాహరూపమును ధరించెను. 55

శ్రీమన్నారాయణుడు భూలోకమున వరాహరూపమున విహ రించుచు తన కనాది నివాసభూమియగు శ్రీ వేంకటాచలమున నివసించెను. 56

శ్రీమన్నారాయణుడు స్వామి పుష్కరిణీతీరమున చాలకాలము విహరించుచు మిక్కిలి భక్తి కలిగియున్న బ్రహ్మదేవుని గాంచెను. 57

బ్రహ్మయు ప్రాణులను సంరక్షించు శ్రీమన్నారాయణుని గాంచి "స్వామీ ! అనాదియగు దివ్యమగు మీ స్వరూపమును ధరించు" దని ప్రార్థించెను. 58

అట్లు ప్రార్థించిన బ్రహ్మ ప్రార్థనానుసారము వరాహరూపమును విడచి ఇతరుల కశక్యమగు తన సర్వవ్యాపకమగు శరీరమును ధరించెను 59

అట్లాపర్వతమున నుత్సాహముతోను కాంతియుతముగ నుండు రూపముతో వేంచేసియున్నను చాలకాలమువరకు జనులందరు నాతనిని గాంచజాలకుండిరి. 60

**అర్జునుడు**

ఇట్లు భరద్వాజుడు తెలుపగా నర్జునుడు భరద్వాజమహర్షీ! శ్రీమన్నారాయణుడు దర్శించుటకును, తలంచుటకును కానరాకుండ వేంచేసియుండ మనుష్యుల కెట్లు ప్రత్యక్షమాయెను? 61

భాగ్యభూతోఽథ జగతాం యః కో వాఽఽరాధ్య తం విభుమ్ ।
ఏవం ప్రకాశయామాస కథమేతాం నివేదయ ॥ 62

హరికథాశ్రవణం దురితాపహం కథాయతాం సకలాగమవిద్భవాన్ ।
సుకృతినాం నను సమ్ప్రతిధుర్యతా మునివరేణ్య! మమాద్య సమాగతా ॥ 63

ఇతి శ్రీస్కాన్దపురాణే తీర్థఖణ్డే శ్రీవేఙ్కటాచల మాహాత్మ్యే
వరాహావతారకీర్తనం నామ అష్టమోఽధ్యాయః.

# అథ నవమోఽధ్యాయః

## శఙ్ఖాభిధాననృపవృత్తాన్తః

భరద్వాజః :-

శృణు పార్థ! ప్రవక్ష్యామి కథామాశ్చర్యకారిణీమ్ ।
యథాఽసౌ భగవానస్మిన్ శైలే ప్రాప్తః ప్రకాశతామ్॥ 1

శ్రుతాభిధానో నృపతిః అస్తి హైహయవంశజః ।
యః ప్రజాః స్వా ఇవ చిరం శశాస ధరణీప్రజాః ॥ 2

తస్య పుత్రో గుణనిధిః శఙ్ఖోనామ మహీపతిః ।
పాలయామాస వసుధాం సర్వశాస్త్రవిశారదః ॥ 3

తస్య విష్ణౌ జగన్నాథే పుణ్డరీకాయతేక్షణే ।
బభూవ నిశ్చలా భక్తిః పరిత్యక్తాన్యసంశ్రయా ॥ 4

దేవదేవం జగన్నాథం అనన్తం పురుషోత్తమమ్ ।
ప్రగాఢనిశ్చయో నిత్యం ధ్యాయన్నద్భుతవైభవమ్ ॥ 5





ప్రపంచములోని జనుల యదృష్టరూపుడగు నే మహానుభావుడా శ్రీమన్నారాయణుని ఆరాధించి ఇట్లు ప్రత్యక్షమగునట్లుగా ప్రకాశింపచేసెనో ఈ కథను నా కెఱింగింపుము.

శ్రీవిష్ణుకథలు వినిన పాపములు నశించును. హరికథలను చెప్పువారిలో నీవు సకల వేదముల నెఱింగినవాడవు. మునిపుంగవా! నే నిప్పుడున్న పుణ్యాత్ములలో నగ్రగణ్యుడనైతిని.

**ఇది శ్రీస్కాన్దపురాణమున తీర్థఖండమున శ్రీవేంకటాచల మాహాత్మ్యమున వరాహావతార వర్ణనమను ఎనిమిదవ అధ్యాయము.**

# తొమ్మిదవ అధ్యాయము

## శంఖుడను రాజు చరిత్ర

**భరద్వాజుడు :-**

అర్జునా! భగవంతు డీపర్వతమున నెట్లు ప్రకటితుడాయెనో ఆ యాశ్చర్యకరమగు కథను చెప్పెద నాకర్ణింపుము. 1

హైహయవంశమున పుట్టిన శ్రుతాభిధానుడను రాజు ప్రజలను తన బిడ్డలను వలె చాలకాలము పరిపాలించుచుండెను. 2

అతని సద్గుణవంతుడగు శంఖు డను పుత్రుడు సకలశాస్త్ర పారంగతుడై భూమిని పరిపాలించెను. 3

అతనికి పద్మపత్రవిశాలనేత్రుడగు జగన్నాథునియందు ఇతర ఫలములనుకోరని సుస్థిరమైన అనన్యభక్తి కలిగెను. 4

అతడు ప్రతిదినమునను దేవదేవుడును, జగత్తునకు ప్రభువును, అంతము లేనివాడును పురుషశ్రేష్ఠుడును ఆశ్చర్యకర వైభవముకల శ్రీమన్నారాయణునియందు దృఢమగు నమ్మకము కలిగి 5

చక్రే వ్రతాని దానాని పుణ్యాని వివిధాని చ ।
వేదవేద్యస్య నియతం ప్రీత్యర్థం మధువిద్విషః ॥ 6

తముద్దిశ్యైవ విదధే వాజిమేధాదికాన్ క్రతూన్ ।
యథోక్తదక్షిణాయోగాత్ ప్రీణితాశేషభూసురః ॥ 7

ఇష్టాపూర్తాత్మకం చక్రే కర్మజాతమతన్ద్రితః ।
విన్యస్తహృదయో నిత్యం కేశవే భక్తవత్సలే ॥ 8

స్మరత్యజస్రం గోవిన్దం జగత్యచ్యుతమవ్యయమ్।
పూజయత్యబ్జనయనం సంకీర్తయతి శార్ఙ్గిణమ్ ॥ 9

శృణోతి సతతం రాజా సంసారార్ణవతారిణీః ।
పౌరాణికైః సమాఖ్యాతాః పవిత్రా వైష్ణవీ కథా ॥ 10

బ్రాహ్మణానర్చతిస్మాయం హరిప్రీత్యర్థమేవ చ ।
ఇత్థం సర్వాత్మనా యుక్తో హ్యశ్రాన్తః పృథివీపతిః ॥ 11

నాపశ్యత్ శాశ్వతైశ్వర్యం స్వతన్త్రం పురుషోత్తమమ్ ।
అప్రాప్య దర్శనం విష్ణో సర్వయజ్ఞమయాత్మనః ।
స శోకాక్రాన్తహృదయః పరాం చిన్తా ముపాగమత్ ॥ 12

శంఖః :-

పరస్పృహాసైర్జ్జననైః అతీతైర్దుష్కృతం బహు ।
కృతం మయా యదప్రాప్తం హృషీకేశస్య దర్శనమ్॥ 13

ఉపార్జితానాం తపసాం అనేకైః పూర్వజన్మభిః ।
అఖణ్డం హి ఫలం విష్ణోః దర్శనం మధుఘాతినః ॥ 14

కథం ను యాయాద్భగవాన్ విషయం మమ నేత్రయోః।
కదా వా లభ్యతే శ్రేయః తద్వాక్యాకర్ణనాత్మకమ్ ॥ 15





దానములను అనేకరకముల వ్రతములను, పుణ్యములను, వేదములచేతను మాత్రమే యెఱుంగదగిన శ్రీమన్నారాయణుని ప్రీతికై ప్రతిదినము నాచరించుచుండెడివాడు. 6

ఆ శ్రీమన్నారాయణుని ప్రీత్యర్థమే అశ్వమేధాదియజ్ఞముల నాచరించెను. శాస్త్రములో చెప్పిన విధముగా దక్షిణల నిచ్చుట వలన బ్రాహ్మణులను సంతసింపజేయుచు. 7

ఇష్టాపూర్తమను కర్మకాండమునంతను పరాకులేక యొనరించెను. భక్తులదోషములనైనను గుణములుగా పరిగ్రహించు శ్రీమన్నారా యణునియందు మనసునుంచి(ఇష్టమనగా యజ్ఞాదులు, పూతమనగా నూతులు, చెరువులు మొ॥ త్రవ్వించుట) 8

అతని నెల్లపుడును తలంచుచుండును. పూజించుచుండును. కీర్తించుచుండును. పుండరీకాక్షుని నిర్వికారుడగు నచ్యుతుని గూర్చి పలుకుచుండును. 9

సంసారసాగరమునుండి ఉద్ధరింపజేయు పవిత్ర విష్ణుకథలను పౌరాణికులు చెప్పుచుండగా సతతము వినుచుండును. 10

శ్రీమన్నారాయణుని సంతోషమునకై బ్రాహ్మణుల నర్చించు చుండును. ఈ విధముగా నన్నివిధముల వ్రతములను విసుగులేక సల్పుచున్నను 11

శాశ్వతపెన్నిధియు సర్వయజ్ఞస్వరూపుడును నగు పురుషోత్తముని కనుగొనజాలక పోవుటచే దుఃఖముచే నిండిన మనసు కలిగి మిక్కిలి చింతించసాగెను. 12

**శంఖుడు :-**

శ్రీమన్నారాయణుని దర్శనము లభింపకుండుటకు గడచిన అనేకవేల జన్మలలో నేననేక పాపముల నొనర్చితిని. 13

అనేక పూర్వజన్మలలో నార్జించిన తపస్సులకు మధుసూదను డగు శ్రీమన్నారాయణుని దర్శనమే ఫలమగుచున్నది. 14

నా కనులకు భగవంతుని దర్శనభాగ్య మెట్లు కల్గునోకదా! అతని మాటలను విను పుణ్య మెప్పుడు లభించునోకదా! 15

హా ధిఙ్మాం విహితాగస్కం క్రియాసాఫల్యవర్జితమ్ ।
నారాయణకృపాదూరం సంసారక్లేశగోచరమ్ ॥ 16

భరద్వాజః :-
ఇతి చిన్తాకులే తస్మిన్ రాజ్ఞి జీవితనిఃస్పృహే ।
అదృశ్యమూర్తి స్సర్వేషాం శృణ్వతామాహ కేశవః ॥ 17

శ్రీ భగవాన్ :-
మా శోకస్య వశం యాయాః శృణు వక్ష్యామి తే హితమ్।
మదేకశరణం సాధుం త్వాం త్యక్ష్యామి కథం నృప ॥ 18

అయం వేఙ్కటనామాద్రిః త్రిషు లోకేషు విశ్రుతః ।
వైకుణ్ఠాదపి మే రాజన్ ఆవాసోఽతిప్రియావహః ॥ 19

తం గత్వా భూధరవరం తవ భక్త్యా తపస్యతః ।
గతే సహస్రే వర్షాణాం యాస్యామ్యాలోకనీయతామ్॥ 20

భవానివోద్యతోఽగస్త్యో మమ దర్శనమఞ్జసా ।
క్వ వా సన్దృశ్యతే విష్ణుః ఏవమాహ చతుర్ముఖమ్ ॥ 21

వృషభాద్రౌ హరిర్ద్రష్టుం లభ్యతే నియతాత్మభిః ।
గచ్ఛ తత్రేతి మునయే కథయామాస పద్మభూః ॥ 22

అమ్భోజసమ్భవేనేత్థం ఆదిష్టః కుమ్భసమ్భవః ।
అఞ్జనాద్రౌ మహావాసే తపస్తప్తుం సమేష్యతి ॥ 23

తస్మిన్ మహీధరే పుణ్యే కృతవాసో భవానపి ।
ఆరాధ్య మాం తపోనిష్ఠో మమ దర్శనమాప్స్యసి ॥ 24





పాపాత్ముడను, చేసిన సుకృతములు ఫలించనివాడును, శ్రీమన్నారాయణుని దయకు దూరమైనవాడును. సంసార కష్టపరంపరలకు మాత్రమే వశమైన నాకు ధిక్కారము 16

**భరద్వాజుడు**
అని ఇట్లు శంఖుడు చింతించుచు దేనియందును ఆశలేక జీవితమును గడుపుచుండగా శ్రీమన్నారాయణుడు పరోక్షముగా (కనపడకయే) నుండి అందరు వినుచుండగా 17

**శ్రీ భగవానుడు :-**
రాజా! నీవు దుఃఖించవలదు. నీకు హితమును తెలిపెదను.నన్నే దిక్కని నమ్మిన నీవంటి సుజనుని నే నెట్లు విడతును? 18

ఈ వేంకటాచలము ముల్లోకములయందును ఖ్యాతిని గడించినది. వైకుంఠము కంటెను నాకీ వేంకటాచలవాసమే అతిప్రియమైనది. 19

ఆ పర్వత శ్రేష్ఠమునకేగి నీవు భక్తితో తప మాచరించుచుండగా వేయి సంవత్సరములు గడచిన పిమ్మట ప్రత్యక్షమగుదును. 20

నీవలెనే అగస్త్యుడు నన్ను వెంటనే సందర్శించవలెనను కోరికతో "విష్ణు వెచ్చట ప్రత్యక్షమగునని బ్రహ్మ నడిగెను. 21

శ్రీమన్నారాయణుని వృషభాద్రియం దింద్రియనిగ్రహము కలవారు కాంచవచ్చును. అచ్చటి కేగుమ'ని బ్రహ్మ తెలుపగా 22

అగస్త్యుడు గొప్ప వాసస్థానమగు అంజనాద్రియందు తప మాచరించుటకు రాగలడు.

నీవును పవిత్రమగు నా వేంకటాచలమున నివసించి తపోనిష్ఠుడై నన్నారాధించి నా దర్శనమును పొందగలవ'ని 24

## భగవదుక్త్యా శంఖనృపస్య శ్రీవేంకటాచలాగమనమ్

భరద్వాజః :-

ఇత్యాజ్ఞప్తో భగవతా శఙ్ఖో దానవవైరిణా ।
జగామ ప్రీతిమతులాం 'ధన్యోఽస్మీ' తి స్వచేతసి ॥ 25

విన్యస్య తనయం వజ్రం ప్రజాపాలనకర్మణి ।
గోవిన్దదర్శనాపేక్షీ నారాయణగిరిం యయౌ ॥ 26

అస్య శృఙ్గే సముత్తుఙ్గే స్వామిపుష్కరిణీం శుభామ్ ।
దివ్యైః పయోభిరాపూర్ణాం అపశ్యదమృతోపమైః ॥ 27

అనేకసిద్ధగన్ధర్వ దేవర్షిగణసేవితామ్ ।
భవతాపప్రశమనీం సర్వతీర్థసమాశ్రయామ్ ॥ 28

జలకాకబకక్రౌఞ్చ హంసకారణ్డవాకులామ్ ।
కుముదోత్పలరాజీవ సౌగన్ధికమనోహరామ్ ॥ 29

తాం దృష్ట్వా పద్మినీం దివ్యాం తత్తీరే విహితోటజః ।
తోషితః స్నానపానాద్యై ర్నిర్వికల్పమనోగతిః ॥ 30

సర్వకర్మాణి విన్యస్య జగదీశే జనార్దనే ।
జపధ్యానపరో నిత్యం తపస్తేపే సుదారుణమ్ ॥ 31

## భగవద్దర్శనార్థమగస్త్యస్య వేంకటాచలాగమనమ్

తస్మిన్నేవ మునిః కాలే శాసనాత్పరమేష్ఠినః ।
అగస్త్యోఽప్యాససాదాద్యం శైలం మునిశతావృతః ॥ 32

ప్రతీచీం దిశమారభ్య కృతయత్నః ప్రదక్షిణే ।
పశ్యంస్తీర్థాని పుణ్యాని బభ్రామ సుచిరం గిరౌ ॥ 33





## భగవంతుని యాజ్ఞచే శంఖుడు శ్రీవేంకటాచలమునకేగుట

భరద్వాజుడు :-

భగవంతుడు తెలుపగా శంఖుడు 'ధన్యుడనైతిన'ని తన మనమున మిక్కిలి సంతసించెను. 25

తన పుత్రుడగు వజ్రుని ప్రజాపరిపాలనకృత్యమున నియమించి శ్రీమన్నారాయణుని దర్శించు కోరికతో నారాయణ పర్వతమున కేగెను. 26

ఎత్తగు నీ వేంకటాచల శిఖరమున పవిత్రమై అమృతమువలె రుచికరములగు దివ్యమైన నీటితో నిండిన స్వామి పుష్కరిణీ నదిని గాంచెను. 27

ఆ స్వామిపుష్కరిణి సిద్ధులచేతను, గంధర్వులచేతను, దేవతల చేతను, ఋషులచేతను సేవింపబడుచుండెను, సంసార తాపమును పోగొట్టునదై, సకల తీర్థరాజముల కాశ్రయమై

నీటికాకులు, కొంగలు, క్రౌంచములు, హంసలు, బెగ్గురు పక్షులతో కూడినదై తెల్లకలువలు, నల్లకలువలు, పద్మములు సౌగంధిక పుష్పములతో మనోహరమైయుండెను. 29

అట్టి పుష్కరిణిని గాంచి ఆ తీరమున పర్ణశాలను నిర్మించుకొని స్నానపానాదుల నొనరించి వికారమును చెందని మనో వ్యాపారము కలిగి 30

జగత్ప్రభువగు శ్రీమన్నారాయణునియందు సమస్తకర్మలను అర్పించి అన్నివేళల యందును జపమునందును ధ్యానము నందును ఆసక్తికలవాడై ఘోరతపము నాచరించెను. 31

## భగవంతుని దర్శించుటకై అగస్త్యుడు వేంకటాచలమునకేగుట

కొంతకాలము గడచినపిమ్మట బ్రహ్మయాజ్ఞచే అగస్త్య మహాముని మునిగణపరివృత్తుడై శ్రీ వేంకటాచలమును సమీపించెను. 32

ప్రదక్షిణముచేయు తలంపుతో తూర్పుదిశను మొదలుకొని పుణ్యతీర్థములనన్నిటిని సేవించుచు చాలకాలము పర్వతమున సంచరించెను. 33

తత్ర తత్ర దదర్శాసౌ హరిదర్శనలాలసాన్ ।
విరిఞ్చిగుహశక్రేశ విష్వక్సేనాదికాన్ క్రమాత్ ॥ 34

సనకాద్యాంశ్చ యోగీన్ద్రాన్ నారదప్రముఖాన్ ఋషీన్ ।
సిద్ధగన్ధర్వదైతేయ యక్షరాక్షసపన్నగాన్ ॥ 35

తైస్తైః సమ్మాన్యమానోఽసౌ ప్రశ్రయప్రియభాషణైః ।
పశ్యన్నాశ్చర్యభూతాని సర్వాణి విచచార హ ॥ 36

స్నాత్వా తీర్థేషు సర్వేషు స్కన్దధారాదికేషు చ ।
తత్ర తత్రార్చయామాస గోవిన్దం జగతాం పతిమ్ ॥ 37

ఏవం భ్రాన్త్వా గతేఽబ్దానాం సహస్రైర్మునిసత్తమః ।
అపశ్యన్ పుణ్డరీకాక్షం చిన్తాశోకపరోఽభవత్ ॥ 38

తస్మిన్కాలే సమాజగ్ముః ధిషణోశనసౌ పునః ।
రాజోపరిచరో నామ వసుశ్చ తమృషీశ్వరమ్ ॥ 39

## అగస్త్యం ప్రతి గురువస్వాద్యుక్తిః

అస్మాకం సఫలం జాతం జీవితం మునిసత్తమః ।
దృష్టో భవాన్ యదస్మాభిః నారాయణ ఇవా పరః ॥ 40

బ్రహ్మణా లోకనాథేన యదాదిష్టా వయం మునే ।
అచ్యుతాలోకనపరాః తదిదం కథ్యతే తవ ॥ 41

అస్తి దక్షిణదిగ్భాగే వేఙ్కటో నామ భూధరః ।
శ్వేతద్వీపాదపి హరేః ఆవాసోఽయమభీప్సితః ॥ 42

తస్మిన్ గిరావగస్త్యస్య శఙ్ఖస్య చ మహీపతే ।
దర్శయిష్యతి గోవిన్దో నిజరూపం జగద్గురుః ॥ 43

తదానీం సర్వదేవానాం ఋషీణాం యక్షరక్షసామ్ ।
అస్మాకం దేవదేవస్య దర్శనం సమ్భవిష్యతి ॥ 44





శ్రీమన్నారాయణ దర్శనాసక్తులగు బ్రహ్మ కుమారస్వామి దేవేంద్రుడు రుద్రుడు విష్వక్సేనాదులను 34

సనకాదియోగీంద్రులను, నారదాదిఋషులను, సిద్ధ, గంధర్వ, అసుర, యక్ష, రాక్షస, నాగేంద్రులను వరుసగా దర్శించి 35

వినయముతో గూడిన మధురభాషణలచే వారిచే గౌరవింప బడుచు ఆశ్చర్యవిశేషములను గాంచుచు అన్నిచోట్లను తిరిగెను. 36

కుమారధారాదిధారలయందు స్నానమాచరించి జగత్ప్రభువగు గోవిందు నా యా స్థలములయందు పూజించుచు 37

ఇట్లు తిరుగుచుండగనే వేలకొలది సంవత్సరములు గడచిపోవుచుండగా శ్రీమన్నారాయణుని దర్శింపజాలక విచార గ్రస్తుడాయెను. 38

ఆ సమయమున బృహస్పతి, శుక్రాచార్యుడు, ఉపరిచరవసు వసురాజు అగస్త్యుని వద్ద కేతెంచిరి. 39

## అగస్త్యునితో బృహస్పతి వసువు మొదలగువారు సంభాషించుట

ముని శ్రేష్ఠా! శ్రీమన్నారాయణునివలె నున్న మిమ్ము గాంచి మా జీవితము సఫలమైనది.

జగత్ప్రభువగు చతుర్ముఖునిచే శ్రీమన్నారాయణ దర్శనాసక్త చిత్తులమగు మే మాజ్ఞాపింప బడిన విధమును తెలిపెదము. 41

దక్షిణదిక్కున శ్రీ వేంకటాచలమున్నది. శ్వేతద్వీపముకంటెను శ్రీ శ్రీనివాసునీ వెంకటాచలమే మిక్కిలి ప్రియమగు స్థానము. 42

ఆ పర్వతమున అగస్త్యునకును, శంఖుమహారాజునకును జగదా చార్యుడగు నారాయణుడు తన నిజస్వరూపమును చూపగలడు. 43

ఆ సమయమున సమస్తదేవతలకును, ఋషులకును, యక్షులకును, రాక్షసులకును, మాకును దేవదేవుని దర్శనము లభించగలదు. 44

అచిరేణైవ తద్భావి తతః సన్రక్తకల్మషాః ।
అన్వేష్టుం గచ్ఛతాగస్త్యం తస్మిన్నారాయణాచలే ॥ 45

ఇత్యాజ్ఞప్తా వయం ధాత్రా సమాగమ్యాత్ర భాగ్యతః ।
దృష్టవన్తో మహాభాగం భవన్తం భూరితేజసమ్ ॥ 46

భవతా సహితా గత్వా స్వామిపుష్కరిణీతటే ।
తమప్యాలోకయిష్యామః శఙ్ఖం భాగవతోత్తమమ్ ॥ 47

## అగస్త్యాదికృత శ్రీవేంకటాచలస్థ రమ్యవస్తుదర్శనమ్

భరద్వాజః :-

గీష్పతిప్రముఖైరిత్థం ఆదిష్టః కుమ్భసమ్భవః ।
శోకజాలం పరిత్యజ్య యయౌ తైః సహితో ద్రుతమ్। 48

స దదర్శ మహావృక్షాన్ ఫలపుష్పభరానతాన్ ।
ప్రరూఢశాఖానికర చ్ఛాయాచ్ఛాదితది క్తటాన్ ॥ 49

సింహదన్తావలవ్యాఘ్ర వరాహమహిషాదికాన్ ।
మృగానాలోకయామాస పన్థానం చాన్తరాన్తరా ॥ 50

తైస్తదానీం దదృశిరే సానవోఽప్యమ్బుభృద్భృతః ।
సువర్ణరౌప్యతామ్రాది శోభితాః తత్ర తత్ర తు ॥ 51

ఉచ్ఛలచ్ఛీకరాసార నిర్వాపితదివౌకసః ।
వేగోద్ధృతశిలాదృష్టాః శతశో గిరినిర్ఝరాః ॥ 52

తేషామాపాదయామాస ప్రమోదం మన్దమారుతః ।
కమలామోదసంవాహీ విచరన్ గిరిసానుషు।
శుకానాం కోకిలానాఞ్చ తదా శుశ్రువిరే గిరః ॥ 53

తత్ర తత్ర సమాసీనాన్ విస్తీర్ణాసు దృషత్సు తే ।
సిద్ధానపశ్యన్ కృష్ణస్య గాయతో గుణవైభవమ్ ॥ 54





అది త్వరలోనే ఫలించు సమయ మాసన్నమైనది. కావున పాప రహితులగు మీ రందరును ఆ నారాయణాద్రియందు అగస్త్యుని వెదకుటకు వెళ్ళుడ'ని 45

బ్రహ్మ ఆజ్ఞాపింపగా మా పుణ్యవిశేషమున మహాతేజశ్శాలియు పావనుడవునగు నిన్ను దర్శించితిమి. 46

నీతో గూడ స్వామి పుష్కరిణీతీరమునకేగి భాగవతోత్తముడగు శంఖునిగూడ సందర్శించ గలము. 47

## అగస్త్యుడు మొదలగు మహర్షులు శ్రీవేంకటాచలమునందలి సుందర ప్రదేశములను దర్శించుట.

భరద్వాజుడు :-

బృహస్పతి మొదలగువారిచే నగస్త్యుడీవిధముగా నాజ్ఞాపింప బడి విషాదమును వీడి వారితోగూడ వెంటనే వెడలెను. 48

దృఢముగా పెరిగిన శాఖల సముదాయముల నీడలచే వ్యాపింప బడిన దిగంతములు గలిగి ఫలపుష్పములచే నిండి వంగియున్న మహావృక్షములును 49

సింహములను, ఏనుగులను, పులులను, వరాహములను, దున్నలను, మృగములను అచ్చటచ్చట దారులను గాంచెను. 50

అచ్చటచ్చట బంగారము, వెండి, రాగిమొదలగు వాటిచే ప్రకాశించుచున్న మేఘములను వహించు పర్వతచరియలను వారు దర్శించిరి. 51

పైకెగురుచున్న తరంగములయందలి తుంపరుల వర్షముచే శాంతింప చేయబడిన చాతకపక్షులు కలిగిన వేగముచే లేవ నెత్తబడిన శిలలు గలిగినట్టియు నూర్లకిది సెలయేరులను గాంచిరి. 52

తామరపద్మముల పరిమళమును మోయుచు కొండ చరియల యందు సంచరించుచు మందానిలము వారికి సంతోషమును కలుగజేసెను. చిలుకలయొక్కయు కోకిలలయొక్క మధుర భాషణములను వినిరి. 53

విశాలమగు ఱాళ్ల మీద కూర్చుని శ్రీకృష్ణుని గుణవైభవమును గానము చేయుచున్న సిద్ధులను గాంచిరి. 54

అగస్త్యప్రముఖా స్సర్వే పరిక్రమ్య మునీశ్వరాః ।
స్వామి పుష్కరిణీం దివ్యాం దదృశుః విమలోదకామ్ ॥ 55

తత్తీరే విహితావాసం అపశ్యచ్ఛఙ్ఖభూపతిమ్ ।
వాఙ్మనఃకాయజం కర్మ సన్నివేశ్య స్థితం హరౌ ॥ 56

స తానాలోక్య సహసా మునీన్ద్రాన్ సంశ్రితవ్రతాన్ ।
యథోక్తమకరోత్పూజాం ప్రణామస్తుతిపూర్వికామ్ ॥ 57

ఆసీనాస్తత్ర తే సర్వే సమ్భావ్యాన్యోన్యముత్సుకాః ।
గోవిన్దకీర్తనపరాః కృతార్థత్వం ప్రపేదిరే ॥ 58

ఇతి శ్రీస్కాన్దపురాణే తీర్థఖణ్డే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే వేఙ్కటాచలం ప్రతి శఙ్ఖాగస్త్యాద్యాగమనవర్ణనం నామ నవమోఽధ్యాయః.

# అథ దశమోధ్యాయః

## అగస్త్యశఙ్ఖాదితపస్తుష్టస్య భగవతః ఆవిర్భావః

భరద్వాజః :-

తేషాం హరౌ జగన్నాథే సమావేశితచేతసామ్ ।
దినత్రయం గతం తత్ర పూజాస్తోత్రపరాత్మనామ్ ॥ 1

తృతీయే దివసే ప్రాప్తే తే సర్వే నిద్రితా నిశి ।
అన్తే చతుర్థయామస్య దదృశుః స్వప్నముత్తమమ్ ॥ 2

శఙ్ఖచక్రగదాపాణిం ప్రసన్నం పురుషోత్తమమ్ ।
వరదానాయ సమ్ప్రాప్తం అపశ్యన్ స్మేరలోచనమ్ ॥ 3





అగస్త్యాది మునీశ్వరులందరును కొండకు ప్రదక్షిణ మాచరించి నిర్మలజలము గల దివ్యమగు స్వామిపుష్కరిణీనదిని సందర్శించిరి. 55

దాని తీరమున నివాసము నొనరించుకొని త్రికరణములచే నాచరించిన కర్మలను శ్రీమన్నారాయణునియందు సమర్పించు చున్న శంఖనృపతిని వీక్షించిరి. 56

శంఖనృపతియు నియమోపేతులగు మునీంద్రుల నవలోకించి వెంటనే నమస్కారస్తోత్రాదు లచే శాస్త్రోక్తరీతిగా పూజించెను. 57

అచ్చట వారందరు నొకరినొకరు పూజించుకొనుచు నుత్సాహ ముతో గోవిందుని స్తుతించుచు కృతార్థులైరి. 58

శ్రీస్కాందపురాణమున తీర్థఖండమున శ్రీవేంకటాచలమాహాత్మ్యమున శ్రీ వేంకటాచలమునకు శంఖ అగస్త్యాది మునీంద్రులు విచ్చేయుటయనెడు తొమ్మిదవ అధ్యాయము.

# పదియవ అధ్యాయము

## అగస్త్యముని శంఖభూపతుల తపస్సుచే సంతోషించి భగవంతుడు ప్రత్యక్షమగుట

భరద్వాజుడు :-

శ్రీమన్నారాయణునియందు మనస్సును లగ్నముచేసి పూజలను స్తోత్రముల నొనరించు చుండగా నగస్త్యాదులకు మూడుదినములు గడచెను. 1

మూడవ దినమున రాత్రిసమయమున వారందరును నిద్రించు చుండగా నాల్గవఝాము చివర 2

శంఖచక్రగదలను ధరించి ప్రసన్నుడై వరమునిచ్చుటకు వచ్చి నట్టియు, వికసించిన నేత్రపద్మములు గల శ్రీమన్నారాయణుని గాంచిరి. 3

ఉత్థాయ ముదితాఽఽత్మానో గృహాన్నిర్గత్య పావనే ।
స్వామిపుష్కరిణీతోయే సస్నుః విధివదాదరాత్ ॥ 4

విధాయ విధివత్కర్మ సర్వే దినముఖోచితమ్ ।
గృహాన్ ప్రత్యాయయుర్దేవం ఆరాధయితుమచ్యుతమ్॥ 5

సద్యః శ్రేయస్కరం మార్గే నిమిత్తం పక్షిసూచితమ్ ।
దృష్ట్వా ప్రసాదం దేవస్య కరస్థం మేనిరే తదా ॥ 6

తతస్త్రిలోకకర్తారం పూజయిత్వా జనార్దనమ్ ।
తుష్టువుర్వివిధై స్తోత్రైః పవిత్రైః వేదవర్ణితైః ॥ 7

స్తోత్రావసానే కౌన్తేయ మునీన్ద్రః కుమ్భసమ్భవః ।
జజాప శఙ్ఖసహితో మన్త్రమష్టాక్షరం హరేః ॥ 8

ఇత్థం తేషాం జగత్స్వామి న్యచ్యుతేఽర్పితచేతసామ్।
అగ్రభాగే ప్రాదురభూత్ ఏకం తేజో మహాద్భుతమ్॥ 9

అనేకకోటిసఙ్ఖ్యానాం ఆదిత్యేన్దుహవిర్భుజామ్ ।
ఏకీభూయామ్బరతలే జ్యోతిర్జాలమివ స్థితమ్ ॥ 10

తత్తేజో వీక్ష్య తే సర్వే నితాన్తాశ్చర్యగోచరాః ।
దధ్యుర్నారాయణం దివ్యం పరమానన్దవిగ్రహమ్ ॥ 11

వాఙ్మానసపథాతీతం విశ్రుతైశ్వర్యభాసురమ్ ।
సహస్రనేత్రం సాహస్ర బాహుపాదైస్సమన్వితమ్ ॥ 12

తప్తకార్తస్వరనిభ స్ఫురత్కాన్తిమనోహరమ్ ।
దంష్ట్రాకరాలం దుర్దర్శం వమన్తం దహనచ్ఛటాః ॥ 13

కౌస్తుభేన విరాజన్తం దధాన మురసి శ్రియమ్ ।
అవిచిన్త్యమనాద్యన్తం అత్యన్తభయదాయకమ్ ॥ 14





వెంటనే మేల్కాంచి సంతోషితాంతరంగులై తమ ఆవాసము నుండి వెడలివచ్చి పవిత్రమగు స్వామిపుష్కరిణీ సరోవరమున యథా శాస్త్రముగా నాదరముతో స్నానము నాచరించిరి. 4

5ప్రాతఃకాలమున నాచరింపదగిన కృత్యములనన్నిటి నాచరించి శ్రీమన్నారాయణుని ధ్యానించుటకై తమ నివాసములకు మరలి వచ్చిరి. 5

వచ్చుచున్న మార్గమున శుభసూచకమగు పక్షుల శకునములను గాంచి శ్రీమన్నారాయణుని యనుగ్రహము తమకు సులభ సాధ్యమని తలంచిరి. 6

అంతట ముల్లోకములకు ప్రభువగు శ్రీమన్నారాయణుని పూజించి పవిత్రములును వేదవర్ణితములును నగు ననేక స్తోత్రములచే స్తుతించిరి. 7

స్తోత్రము పూర్తియైన పిమ్మట అగస్త్య మౌనీంద్రుడు శంఖ నృపతితో గూడి శ్రీమన్నారాయణుని యష్టాక్షరీ మంత్రమును జపించెను. 8

ఈ విధముగా జగత్ప్రభువగు శ్రీమన్నారాయణ చరణారవిందార్పిత చిత్తులగు వారియెదుట 9

అనేకకోట్ల సూర్యచంద్రాగ్నుల కాంతిపుంజ మాకసమున నుదయించెనోయనునటుల నొక ఆశ్చర్యకరమైన మహా తేజము ప్రత్యక్షమాయెను. 10

ఆ తేజము నాలోకించి వారందరును మిక్కిలి ఆశ్చర్యమును చెందినవారై గొప్ప ఆనందనిలయుడును 11

వాక్కునకును మనస్సునకు నగోచరుడును, మహదైశ్వర్యముచే ప్రకాశించువాడును వేయినేత్రములు, వేయిపాదములు కల వాడును, 12

మేలిమిబంగరువంటికాంతిచే సుందరుడును, భయంకరకోరలు గలవాడును, చూడశక్యము కానివాడును, అగ్నిజ్వాలలు వెడలగ్రక్కు వాడును, 13

కౌస్తుభముచే ప్రకాశించువాడును, వక్షస్థలమున లక్ష్మిని ధరించినవాడును, ఆలోచింప శక్యము కానివాడును, ఆది మధ్యాంతరహితు డును, మిక్కిలి భయంకరుడును,14

ప్రకాశయన్తం బ్రహ్మాణ్డం సర్వమాత్మని సర్వగమ్ ।
అగస్త్యశఙ్ఖప్రముఖాః తే సర్వే హృష్టచేతసః ॥ 15

తమాలోక్య జగన్నాథం భూయో భూయో వవన్దిరే ।
భ్రమన్తి లోకరక్షార్థం ఆయుధాని తదా హరేః ॥ 16

నిజతేజోబలోపేతా న్యాజగ్ముస్తం నిషేవితుమ్ ।
చక్రమార్కప్రభం దివ్యా గదాఖడ్గశ్చ నన్దకః ॥ 17

పుణ్డరీకం చోగ్రరవః పాఞ్చజన్యః శశిప్రభః ।
తదా బ్రహ్మాణ్డమఖిలం పూరయామాస నిర్భరః ॥ 18

పాఞ్చజన్యస్య నినదః సర్వాసురభయఙ్కరః ।
పాఞ్చజన్యధ్వనిం శ్రుత్వా నితాన్తాశ్చర్యభీషణమ్ ॥ 19

ఆయయుర్దేవతా సర్వాః స్వం స్వం వాహనమాస్థితాః।
బ్రహ్మా రుద్రః శతమఖః సనకాద్యాశ్చ యోగినః ॥ 20

వసిష్ఠముఖ్యా మునయో గన్ధర్వోరగకిన్నరాః ।
విష్వక్సేనో గరుత్మాంశ్చ విష్ణుభృత్యా జయాదయః ॥ 21

సరూపాశ్చైవ యే నిత్యాః శ్వేతద్వీపనివాసినః ।
సుమనోద్రుమసమ్భూతా సుమనోవృష్టిరద్భుతా ॥ 22

పపాత మేదురామోద మోదితాశేషమానసా ।
ననృతుర్దివ్యసుదృశో జగుః కిన్నరపుఙ్గవాః ॥ 23

తుష్టువుర్హర్షతరలాః సురగన్ధర్వచారణాః ।
దృష్ట్వా తే పుణ్డరీకాక్షం ప్రసన్నం భక్తవత్సలమ్ ।
ప్రణమ్య తోషయామాసుః సాష్టాఙ్గం వివిధైః స్తవైః॥ 24





బ్రహ్మాండమునంతను తనయందు ప్రకాశింపజేయువాడును, సర్వవ్యాపియునగు
శ్రీమన్నారాయణుని అగస్త్యాదులందరును ధ్యానించి 15

సంతసించి మరల మరల నమస్కరించిరి. ఆ సమయమున లోకరక్షణకై
తిరుగుచుండిన నారాయణుని ఆయుధములన్నియు 16

తమ తేజస్సు బలముచే కూడినవై సూర్యకాంతిగల చక్రమును, దివ్యమగు గదయు,
నందకమనుపేరుగల ఖడ్గమును, పద్మమును, 17

భయంకర ధ్వనిగలిగి తెల్లని కాంతిగల పాంచజన్యమును శ్రీమన్నారాయణుని
సేవించుటకై విచ్చేసినవి. పాంచజన్యము దృఢముగా రాక్షసులకు భయమును
గొల్పుచు బ్రహ్మాండ మంతయు నిండునటుల ధ్వనింపసాగెను. 18

ఆ పాంచజన్యధ్వని రాక్షసులకందరకును భయమును చేకూర్చున దాయెను. అట్టి
ఆశ్చర్య భయసంభ్రమములను చేకూర్చు ధ్వనిని విని 19

బ్రహ్మ రుద్రుడు దేవేంద్రుడు తమ తమ వాహనములతోను సనకాది
యోగీంద్రులు 20

వసిష్ఠాది మునీంద్రులు, గంధర్వ, నాగ కిన్నరులును, విష్వక్సేన, గరుత్మంతులును,
విష్ణుసేవకులగు జయవిజయాదులును, 21

శ్వేతద్వీపనివాసులగు భగవంతునితో సమానాకారులగు నిత్యులు నేతెంచిరి.
కల్పతరువునుండి అద్భుతమగు పుష్పవర్షము 22

ఘనమగు పరిమళముచే నందరి మనసుల నానందింప జేయుచు వర్షించెను.
దేవాంగన లాడిరి. కిన్నరపుంగవులు పాడిరి. 23

సంతోషాంతరంగులై సురగంధర్వచారణులు సంతసించిరి. వా రందరును
తామరపువ్వుల వంటి నేత్రములుగల భక్తవత్సలుడగు శ్రీమన్నారాయణుని సేవించి
సాష్టాంగముగా నమస్కరించి అనేక స్తోత్రములచే స్తుతించిరి. 24

బ్రహ్మాదయః :-

జయ! విష్ణో! కృపాసిన్ధో! జయ తామరసేక్షణ ।
జయ లోకైకవరద జయ భక్తార్తిభఞ్జన ॥ 25

అనన్తమక్షరం శాన్తం అవాఙ్మనసగోచరమ్ ।
కో వా భవన్తం జానాతి చిదానన్దమయాత్మకమ్ ॥ 26

అణోరణుతరం స్థూలాత్ స్థూలం సర్వాన్తరస్థితమ్ ।
త్వామామనన్తి పురుషం ప్రకృతేః పరమచ్యుతమ్ ॥ 27

వేదాన్తసారరూపం త్వాం సర్వాన్తర్బాహ్యవర్తినమ్ ।
కో హి వర్ణయితుం శక్తో మాయాయత్తేషు దేహిషు ॥ 28

భవదీయమిదం రూపం దృష్ట్వాతిభయదాయకమ్।
భయోద్విగ్నా వయం సర్వే శాన్తం రూపం భజస్వ హ॥ 29

భరద్వాజః :-

ఇతి స్తుతో విరిఞ్చాద్యైః ప్రసన్నో గరుడధ్వజః ।
మేఘఘోషప్రతిమయా వాచా సాదరమబ్రవీత్ ॥ 30

బ్రహ్మాది ప్రార్థనయా భగవద్గృహీత సౌమ్యరూప ప్రకారః

భగవాన్ :-

భయావహామిమాం మూర్తిం ఉత్సృజ్యాహం ప్రియావహమ్ ।
శాన్తం రూపం భజిష్యామి మాం పశ్యత నిరాకులాః ॥ 31

ఇత్యుక్త్వాఽన్తర్హితో భూత్వా తస్మిన్నేవ క్షణాన్తరే ।
విమానే రత్నఖచితే బభూవ సుఖదర్శనః ॥ 32

చన్ద్రబిమ్బాననః శాన్తో నీలోత్పలదలద్యుతిః ।
సువర్ణవర్ణవసనో రత్నభూషణభూషితః ॥ 33





బ్రహ్మాదులు :-

అంతట బ్రహ్మాదులు శ్రీమన్నారాయణుని గూర్చి కృపానిధే! పద్మపత్రాయతేక్షణా! భక్తలోకవరప్రదా! భక్తులబాధల తొలగించువాడా! జయము, జయము. 25

అనంతుని, నాశరహితుని, శాంతుని, వాక్కునకును మనస్సున కును గోచరము కానివానిని, చిదానందస్వరూపుని నిన్ను తెలియజాలినవారెవరు? 26

అణువస్తువులకంటె నణువును (వానిలోకూడా వ్యాపించ దగినవాడు) స్థూలవస్తువుల కంటె స్థూలమును, సర్వమునకు లోపలవ్యాపియు, ప్రకృతికంటె గొప్పవాడగు పురుషుడనియు నిన్ను వేదములు చెప్పుచున్నవి. 27

ఉపనిషత్తులలో ప్రధానునిగా చెప్పబడుచున్నట్టియు అన్నిటికిని లోపల బయట వ్యాపించియుండు నిన్ను ప్రకృతికి యధీనులగు చేతనులలో నెవ్వరు వర్ణించగలరు. 28

మిక్కిలి భయంకరమగు నీరూపమునుగాంచి మేమందరము భయ పడుచున్నాము. శాంతరూపమును దర్శింపజేయు'మని ప్రార్థించిరి. 29

భరద్వాజుడు :-

ఇట్లు స్తుతింపగా శ్రీమన్నారాయణుడనుగ్రహించి మేఘ గర్జనమునుబోలు వాక్కుతో సాదరముగా 30

బ్రహ్మాదుల ప్రార్థనచే భగవంతుడు శాంతరూపమున ప్రత్యక్షమగుట.

భగవానుడు

భయంకరమగు నీ రూపమునువీడి ప్రియమగు శాంత రూపమును ధరింతును. కలతలేక నన్నుగాంచుడు. 31

అని పలికి అంతర్ధానమునొంది అంతలో నొక క్షణకాలముననే రత్నములచే పొదగబడిన విమానమునం దీ క్రిందివిధముగా చూచుట కత్యంత ఆనంద విగ్రహుడయ్యెను. 32

చంద్రునివంటి ముఖముకలిగి, శాంతుడై నల్లకలువరేకుల కాంతికలిగి, బంగరు రంగు వస్త్రమును ధరించి, రత్నాలంకార ములచే నలంకరింపబడి 33

శఙ్ఖచక్రగదాపద్మ లసత్కరచతుష్టయః ।
తమాలోక్య రమాకాన్తం భూయో భూయో వవన్దిరే ॥ 34

సన్తోషయిత్వా బ్రహ్మాదీన్ అభీష్టప్రతిపాదనైః ।
అవోచద్వినయానమ్రం అగస్త్యం మునిపుఙ్గవమ్ ॥ 35

త్వం మునీన్ద్రవ్రతైర్ఘోరైః చీర్ణైర్మాం ప్రతి సమ్ప్రతి ।
పరిక్లిష్టోఽసి దాస్యామి వరాంస్తేఽభీప్సితాన్ వద ॥ 36

భరద్వాజః :-
నిశమ్య వాక్యం శ్రీభర్తుః ప్రణమ్య చ పునః పునః ।
స రోమాఞ్చితసర్వాఙ్గః కుమ్భజన్మా వచోఽబ్రవీత్ ॥ 37

## అగస్త్య ప్రార్థనయా స్వర్ణనద్యాః భగవద్దత్త సర్వాధికత్వ ప్రాప్తిః

యద్ధుతం యత్తపస్తప్తం యదధీతం శ్రుతం మయా।
తత్సర్వం సఫలం జాతం ఆదృతోఽస్మి యతస్త్వయా ॥ 38

ఏకోఽహమేవ ధర్మాత్మా త్రిషు లోకేష్వపి ప్రభో ।
త్వాం విచిన్వన్తమధునా మామన్విష్యాఽగతోఽసి యత్॥ 39

త్వత్ప్రసాదాత్ పురైవాహం ప్రాప్తాఖిలమనోరథః ।
న పశ్యామి విచిన్వాపి ప్రాప్యం సమ్ప్రతి మాధవ ॥ 40

తథాఽపి చాపలాదేతత్ తవ విజ్ఞాప్యతే ప్రభో ।
త్వత్పాదామ్బుజయోర్భక్తిం ఏవం కురు నిరన్తరామ్॥ 41

అవధారయ చైతత్త్వం సురప్రార్థనయా మయా ।
నదీ సువర్ణముఖరీ స్నాతాఘౌఘవినాశినీ ॥ 42

సా భవచ్ఛైలకటక సమాసన్నా సమాగతా ।
తాం కృతార్థయ లోకేశ త్వదనుగ్రహవృత్తిభిః ॥ 43





శంఖ చక్ర గద పద్మాదుల చేతులలో ధరించి రత్నములచే చెక్క బడిన సింహాసనముపై కనులవిందుగా కానుపించెను. అట్టి శ్రీమన్నారాయణునిగాంచి మరల మరల నమస్కరించిరి. 34

బ్రహ్మాదులను వారి వారి యిష్టానుసారముగా సంతోషపరచి వినయోపేతుడగు అగస్త్యమౌనీంద్రునితో 35

మౌనివర్యా! నీ వతిభయంకరముగా చేయబడిన వ్రతములచే నాకొఱకై మిక్కిలి శ్రమచెందియుంటివి. నీకు వలయు వరముల నీయగలన'ని తెలుపగా 36

**భరద్వాజుడు :-**
ఆ మాటలనువిని మరల మరల నమస్కరించి అగస్త్యుడు పులకితగాత్రుడై భగవంతునితో 37

## అగస్త్య ప్రార్థనచే భగవంతుడు సువర్ణముఖరీనదికి అన్నిటికంటె గొప్పతనము కల్పించుట

శ్రీమన్నారాయణా! నేను హోమము చేసినదియు, తప మాచరించిన దియు చదివినది వినినదియు నీ వాదరించుటచే సఫలమాయెను. 38

నిన్ను వెదకుచున్న నన్ను వెదకుచు నీవు వచ్చుటంజేసి ముల్లోకములయందు నే నొక్కడనే ధన్యాత్ముడను. 39

నీ అనుగ్రహముచే నా కోరికలన్నియు నీడేరినవి. ఎంతగా నాలోచించినను నాకు పొందదగిన దేదియును కానరాకున్నది. 40

అయినను స్వామీ! మనుష్యచాపల్యముతో నీకు మనవి చేసికొనుచున్నాను. నీ పాదపద్మములయందు భక్తి నెల్లపుడు నా కొసంగుము 41

దేవతల కోరికచే నేను చేయువిన్నపమును వినుము. స్నాన మొన రించినవారి పాపపుంజముల పరిహరించు సువర్ణముఖరీనది 42

నీ పర్వతప్రదేశమునకు దగ్గరగా వచ్చినది. దానిని నీ యనుగ్రహ విశేషములచే కృతార్థత నొందింపుము. 43

సువర్ణముఖరీతోయే స్నాత్వా యే వేఙ్కటే స్థితమ్ ।
పశ్యన్తి భుక్తిముక్త్యోస్తు భూయాసుః భాజనాని తే ॥ 44

అల్పాయుషో నరా మూఢా జ్ఞానయోగపరిచ్యుతాః ।
న శక్నువన్తి త్వాం ద్రష్టుం వ్రతాధ్యయనకర్మభిః ॥ 45

సదాఽస్మిన్నాస్థిత శ్శైలే సర్వేషాఞ్చ జగద్గురో ।
ప్రసాదసుముఖో దేవః కాఙ్క్షితార్థప్రదో భవ ॥ 46

శ్రీభగవాన్ :-
యత్ప్రార్థితం త్వయా విప్ర తత్తథైవ భవిష్యతి ।
నూనమప్రతిమా లోకే మయి భక్తిః కృతా త్వయా ॥ 47

జాహ్నవీవ నదీ సేయం సువర్ణముఖరీ మునే ।
స్యాదాశాస్యా సురాణాఞ్చ వాఞ్ఛితశ్రీవిధాయినీ ॥ 48

స్వామిపుష్కరిణీ చేయం నదీమూర్త్యా సమన్వితా ।
సఙ్క్రమిష్యతి తాం దివ్యాం నదీం తీర్థౌఘసంశ్రయామ్॥ 49

వైకుణ్ఠనామ్ని శైలే-స్మిన్ అద్య ప్రభృతి సర్వదా ।
కృతవాసో భవిష్యామి మునే! ప్రార్థనయా తవ ॥ 50

సువర్ణముఖరీస్నాన క్షాలితాఘౌఘకర్దమాః ।
అస్మిన్ వైకుణ్ఠశైలే మాం యే పశ్యన్తి సమాహితాః ॥ 51

భువి పుత్రాదిసమ్పన్నాః సర్వైశ్వర్య సమన్వితాః ।
మృతాస్త్రివిష్టపే భోగాన్ ఆకల్పమనుభూయ చ ॥ 52

పునరావృత్తిరహితం కేవలానన్దభాసురమ్ ।
మత్పదం సమవాప్స్యన్తి నాత్ర కార్యా విచారణా ॥ 53





సువర్ణముఖరీనదిలో స్నానమాచరించి వేంకటాచలముననున్న నిన్ను సేవించువారు భుక్తిముక్తుల నొందువారు కావలయును. 44

కొంచెమే ఆయుర్దాయముకలిగి, మూఢులగు మనుజులు జ్ఞాన యోగము ననుష్ఠింపజాలక వ్రతములచేతను, చదువుల చేతను, కర్మలచేతను చూడజాలరు. 45

ఈ పర్వతమున నన్నివేళలయందును నివసించుచున్నవాడవై ప్రార్థించువారల కనుగ్రహించు వాడవై అందరకును కోరిన కోరికల నొసంగుచుండుమ'ని ప్రార్థింపగా 46

శ్రీభగవానుడు :-
శ్రీమన్నారాయణుడు "అగస్త్యా! నీవు కోరినదంతయు సఫల మగును. భూలోకమున సాటిలేని భక్తిని నీ వొనరించితివి. 47

ఈ సువర్ణముఖరీనదియు గంగానదివలె దేవతకును కోరదగినదై కోరినకోరికల నొసంగునదై విరాజిల్లును. 48

ఈ స్వామిపుష్కరిణి, నదీరూపమున తీర్థరాజముల కన్నిటికి నాశ్రయభూతమగు దివ్యమగు సువర్ణముఖరీనదిలో జేరగలదు. 49

వైకుంఠమను నీ పర్వతమున నేటినుండి యెల్లపుడును నీ ప్రార్థనచే నివసించి యుండగలను.

సువర్ణముఖరీనదిలో స్నానమాచరించుటచే పాపములన్నియు నశింపగా ఈ వైకుంతపర్వతమున నిర్మలచిత్తముతో నన్ను సేవించినవారు 51

భూలోకమున నున్నంతకాలము పుత్రాదులతోను, సకల సంపదల తోను కూడియుండి చనిపోయినపిమ్మట స్వర్గ లోకమున భోగములను ప్రళయకాలము52

వరకు అనుభవించి పునర్జన్మలేనట్టియు కేవలానందదాయకమును నగు నాపరమపదమునందగలరనుటలో సందియము లేదు. 53

మాం ద్రష్టుమాగతాన్ సర్వాన్ ప్రతీక్ష్యాభీప్సితైః శుభైః ।
యోజయిష్యామి సతతం త్వద్వచోగౌరవాన్మునే ॥ 54

పుత్రార్థినాం బహూన్ పుత్రాన్ ధనాని చ ధనార్థినామ్।
తద్వైవారోగ్యకామానాం రోగశాన్తిం గరీయసీమ్ ॥ 55

తీవ్రాపత్పరిభూతానాం తథైవాపన్నివారణమ్ ।
దాస్యామ్యభీప్సితాన్ భోగాన్ దుర్లభానపి సర్వదా ॥ 56

యే యాన్ కామానపేక్ష్యేహ ప్రేక్షన్తే మాం సమాగతాః।
అవాప్నువన్తి తే సర్వే తాంస్తాన్ కామాన్ న సంశయః॥ 57

స్థితా వా యత్ర కుత్రాపి మాం స్మరన్తి నరోత్తమాః ।
తే సర్వే వాఞ్ఛితాం సిద్ధిం లభన్తే మత్ప్రసాదతః ॥ 58

## శంఖనృప వరప్రదాన పూర్వకం భగవదన్తర్ధానమ్

భరద్వాజః :-
ఇత్యుక్త్వా తం మునిం దేవః శఙ్ఖమాలోక్య భూపతిమ్ ।
శృణ్వతాం బ్రహ్మముఖ్యానాం ఇదం వచనమబ్రవీత్॥ 59

శ్రీభగవాన్ :-
ప్రీతోఽస్మి శఙ్ఖ! భక్త్యా తే వృణీష్వాభీప్సితం వరమ్ ।
దదామి వరదోఽహం తే క్రశిష్ఠస్య తపస్యతః ॥ 60

శంఖః :-
న యాచేఽన్యన్మహాబాహో త్వత్పాదామ్బుజసేవనాత్ ।
యాం ప్రాప్నువన్తి త్వద్భక్తాః తాం యాచే గతిముత్తమామ్ ॥ 61

శ్రీభగవాన్ :-
యత్ప్రార్థితం త్వయా శఙ్ఖ తత్తథైవ భవిష్యతి ।
మత్సేవాయోగభవ్యానాం అలభ్యం కిము విద్యతే ॥ 62





అగస్త్యమౌనీంద్రా! నీ మాటయందలి యాదరభావముచే నన్ను జూచుటకు వచ్చినవారి నందరను కరుణాకటాక్షముచే వీక్షించి, కోరిన కోరికల నొసంగుదును. 54

పుత్రులను కోరువారికి చాలమంది పుత్రులను, ధనమును కోరు వారికి ధనములను, ఆరోగ్యమును కోరువారికి పరి పూర్ణారోగ్యమును 55

దారుణమగు నాపదలో నుండినవారి కాపద్విమోచనమునేకాక ఎంత పొందరాని కోర్కెలనైన నొసంగగలను. 56

ఎవరేవిధమగు కోరికలను కోరివచ్చి నన్ను సేవింతురో వారా కోరికలను పొందుదురనుటలో సందియము లేదు. 57

నావద్దకు వచ్చి నన్ను సేవింపలేనివా రెచ్చటనుండియైనను సరియే నన్ను తలంతురేని వారు నా అనుగ్రహముచే కోరిన కోర్కెలను లభింతురు. 58

## శంఖభూపతికి వరమునిచ్చి భగవంతుడంత ర్హితుడగుట

**భరద్వాజుడు :-**
ఇట్లు శ్రీమన్నారాయణు డగస్త్యునికి వరము నొసంగి శంఖనృపతిని గాంచి బ్రహ్మాదిదేవతలందరును వినుచుండగా 59

**శ్రీ భగవానుడు :-**
శంఖనృపతీ! నీభక్తికి సంతసించితిని. నీకు వలయు వరమును కోరుకొనుము. తపముచే కృశించిన నీకు వరము నొసంగుటకై వచ్చియున్నానని చెప్పగా60

**శంఖుడు :-**
శంఖుడు ''స్వామీ! నీ పాదపద్మములను సేవించుటకంటె నేనితర మేమియునభిలషింపను. నీ భక్తులుపొందునట్టి యుత్కృష్టస్థాన మునే నాకు లభింపజేయు'మని ప్రార్థించెను. 61

**శ్రీభగవానుడు :-**
అంత భగవానుడు “శంఖా! నీ కోరిక సిద్ధించును. నా సేవయను భాగ్యము లభించిన యదృష్టశాలులకు పొందరాని దెద్దికలదు? 62

అకల్పమిన్ద్రలోకస్థో హ్యప్సరోగణసేవితః ।
భుక్త్వా బహువిధాన్ భోగాన్ తతో మల్లోకమేష్యసి ॥ 63

భరద్వాజః :-
ఏవం దదౌ వరానిష్టాన్ శఙ్ఖాయ పృథివీభృతే ।
నారాయణో జగద్యోనిః భజతాం కల్పభూరుహః ॥ 64

తతో బ్రహ్మాదికాన్ సర్వాన్ విసృజ్య కమలేక్షణః ।
సంస్తూయ మానసైర్భక్త్యా తత్రైవాన్తర్దధే ప్రభుః ॥ 65

## భరద్వాజవర్ణితశ్రీవేంకటాచలమాహాత్మ్యనిగమనమ్

భరద్వాజః :-
వేఙ్కటాద్రేః ప్రభావోఽయం ఆఖ్యాతో భవతేఽర్జునః ।
నరాః పాపైః ప్రముచ్యన్తే శ్రుత్వేమాం పావనీం కథామ్ ॥ 66

వారాహం రూపముత్సృజ్య బ్రహ్మణాఽభ్యర్థితో హరిః ।
ముమోదాత్రాద్భుతాకారో మాయయా మోహయన్ జగత్ ॥ 67

పశ్చాదగస్త్యశఙ్ఖాభ్యాం ప్రార్థితః సుఖదర్శనమ్ ।
దదౌ నితాన్తసుభగం శాన్తం భోగాత్మకం వపుః ॥ 68

నారాయణం వేఙ్కటాద్రిం స్వామిపుష్కరిణీం తథా ।
ఇమామాఖ్యాఇఞ్చ సంస్మృత్య ముచ్యన్తే పాతకైర్జనాః ॥ 69

వేఙ్కటాద్రిసమం స్థానం బ్రహ్మాణ్డే నాస్తి కిఞ్చన ।
వేఙ్కటేశసమో దేవో న భూతో న భవిష్యతి ॥ 70

వేఙ్కటాద్రిసమం స్థానం న భూతం న భవిష్యతి ।
స్వామితీర్థసరస్తుల్యం న కుత్రాపి చ విద్యతే ॥ 71





కల్పాంతమువరకు అప్సరోగణములచే సేవింపబడుచు నింద్ర లోకమునుండి అనేక భోగముల ననుభవించి నా లోకమును పొందగల'వని వరమొసంగెను. 63

భరద్వాజుడు :-
సేవించువారికి కల్పవృక్షమువంటివాడును, జగత్కర్తయగు శ్రీమన్నారాయణుడు శంఖునకు కోరినవరముల నొసంగి 64

ఆ పుండరీకాక్షుడు బ్రహ్మాదిదేవతల నందరను వీడి వారిచే భక్తిచే స్తుతింపబడుచు నంతర్ధానము నొందెను. 65

## భరద్వాజుడు శ్రీ వేంకటాచల మాహాత్మ్యమును వర్ణించి ముగించుట

భరద్వాజుడు :-
అర్జునా! శ్రీ వేంకటాచల మాహాత్మ్యమును నీ కెఱింగించితిని. మనుజు లీ పవిత్ర కథను విని పాపములనుండి విడివడుదురు. 66

బ్రహ్మచే ప్రార్థింపబడి శ్రీమన్నారాయణుడిచ్చట వరాహ రూప మును వీడి ఆశ్చర్యరూపుడై మాయచే ప్రపంచమును మోహింప జేయుచు సంతసమున విలసిల్లుచుండెను. 67

అనంతరము అగస్త్య శంఖనృపతులచే శాంతరూపమును ధరింపుమని ప్రార్థింపబడి మిక్కిలి సుందరమును, శాంతమును, భోగరూపమగు శరీరమును ధరించెను. 68

నారాయణుని, వేంకటాచలమును, స్వామిపుష్కరిణిని, ఈ చరిత్రమును తలంచినవారికి పాపములు నశించును. 69

శ్రీవేంకటాచలమువంటి పుణ్యక్షేత్రము బ్రహ్మాండమున కానరాదు. శ్రీ శ్రీనివాసునివంటి దైవము మున్నులేదు. ముందుండబోదు. 70

శ్రీ వేంకటాచలమువంటి పవిత్రక్షేత్రమేకాలమున నుండ బోదు. స్వామిపుష్కరిణి వంటి తీర్థరాజమెచ్చటను కానరాదు. 71

ప్రాతరుత్థాయ యే నిత్యం వేఙ్కటేశం స్మరన్తి వై ।
తేషాం కరస్థా మోక్షశ్రీః నాత్ర కార్యా విచారణా ॥ 72

స్వామిపుష్కరిణీతీర్థే స్నాత్వా సర్వాత్మకం హరిమ్ ।
యే వా పశ్యన్తి నియతా వరాహాచలవాసినీమ్ ॥ 73

తేఽశ్వమేధసహస్రస్య వాజపేయశతస్య చ ।
ప్రాప్నువన్తి ఫలం పూర్ణం నాత్ర కార్యా విచారణా ॥ 74

వేఙ్కటాచలమాహాత్మ్యం యే శృణ్వన్తి నరోత్తమాః ।
తేషాం ముక్తిశ్చ భుక్తిశ్చ ఇహ లోకే పరత్ర చ ॥ 75

వేఙ్కటాచలమాహాత్మ్యం సంక్షిప్య కథితం తవ ।
అతః పరం మహానద్యాః ప్రభావః కథ్యతేఽర్జున ॥ 76

ఇతి శ్రీస్కాన్దపురాణే తీర్థఖణ్డే సువర్ణముఖరీమాహాత్మ్యే శ్రీవేఙ్కటాచల
ప్రశంసాయాం అగస్త్యశఙ్ఖాదితపస్తుష్ట శ్రీవేఙ్కటేశావిర్భావాదిమాహాత్మ్యవర్ణనం
నామ దశమోఽధ్యాయః.





ఉదయముననే లేచి ప్రతిదినము నెవరు శ్రీ శ్రీనివాసుని తలంతురో వారికి మోక్ష
మత్యంత సులభమనుటలో సందియములేదు. 72

స్వామిపుష్కరిణీ తీర్థమున స్నానమాచరించి సర్వాంతర్యామియు
వారాహపర్వతమునందలి స్వామిని సేవించినవారు 73

వేయి అశ్వమేధయాగఫలితమును వందవాజపేయయాగ ఫలమును పూర్తిగా
పొందుదురు. ఇందు సందియము లేదు. 74

పురుషశ్రేష్ఠా! ఎవరు శ్రీవేంకటాచలమాహాత్మ్యమును భక్తితో వింటారో, వారికి
యిహమందు ఐశ్వర్యమును, పరమందు ముక్తియు లభించును. 75

అర్జునా! శ్రీ వేంకటాచల మాహాత్మ్యమును నీకు సంక్షేపముగా తెలిపితిని. ఇక
మహానది యొక్క ప్రభావమును తెలిపెదను. 76

**ఇది శ్రీస్కాందపురాణమున తీర్థఖండమున సువర్ణముఖరీ మాహాత్మ్యమున శ్రీవేంకటాచల స్తోత్రమున అగస్త్య శంఖనృపతి మొదలగువారి తపస్సునకు సంతసించి శ్రీమన్నారాయణుడు ప్రత్యక్షమగుటయనెడు పదియవ అధ్యాయము.**

# అథ ప్రథమోఽధ్యాయః

## పుత్రార్థం అఞ్జనాకృతతపఃప్రకారః

శ్రీ సూతః :-

పుత్రహీనాఽఞ్జనా పూర్వం దుఃఖితా తపసి స్థితా ।
తాం దృష్ట్వా మునిశార్దూలో మతఙ్గో విష్ణుతత్పరః ।
అఞ్జనాఖ్యామువాచేదం అత్యుగ్రే తపసి స్థితామ్ ॥ 1

మతంగః :-

సముత్తిష్ఠాఞ్జనేదేవి కిమర్థం తపసి స్థితా ।
వద దేవి మహాభాగే కార్యం తవ వరాననే ॥ 2

అఞ్జనా :-

మతఙ్గ!మునిశార్దూల! వచనం మే శృణుష్వ హ ।
పితా మే కేసరీ నామ రాక్షసః శివతత్పరః ॥ 3

శైవం ఘోరం తపశ్చక్రే పుత్రార్థన్తు సుదుష్కరమ్ ।
పార్వతీసహితశ్శమ్భుః వృషభోపరి సంస్థితః ।
ప్రాదురాసీత్తదా దేవో దదౌ తస్మై వరం శుభమ్ ॥ 4

శృణు రాజన్! ప్రవక్ష్యామి విధినా నిర్మితం తవ ।
అస్మిన్ జన్మన్యపుత్రత్వం తథాఽప్యన్యద్దదామి తే ॥ 5

విశ్రుతా సర్వలోకేషు పుత్రీ తవ భవిష్యతి ।
తస్యాః పుత్రో మహాబుద్ధిః తవ ప్రీతిం కరిష్యతి ॥ 6

ఇతి తస్మై వరం దత్త్వా తత్రైవాన్తర్దధే హరః ।
మాం లబ్ధ్వా మత్పితా విప్ర కృతకృత్యో బభూవహ ॥ 7

తతః కాలాన్తరే విప్రః కేసర్యాఖ్యో మహాకపిః ।
యయాచే మాం దదస్వేతి పితరం మే తతః పితా ॥ 8





# మొదటి అధ్యాయము

## పుత్రులకొరకు అంజనాదేవి తపస్సుచేయుట

శ్రీ సూతుడు :-

పూర్వము అంజనాదేవి పుత్రులులేక దుఃఖించుచున్నదై ఘోర తపమొనరించుచుండగా శ్రీమన్నారాయణ చరణారవిందాసక్త చిత్తుడగు మతంగమౌనీంద్రు డామెతో 1

మతంగుడు :-

పూజ్యురాలవగు అంజనాదేవీ! లెమ్ము ఎందులకు తపము నాచరించు చున్నావు? నీ యభీష్టమేమి? యని యడుగగా 2

అంజనాదేవి :-

అంజనాదేవి "మతంగమౌనీంద్రా! నా మాటను వినుము, నా తండ్రియగు కేసరి రాక్షసుడు. శివునియందు భక్తి కలవాడు. 3

అతడు పుత్రులకై శివునిగూర్చి చేయనలవికాని ఘోరతపము నొనరించెను. పార్వతీదేవితోగూడ ఈశ్వరుడు వృషభవాహనా రూఢుడై యాతనికి ప్రత్యక్షమై 4

రాజా! నీకు బ్రహ్మలిఖితమును వినుము. నీకీ జన్మమున పుత్రుడు కలుగజాలడు. కాని నీకు మరియొక సంతానము నొసంగెదను. 5

నీకు ముల్లోకములయందు ఖ్యాతిగల పుత్రిక కలుగగలదు. ఆమె పుత్రుడు మహాబుద్ధిమంతుడు, నీకు సంతోషము నొనగూర్చగలడు. 6

అని శివుడు వరము నొసంగి యచ్చటనే అంతర్హితుడయ్యెను. అనంతరము నా తండ్రి నన్ను బడసి కృతార్థుడాయెను. 7

ఓ బ్రాహ్మణా! కొంతకాలము గడచినపిమ్మట కేసరియను కపీంద్రుడు నన్ను తనకిచ్చి పరిణయ మొనరింపుమని నాతండ్రి నడిగెను. 8

తస్మై మాం దత్తవాంశ్చైవ పారిబర్హం దదౌ చ సః ।
గవాం లక్షసహస్రాణి గజలక్షం మహాత్మనః ॥ 9

వాజినామర్బుదఞ్చైవ రథానామర్బుదం తథా ।
వస్త్రరత్నాన్యనేకాని దాసదాసీసహస్రకమ్ ॥ 10

అన్తఃపురచరీర్నారీః నృత్యగీతవిశారదాః ।
దదౌ వాసః సహస్రఞ్చ మయాసాకం మహామతే! ॥ 11

పత్యా మే రమమాణాయా భూయాన్కాలో గతో మునే ।
అపుత్రా దుఃఖితా విప్ర వ్రతాని వివిధాని చ ॥ 12

కృతాని చ మయా తత్ర కిష్కిన్ధాయాం మహాపురి ।
మాఘే మాసి చ విప్రేన్ద్ర వైశాఖే కార్తికే తథా ॥ 13

స్నానదానవ్రతాదీని చాతుర్మాస్యవ్రతం తథా ।
నమస్కారం తథా విప్ర ప్రదక్షిణమనుత్తమమ్ ॥ 14

సాలగ్రామాన్నదానాని దీపదానం తథైవ చ ।
గోదానం తిలదానఞ్చ వస్త్రదానం మహామునే ॥ 15

భూదానం వారిదానఞ్చ దత్త్వా పుష్పాదికం మునే ।
యాని యాని చ ముఖ్యాని వైష్ణవాని వ్రతాని చ ॥ 16

మయా కృతాని సర్వాణి సత్పుత్రఫలకాఙ్క్షయా ।
శ్రవణాదిషు యత్ప్రోక్తం వ్రతం విప్రైర్మహాత్మభిః ॥ 17

మయా కృతఞ్చ విప్రేన్ద్ర తుష్ట్యర్థం మధువిద్విషః ।
యాని యాని చ ముఖ్యాని ఫలాని వివిధాని చ ॥ 18

మయా దత్తాని సర్వాణి సత్పుత్రఫలకాఙ్క్షయా ।
మయా కృతాన్యసఙ్ఖ్యాని వ్రతాని వివిధాని చ ॥ 19





నా తండ్రియట్లేయని నన్నాతని కొసంగి అరణముగా వేయి లక్షల ఆవులను, లక్ష ఏనుగులను, 9

పదికోట్ల గుఱ్ఱములను, పదికోట్ల రథములను, అనేక వస్త్రములను, రత్నములను, వేలకొలది దాసదాసీజనమును, 10

నాట్యములోను, పాటలోనూ నేర్పుగల అంతఃపుర పరిచారికలను వేయివస్త్రములను నాతోపాటు నొసంగెను. 11

భర్తతో క్రీడించుచున్న నాకు చాలకాలము గడచినను పుత్రుడు కలుగకుండుటం జేసి దుఃఖించుచున్నదాననై అనేక వ్రతములను 12

కిష్కింధాపట్టణమున నొనరించితిని. మాఘమాసమున వైశాఖ మాసమున కార్తీకమాసమున 13

స్నాన, దాన, వ్రతములను, చాతుర్మాస్యవ్రతమును, నమస్కారము లను గొప్పవగు ప్రదక్షిణములను 14

సాలగ్రామ, అన్న, దీప, దానములను, గోదానమును, నువ్వుల దానమును, వస్త్రదానమును 15

భూదానమును, జలదానమును, పుష్పదానమును, ముఖ్యములగు వైష్ణవవ్రతముల నన్నిటిని 16

మంచి పుత్రుని బడయగోరి యాచరించితిని. బ్రాహ్మణులు తెలిసిన శ్రవణాది నక్షత్రములలో నాచరింపదగినవని పెద్దలు చెప్పిన వ్రతమును 17

శ్రీమన్నారాయణుని ప్రీతికై యొనరించితిని. ముఖ్యమగు పలువిధముల ఫలములను

మంచిపుత్రుని బడయవలెనను నాశతో దానమొసంగితిని. ఇంక ననేకవిధములగు వ్రతముల నాచరించియు, 19

పుత్రం తథాఽప్యలబ్ధ్వాఽహం దుఃఖితా తపసి స్థితా।
భవిష్యతి కథం విప్ర పుత్రస్త్రైలోక్యవిశ్రుతః ॥ 20

యయాచేఽహం మునిశ్రేష్ఠ ప్రణతా చ తవాగ్రతః ।
వద త్వం మునిశార్దూల దీనాఽహం తపసి స్థితా ॥ 21

శ్రీ సూతః :-
ఏవం వదన్తీం తాం ప్రాహ మతఙ్గో మునిసత్తమః ।
శృణు మద్వచనం దేవి! పుత్రపౌత్రప్రదాయకమ్ ॥ 22

ఇతో దక్షిణదిగ్భాగే దశయోజనదూరతః ।
ఘనాచల ఇతి ఖ్యాతో నృసింహస్య నివాసభూః ॥ 23

తస్యోపరి మహాభాగే బ్రహ్మతీర్థం మనోహరమ్ ।
తస్యాపి పూర్వదిగ్భాగే దశయోజనమాత్రతః ॥ 24

సువర్ణముఖరీ నామ నదీనాం ప్రవరా నదీ ।
తస్యా ఏవోత్తరే భాగే వృషభాచలనామతః ॥ 25

తస్యాగ్రే సరసీ నామ్నా స్వామిపుష్కరిణీ శుభా ।
గత్వా దృష్ట్వా శుభం తోయం మనశ్శుద్ధిం గమిష్యసి॥ 26

తత్ర స్నాత్వా విధానేన వరాహం తం ప్రణమ్య చ ।
వేఙ్కటేశం నమస్కృత్య తతో గచ్ఛ వరాననే ॥ 27

ఉత్తరే స్వామితీర్థస్య సింహశార్దూలసంయుతే ।
చూతపున్నాగపనసైః బకులామలకైః శుభైః ॥ 28

చన్దనాగురునిమ్బైశ్చ తాలహిన్తాలకింశుకైః ।
కపిత్థాశ్వత్థబిల్వైశ్చ ఇఙ్గుదైశ్చ వరాననే ॥ 29

ఏతాదృశైర్మహాపుణ్యైః వృక్షైశ్చ వివిధైశ్శుభైః ।
వియద్గఙ్గేతి విఖ్యాతం తీర్థమేకం విరాజతే ॥ 30





పుత్రుని బడయజాలక దుఃఖించి తపమాచరించితిని. మతంగ మహర్షీ!
ముల్లోకముల ప్రసిద్ధినిగాంచిన పుత్రుడు నాకెట్లు కలుగును? 20

నేను నీకు సాష్టాంగముగ నమస్కరించుచు నర్థించుచున్నాను. దీనురాలనగు నాకు
ఉపాయమును తెలుపుమ'ని ప్రార్థించెను. 21

**శ్రీ సూతుడు :-**
అని యిట్లు ప్రార్థించుచుండగా మతంగమహర్షి "అంజనాదేవీ! పుత్రులను, పౌత్రుల
నొసంగు నా మాటను వినుము. 22

ఇచ్చటకు దక్షిణదిక్కున పదియోజనముల దూరమున ఘనా చలమను ప్రసిద్ధికెక్కి
నృసింహస్వామికి నివాసస్థానమైన పర్వతము కలదు. 23

దానిపై సుందరమగు బ్రహ్మతీర్థము కలదు. దానికి తూర్పువైపున పదియోజనముల
దూరములో 24

సువర్ణముఖరీ యను నదీశ్రేష్ఠముకలదు. దానికి ఉత్తరభాగమున వృషభాచలము
కలదు. 25

దాని కెదురుగా స్వామిపుష్కరిణియను తీర్థరాజము విరాజిల్లు చున్నది. అచ్చటి
కేగి నిర్మలోదకమును దర్శించిన మనస్సు నిర్మలమగును. 26

అచ్చట శాస్త్రోక్తవిధానముగా స్నానమాచరించి వరాహస్వామికి నమస్కరించి
వేంకటేశుని సేవించి 27

స్వామితీర్థమున కుత్తరమున సింహములు పెద్దపులులచే నిండినదై, మామిడి,
కొండమల్లె, పొన్న, పనస, పొగడ, ఉసిరి, 28

చందన, అగురు, నిమ్మ, తాడి, గిలుకతాడి, మోదుగ, వెలగ, రావి, మారేడు,
కానుగ 29

మొదలగు మహావృక్షములనేకములచే ప్రకాశించు ఒడ్డుగల ఆకాశగంగయను
తీర్థరాజమొకటి ప్రసిద్ధిగాంచి ప్రకాశించు చున్నది. 30

తస్మింస్తీర్థేఽఞ్జనే దేవి సఙ్కల్పవిధిపూర్వకమ్ ।
స్నాత్వా పీత్వా శుభం తీర్థం తీర్థస్యాభిముఖీ స్థితా ॥ 31

వాయుముద్దిశ్య హే దేవి! తపః కురు వరాననే! ।
దేవైశ్చ రాక్షసైర్విప్రైః మనుజైర్మునిసత్తమైః ॥ 32

భృఙ్గైః పక్షిభిరస్త్రైశ్చ శస్త్రైశ్చ వివిధైశ్శుభైః ।
అవధ్యో భవితా పుత్రః తపసా తే న సంశయః ॥ 33

ఇతి ప్రోక్తాఽఞ్జనా దేవీ తం ప్రణమ్య పునః పునః ।
భర్త్రా సాకం యయావాశు వేఙ్కటాచలసంజ్ఞకమ్ ॥ 34

కాపిలం తీర్థమాసాద్య స్నాత్వా నిర్మలమానసా ।
వేఙ్కటాద్రిం సమారుహ్య స్వామిపుష్కరిణీం యయౌ॥ 35

స్నాత్వా వరాహమానమ్య వేఙ్కటేశకృతాఽనతిః ।
మతఙ్గస్య ఋషేర్వాక్యం స్మరన్తీ చ ముహుర్ముహుః॥ 36

వియద్గఙ్గాం యయావాశు చాఞ్జనా మఞ్జుభాషిణీ ।
స్నాత్వా పీత్వా శుభం తోయం తీరే తస్య తదున్ముఖీ॥ 37

ప్రాణవాయుం సముద్దిశ్య తపశ్చక్రే యతవ్రతా ।
ఫలాహారా జలాహారా నిరాహారా తతః పరమ్ ॥ 38

సహస్రాబ్దం తపశ్చక్రే న్యస్తనాసాగ్రదృష్టికా ।
వయస్యా విపులా నామ శుశ్రూషామకరోచ్ఛుభా॥ 39

వర్షాణాఞ్చ సహస్రాన్తే వాయుర్దేవో మహామతిః ।
ప్రాదురాసీత్తదా తాం వై భాషమాణో మహామతిః ॥ 40

మేషసఙ్క్రమణం భానౌ సంప్రాప్తే మునిసత్తమాః ।
పూర్ణిమాఖ్యే తిథౌ పుణ్యే చిత్రానక్షత్ర సంయుతే ॥ 41





అంజనాదేవీ! ఆ తీర్థరాజమున శాస్త్రోక్తరీతిగా సంకల్ప విధాన ముతో స్నానమాచరించి యానిర్మలోదకమును త్రావి తీర్థరాజ మున కెదురుగా నిలచి31

వాయుదేవుని గురించి తపము నాచరింపుము. ఆ తపస్సుచే నీకు దేవతలచేతను రాక్షసులచేతను. బ్రాహ్మణులచేతను, మనుష్యులచేతను, మునీశ్వరులచేతను32

తుమ్మెదలచేతను, పక్షులచేతను. అస్త్రశస్త్రములచేతను సంహరింప బడని పుత్రుని బడయగలవు. సందియము లేదని తెలిపెను. 33

అంజనాదేవి మంతగ మహర్షి మాటలను విని యాతనికి మరల మరల నమస్కరించి భర్తతో గూడ వేంకటాచలమున కేగెను. 34

కపిలతీర్థమున నిశ్చలచిత్తముతో స్నానమాచరించి వేంకటా చలమునధిరోహించి స్వామిపుష్కరిణిలోను స్నాతయై 35

వరాహస్వామికి ప్రణమిల్లి వేంకటేశుని సేవించి మతంగమహర్షి వాక్యమును మాటిమాటికి తలంచుకొనుచు 36

ఆకాశగంగను జేరి అందు స్నానము నొనరించి పవిత్రోదకగమును త్రాగి దాని ఒడ్డున సరోవరమున కెదురుగా నిలచి 37

ప్రాణవాయువు గూర్చి నియమముకలదై మొదట ఫలములనే భుజించుచు. ఆ పై నీటిని త్రావుచు చివర కాహారమునువీడి 38

ముక్కుకొనయందు దృష్టిని నిలిపి వేయిసంవత్సరములు తపము నాచరించెను. ఆమె చెలికత్తె విపులయనునామె అంజనాదేవికి శుశ్రూష నొనర్చుచుండెను. 39

ఇట్లు వేయిసంవత్సరములు గడువగా ప్రాజ్ఞుడగు వాయుదేవుడు ప్రత్యక్షమై ఆమెతో40

సూర్యుడు మేషరాశియందు ప్రవేశించు సమయమున పౌర్ణమి తిథియందు చిత్రానక్షత్రమున 41

తవేప్సితమహం దాస్యే వరం వరయ సువ్రతే ।
ఇతి తద్వచనం శ్రుత్వా తతః ప్రాహోఽఞ్జనా సతీ ॥ 42

పుత్రం దేహి మహాభాగ వాయో దేవ మహామతే ।
తస్యాస్తద్వచనం శ్రుత్వా మాతరిశ్వాఽబ్రవీత్తతః ॥ 43

పుత్రస్తేఽహం భవిష్యామి ఖ్యాతిం దాస్యే శుభాననే! ।
ఇతి తస్యై వరం దత్త్వా తత్రైవాస్త మహాబలః ॥ 44

తదా బ్రహ్మాదయో దేవా ఇన్ద్రాద్యా లోకపాలకా ః ।
వసిష్ఠాద్యా మహాత్మానః సనకాద్యాశ్చ యోగినః ॥ 45

వ్యాసాదయశ్చ విప్రేన్ద్రా! లక్ష్మ్యా సాకం జగత్పతిః ।
మునిపత్న్యో దేవపత్న్యః ఋషిపత్న్యస్తథైవ చ ॥ 46

స్వం స్వం వాహనమారుహ్య దారభృత్యసుతాదిభిః ।
ఆగతాస్తే మహాత్మానో ద్రష్టుం తాం తపసి స్థితామ్ ॥ 47

ఆశ్చర్యమాశ్చర్య మితి బ్రువాణా బ్రహ్మాదయో దేవగణాశ్చ సర్వే ॥
ఆలోకయన్తో దివి దూరతస్తే స్థితాః సదా బ్రహ్మమహేశముఖ్యాః ॥ 48

ఇతి శ్రీస్కాన్దపురాణే తీర్థఖణ్డే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే అఞ్జనాతపః
కరణప్రకారాదివర్ణనం నామ ప్రథమోఽధ్యాయః





42నీ యభీష్టమును నెరవేర్తును. నీకు వలయు వరమును కోరుకొనుమని యడుగగా
పతివ్రతయగు అంజనాదేవి 42

వాయుదేవా! నాకు పుత్రు నొసంగుమ'ని యడుగగా ఆమె మాటలను విని
వాయువు 43

సుందరీ! నీకు నేను పుత్రుడనై కీర్తి నొసంగుదు'నని వరమొసగి యచ్చటనే
నివసించెను. 44

అపుడు బ్రహ్మాదిదేవతలు, ఇంద్రాదిలోకపాలురు, వసిష్ఠాది మహాత్ములు, సనకాది
యోగింద్రులు, 45

వ్యాసుడు మున్నగు బ్రాహ్మణోత్తములు శ్రీదేవితో శ్రీనివాసుడు, మునిభార్యలు
దేవతాంగనలు, ఋషి స్త్రీలు, 46

భార్యపుత్రులతో తమ వాహనములపై నెక్కి తపోనిష్ఠరాలగు అంజనా దేవిని
చూచుటకు విచ్చేసిరి. 47

బ్రహ్మాదిదేవతలందరును, ఆకాశమునుండియే "యాశ్చర్య మాశ్చర్య" మనుచు
ఆమెను విలోకించుచుండిరి. 48

**ఇది శ్రీస్కాందపురాణమున తీర్థఖండమున శ్రీవేంకటాచల మాహాత్మ్యమున**
**అంజనాదేవి తపమొనరించు విధానమును వర్ణించుటయనెడు**
**మొదటి అధ్యాయము.**

# అథ ద్వితీయోఽధ్యాయః

## వ్యాసప్రోక్తాఽఽకాశగఙ్గాస్నానకాలనిర్ణయః

శ్రీసూతః :-

అఞ్జనాఽపి వరం లబ్ధ్వా । భర్త్రా సాకం ముమోద హ ।
బ్రహ్మాదీనాగతాన్ దృష్ట్వా । విస్మయాఽఽవిష్టమానసా ॥ 1

పత్యా సాకం తతః స్వస్థా । చాఞ్జనా మఞ్జుభాషిణీ ।
బ్రహ్మాదిభిరనుజ్ఞాతో । వ్యాసో వేదవిదాం వరః ॥
అఞ్జనాం తామువాచేదం । మేఘగమ్భీరయా గిరా ॥ 2

వ్యాసః :-

అఞ్జనే! శృణు మద్వాక్యం సర్వలోకోపకారకమ్ ।
మతఙ్గస్య ఋషేర్వాక్యం శ్రుత్వా నిర్మలచేతసా ॥ 3

యస్మాత్తు వేఙ్కటం గత్వా తపః కృత్వా సుదుష్కరమ్ ।
ప్రసూయతే త్వయా పుత్రః శూరస్త్రైలోక్యవిక్రమః । 4

ఇదం తీర్థోత్తరం, తస్మాత్ ప్రత్యక్షదివసే తవ ।
స్నానార్థం యే సమాయాన్తి చిత్రాఋక్షసమన్వితే ॥ 5

మేషే పూషణి సమ్ప్రాప్తే పూర్ణిమాయాం శుభే దినే ।
శృణు తేషాం ఫలం దేవి వక్ష్యామి తవ సువ్రతే! ॥ 6

గఙ్గాదిసర్వతీర్థేషు ద్వాదశాబ్దం వరాననే ।
యత్ఫలం విద్యతే దేవి తత్ఫలం భవతి ధ్రువమ్ ॥ 7

దానాని కుర్వతాం పుంసాం తేషాం శ్రుణు ఫలోన్నతిమ్।
స్థానే తూక్తం ఫలం దేవి! విద్ధి తేషాం వరాననే! ॥ 8

అఞ్జనా :-

కార్యాణి యాని దానాని వేఙ్కటాద్రౌ నగోత్తమే ।
తాని సర్వాణి విప్రేన్ద్ర! వద వేదవిదాం వర ॥ 9





# రెండవ అధ్యాయము

## వ్యాసుడు ఆకాశగంగలో స్నానము చేయు కాలమును నిర్ణయించుట

శ్రీసూతుడు :-

అంజనాదేవియు వరమును పొంది భర్తతోగూడ నానందించుచు వచ్చిన బ్రహ్మాదులనుగాంచి ఆశ్చర్యచకితచిత్తయై 1

భర్తతో సుఖముగా నుండెను. వేదవేత్తలలో శ్రేష్ఠుడగు వ్యాసుడు బ్రహ్మాదులచే ననుమతింపబడి మేఘమువలె గంభీరమగు వాక్కుతో నంజనాదేవి నుద్దేశించి 2

వ్యాసుడు :-

అంజనా! సకల లోకముల కుపకారము నొనరించు నా మాటను వినుము. నీవు మతంగమహర్షివాక్యమును శాంతచిత్తముతో విని 3

వేంకటాచలమున కేగి ఘోరతపము నాచరించి ముల్లోకముల యందలి పరాక్రమశాలులలో బలవంతుడగు పుత్రుని కనెదవుకాన 4

నిది పుణ్యతీర్థరాజమై వెలయును. వాయుదేవుడు నీకు ప్రత్యక్షమ యినట్టియు చిత్రానక్షత్రముతో గూడిన 5

సూర్యుడు మేషరాశిలో ప్రవేశించిన పూర్ణిమతిథియందు ఈ నదిలోస్నానమాచరించిన వారికి లభించుఫలమును తెలిపెదను వినుము. 6

గంగాది సకలనదులలో పండ్రెండు సంవత్సరములు స్నానమొన రించిన ఫలితము నీ నదీస్నానముచే బడయవచ్చును. 7

ఈ నదిలోస్నానము నొనరించుటవలన కలుగు ఫలమునే దానము నొనరించుట వలన పొందవచ్చును. 8

అంజనాదేవి :-

ఇట్లు వ్యాసుడు తెలుపగా అంజనాదేవి వ్యాసునితో శ్రీ వేంకటా చలమున నేయే దానముల నొనరింపవలయునో వాని నన్నిటిని నాకు తెలుపు'మని యడిగెను. 9

## వ్యాసప్రోక్త శ్రీ వేంకటాచలకరణీయదానప్రశంసా

**వ్యాసః-**

అన్నదానం వస్త్రదానం ద్వయమేతత్ప్రశస్యతే ।
పితుః శ్రాద్ధం విశేషేణ వేఙ్కటాద్రౌ నగోత్తమే ॥ 10

సువర్ణం యే ప్రయచ్ఛన్తి! ప్రీతయే మధుఘాతినః ।
సర్వలోకం సమాసాద్య మోదన్తే మునిసత్తమాః ॥ 11

సాలగ్రామశిలాదానం యః కరోతి నగోత్తమే ।
అఙ్గభఙ్గమవాప్నోతి స్వానుభూతిఞ్చ విన్దతి ॥ 12

యో దదాతి ద్విజేన్ద్రాయ గోదానఞ్చ కుటుమ్బినే ।
రోమసఙ్ఖ్యాప్రమాణేన విష్ణులోకే విరాజతే ॥ 13

భూమిం దదాతి యో దేవి! బ్రాహ్మణాయ కుటుమ్బినే ।
తస్య పుణ్యఫలం వక్తుం కః శక్తో దివి వా భువి ॥ 14

కన్యాం దదాతి యో దేవి! శ్రోత్రియాయ ద్విజాతయే ।
విష్ణులోకం సమాసాద్య మోదతే పితృభి స్సహ ॥ 15

ప్రపాం కుర్వన్తి యే దేవి! శీతలోదకసంయుతామ్।
తేషాం పుణ్యఫలం వక్తుం శేషేణాపి న శక్యతే ॥ 16

తిలం దదాతి విప్రాయ శ్రోత్రియాయ కుటుమ్బినే ।
సర్వపాపవినిర్ముక్తో విష్ణులోకం స గచ్ఛతి ॥ 17

ధాన్యదానం ప్రశంసన్తి విప్రా వేదవిదాం వరాః ॥
బహుపుత్రా భవిష్యన్తి ధాన్యదానం ప్రకుర్వతామ్ ॥ 18

గన్ధచమ్పకపుష్పాదీన్ ఛత్రవ్యజనచామరాన్ ।
తామ్బూలఘనసారాదీన్ యో దదాతి ద్విజా తయే ॥ 19





## వ్యాసుడు శ్రీ వేంకటాచలమున చేయబడు దానములను పొగడుట

**వ్యాసుడు :-**

అంత వ్యాసుడిట్లుతెలిపెను. అంజనాదేవీ! వేంకటాచలమున అన్న దానము వస్త్రదానము ముఖ్యముగా పితృశ్రాద్ధము ముఖ్యమైనవి. 10

శ్రీమన్నారాయణునకు ప్రీతికలుగునట్లుగా సువర్ణదానము నొనరించువారు స్వర్గలోకమునంది సంతసింతురు. 11

ఈ పర్వతమున సాలగ్రామదానము నొనరించినచో శరీరావ సానము నంది కైవల్యము నందుదురు. 12

భార్యాపుత్రులతో గూడిన బ్రాహ్మణోత్తమునకు గోదానము నొనరించిన ఆ గోవు శరీరము నందలి రోమకూపము లెన్నికలవో అంతకాలము విష్ణులోకమున విలసిల్లును 13

సకుటుంబీకుడగు బ్రాహ్మణునకు భూదానము నొనరించినవాని పుణ్యఫలమును స్వర్గ మర్త్యలోకములో నెవరును వర్ణింపజాలరు. 14

వేదాధ్యయనశీలుడగు బ్రాహ్మణునకు కన్యాదానము నొనరించిన విష్ణులోకమును పొంది పితృదేవతలతో సంతసించును. 15

శ్రీ వేంకటాచలమున చల్లనినీటితోకూడిన చలిపందిరి (మంచినీటి నిచ్చుటకు) వేయించినవారి పుణ్యమును శేషుడుకూడ వర్ణింప జాలడు. 16

సదాచారనిష్ఠుడగు కుటుంబియైన బ్రాహ్మణునకు నువ్వులను దానమొసంగిన వారుపాపవిదూరులై విష్ణులోకము నందుదురు. 17

వేదవేత్తలు ధాన్యదానమును గొప్పగా చెప్పుదురు. ధాన్యదానము నీపర్వతమున నొనరించినవారికి చాలమంది పుత్రులు కలుగుదురు. 18

గంధమును, సంపెంగలను, పుష్పములను, గొడుగులు, విసనకఱ్ఱ లను, చామరములను, తాంబూలమును, కర్పూరమును దాన మొనరించువారు 19

భుక్త్వా భోగం చిరం కాలం స్వర్గలోకం తతో వ్రజేత్।
దివ్యవర్షసహస్రఞ్చ భుక్త్వా భోగాననేకశః ॥ 20

సార్వభౌమస్తతో భూత్వా తత్ర భుక్త్వా చిరం మహీమ్ ।
తతో విప్రత్వమాసాద్య వేదవేదాన్తపారగః ॥ 21

తతో ముక్తిం సమాయాతి ప్రసాదాచ్చక్రపాణినః ।
ఇత్యేతత్కథితం దేవి! వేఙ్కటాచలవైభవమ్ ॥ 22

య ఏత చ్ఛృణుయాన్నిత్యం యశ్చాపి పరికీర్తయేత్।
సర్వపాపవినిర్ముక్తో విష్ణులోకం స గచ్ఛతి ॥ 23

ఇత్యేతత్కథితం పూర్వం వ్యాసేనైవ మహాత్మనా ।
శ్రుణుయాద్వాపరే ద్వాఽపి కృతకృత్యో భవిష్యతి ।
తస్యైవ వంశజా స్సర్వే ముక్తిం యాన్తి న సంశయః ॥

ఇతి శ్రీస్కాన్దపురాణే తీర్థఖణ్డే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే ఆకాశ
గఙ్గాస్నానకాలనిర్ణయాదివర్ణనం నామ ద్వితీయోఽధ్యాయః.





చాలకాలము ఇహలోకభోగములననుభవించి పిమ్మట స్వర్గలోక మున కేగుదురు.
అచ్చట వేయిసంవత్సరములఖిలభోగముల ననుభవించి 20

చక్రవర్తియై యచ్చట చాలకాలము భూమినేలుచు భోగముల ననుభవించి
బ్రాహ్మణోత్తముడై వేదవేదాంగముల నభ్యసించి 21

శ్రీమన్నారాయణుని అనుగ్రహముచే మోక్షమునుబడయును, దేవీ! వేంకటాచల
వైభవమును నీకు తెలిపితిని. 22

దీనిని నిత్యము వినువారును, నిత్యము పఠించువారును పాపములన్నియు నశించి
విష్ణులోకమునందుదురు. 23

ఈ మాహాత్మ్యమును మహాత్ముడగు వ్యాసుడు పూర్వము తెలిపి యుండెను, శౌనకాది
మహాత్ములారా! దీనిని వినువారును, చదువు వారును తమ కర్తవ్యముల నెరవేర్చిన
వారై వారివంశమున పుట్టినవారందరితోడను ముక్తినందుదురనటలో
సందియములేదు. 24

**ఇది శ్రీస్కాందపురాణమున తీర్థఖండమున శ్రీవేంకటాచల మాహాత్మ్యమున
ఆకాశంగా స్నాన కాలనిర్ణయములు మొదలగు విషయములను వర్ణించుటయనెడు
రెండవ అధ్యాయము సంపూర్ణము.**

## శ్రీ ఆదిత్య పురాణాన్తర్గత శ్రీ వేంకటాచల మాహాత్మ్యమ్

# అథ ప్రథమోఽధ్యాయః

### శౌనకాదీన్ప్రతిసూతప్రోక్తశ్రీశ్రీనివాసవైభవమ్

**శ్రీ శౌనకాదయః :-**

శ్రీవేఙ్కటేశమాహాత్మ్యం శ్రీనివాసప్రసాదతః ।
శ్రీప్రదం సర్వదా సూత! దయయా ప్రోక్తవానసి ॥ 1

ఇతః పరం శ్రీనివాసః శ్రీపతిః సర్వశో హి నః ।
కథం ప్రీతో భవేత్సద్యో హ్యభీష్టాని ప్రవర్షయన్ ॥ 2

తద్వదస్వ కృపాపూర్ణ వేఙ్కటేశకథామృతమ్ ।
భగవన్! సర్వతత్త్వజ్ఞ! దయాపాత్రం వయం తవ ॥ 3

**శ్రీసూతః :-**

శృణుధ్వం మునయో దివ్యం సావధానతయాత్విదమ్।
యథా పృష్టం తథైవాహం వక్ష్యామి వచనం శుభమ్॥ 4

వేఙ్కటాద్రిసమం స్థానం బ్రహ్మాణ్డే నాస్తి కిఞ్చన ।
వేఙ్కటేసమో దేవో న భూతో న భవిష్యతి ॥ 5

అద్భుతఞ్చాస్య చరితం వర్ణితుం కేన శక్యతే ।
తథాఽపి తారకం సర్వ పాపఘ్నం పుణ్యవర్ధనమ్ ॥ 6

సువిచిత్రమపూర్వార్థం దేవర్ష్యాదిభిరాదృతమ్ ।
లోకోత్తరం మహాశ్చర్యం వక్ష్యేఽహం సర్వసిద్ధిదమ్॥ 7

శేషాచలే యన్మాహాత్మ్యం అన్యక్షేత్రే న తత్ క్వచిత్ ।
తద్గతశ్రీనివాసస్య మహిమా నాన్యగః శుభః ॥ 8





## శ్రీ ఆదిత్య పురాణములోని శ్రీ వేంకటాచల మాహాత్మ్యము

# మొదటి అధ్యాయము

### శౌనకాదులకు శ్రీ శ్రీనివాసుని వైభవమును తెలుపుట

**శౌనకాదిమహామునులు సూతునితో :-**

శ్రీనివాసుని అనుగ్రహముచే ఎల్లపుడును లక్ష్మీకరమగుశ్రీ వేంకటేశుని మాహాత్మ్యమును దయతో తెలిపితివి. 1

ఇక పై శ్రియఃపతియగు శ్రీనివాసుడు అందరకును కామితార్థముల నొసంగుచు నెట్లు సంతుష్టుడగునో 2

దయాపూర్ణా! సకలతత్వముల నెఱుంగు సూతా! అట్టి వేంకటేశుని కథామృతమును నీ దయకర్హులమగు మా కెఱింగింపుమని యడిగిరి. 3

**శ్రీ సూతుడు :-**

అని యడుగగా మునులారా! మీరడిగిన దివ్యచరితమును తెలిపెదను, ఏకాగ్రచిత్తముతో వినుడు. 4

వేంకటాచలముతో సమానమగు పుణ్యక్షేత్రము ప్రపంచమున కానరాదు. శ్రీ వేంకటేశునివంటి దైవములేడు । ఇక నుండబోడు. 5

వేంకటేశుని యద్భుతచరితము నెవరికిని వర్ణింప నలవికాదు. అయినను మోక్షప్రదమును, సకలపాపహరమును, పుణ్యమును వృద్ధిపొందించునదియు. 6

విచిత్రమును, మున్నెన్నడు నెఱుగబడనిది, దేవతలచేతను ఋషులచేత నాదరింపబడు నదియు లోకవిలక్షణమును. ఆశ్చర్య జనకమును. సకలాభీష్టదాయకమగు చరిత్రను తెలిపెదను. 7

శ్రీ వేంకటాచలమునందున్నంత మాహాత్మ్య మితర పుణ్యక్షేత్రము లలో కానరాదు. ఆ క్షేత్రముననున్న శ్రీనివాసుని మహిమ యితరులయందు కానరాదు. 8

వేదేషు చ పురాణేషు వేఙ్కటేశకథాఽమృతమ్ ।
వర్ణితఞ్చేతిహాసేషు భారతాద్యాగమేషు చ ॥ 9

మనోహరన్తు సంశ్రావ్యం ఇహాముత్రేష్టదాయకమ్ ।
జ్ఞానప్రదం విశేషేణ మహైశ్వర్యస్య కారణమ్ ॥ 10

వైరాగ్యభక్తిసత్త్వాది ప్రదేన్ద్రియవశప్రదే।
వేఙ్కటాద్రౌ శుచిక్షేత్రేఽశుచిదోషో న విద్యతే ॥ 11

తస్మాద్వేఙ్కటనాథస్య నైవేద్యం గ్రాహ్యముత్తమమ్ ।
తేన క్షేమం ప్రజానాం హి విపరీతే విపర్యయః ॥ 12

కర్తా హి సృష్టిస్థితిసంయమాదేః ధర్తా రజస్సత్త్వతమాంస్యసర్వః।
అనాద్యనన్తో వచసాఽ నిరుక్తః సదాశ్రయో దేవవరో వరేణ్యః ॥ 13

నిత్యం బ్రహ్మా శివ శ్శేష గరుడేన్ద్రాదయో వరాః ।
పూజయన్తి మహాభక్త్యా వేఙ్కటేశం శ్రియా సహ ॥ 14

చరాచరగురుర్దేవః సర్వసాక్షీ మహేశ్వరః ।
జప్యస్తప్యోఽర్చనీయశ్చ స్మర్యో ధ్యేయోఽఖిలైరపి ॥ 15

తన్మనాస్తద్గతప్రాణో భక్త్యా తన్నామసంస్మరేత్ ।
గోదానాన్యశ్వమేధాద్యాః కన్యాదానాన్యసఙ్ఖ్యయా ॥ 16

అసఙ్ఖ్యమేరుసౌవర్ణ దానాన్యన్యాన్యనేకశః ।
తన్నామస్మృత్యతుల్యాని మాహాత్మ్యం కిముతాద్భుతమ్ ॥ 17

ఇతి శేషేణ కథితం కపిలాయ మహాత్మనే ।
కపిలాఖ్యమహాయోగి సకాశాత్తు మయా శ్రుతమ్ ॥ 18





వేదములయందు పురాణములయందు ఇతిహాసములయందు భారతము మొదలగు ఆగమములయందును వేంకటేశుని కథామృతము వర్ణింపబడినది, 9

ఈ చరిత్రము హృద్యమైనది. వినసొంపైనది. ఇహపర శ్రేయో దాయకమైనది ముఖ్యముగా జ్ఞానదాయకమైనది. గొప్ప యైశ్వర్యము నొసంగునది. 10

వైరాగ్యమును, భక్తిని, సత్వగుణమునిచ్చు ఇంద్రియసంయమము నొసంగు పవిత్రక్షేత్రమగు వేంకటాచలమున అపవిత్రతయే యుండజాలదు. 11

కావున వేంకటేశునకు నివేదితమగు ప్రసాదమును గ్రహింప వలెను. దానివలన ప్రజలకు హితమును దానిని గ్రహించకున్నచో అనిష్టమును సంభవించును. 12

సృష్టి, స్థితి సంహారముల నొనర్చువాడును సత్త్వ రజస్తమో గుణముల తన స్వాధీనమున ధరించువాడును, ఆ గుణముల కనర్హుడు. అంతములేనివాడు, వాక్కుల కందనివాడు, సత్పురుషు లచే నాశ్రయింపబడువాడు, దేవతాశ్రేష్ఠుడు. 13

ప్రతిదినము బ్రహ్మ, ఈశ్వరుడు, శేషుడు, గరుడుడు ఇంద్రాది దేవతాశ్రేష్ఠులును గొప్ప భక్తితో శ్రియఃపతియగు శ్రీనివాసుని పూజింతురు. 14

జంగమస్థావరములకు గురువును సర్వవ్యాపియు, సకల లోక సాక్షియు, మహేశ్వరుడును, అందరిచే జపింపతగినవాడును, తపమాచరింపదగినవాడును, పూజింప తగినవాడును, తలంప తగినవాడును ధ్యానింపతగినవాడును, శ్రీనివాసుడే. 15

శ్రీనివాసునియందు మనస్సునుంచి. అతనియందే ప్రాణము నుంచుకొని, భక్తితో నాతనిని స్మరించుకొనుచుండవలెను. గోదాన ములు, అశ్వమేధయాగములు, లెక్కలేనన్ని కన్యాదానములు. 16

గణింపశక్యముకాని మేరుపర్వతమువంటి సువర్ణదానము అనేకములును, శ్రీ శ్రీనివాసుని నామమును తలంచినదానితో సమానములుకావు. శ్రీనివాసుని మాహాత్మ్య మత్యద్భుతమైనది. ఇంక నేమి చెప్పవలెను. 17

అని యిట్లు శ్రీనివాసుని మాహాత్మ్యము నాదిశేషుడు కపిల మహాత్మునకు చెప్పెను. అతని నుండి నేనును వింటిని. 18

తదుక్తం భవతామద్య సద్యః ప్రీతికరం హరేః ।
అతో వో మఙ్గళార్థఞ్చ శృణుధ్వం యన్మయోచ్యతే ॥ 19

శ్రీవేఙ్కటేశయాత్రార్థం గచ్ఛధ్వం సుదృఢవ్రతాః ।
విష్ణుసన్దర్శనం కృత్వా భక్తిమన్తో జితేన్ద్రియాః ॥ 20

స్తోత్రం కురుధ్వం బహుధా భగవద్గుణవర్ణనైః ।
స్వగుణోత్కర్షవిజ్ఞానాత్ యథా ప్రీతిర్నిజా హరేః ॥ 21

న తాదృశీ ప్రీతిరస్తి హ్యజ్ఞానాదన్యథామతౌ ।
భక్త్యా స్తోత్రేణ సన్తుష్టః సర్వేష్టాని ప్రవర్షతి ॥ 22

భక్తిస్తోత్రవిహీనేషు దయావాన్ న భవేత్ తథా ।
అత్ర వః కథయామీష్టం ఇతిహాసం పురాతనమ్ ॥ 23

యస్య స్మరణమాత్రేణ భక్తిర్విష్ణుపదామ్బుజే ।
వాయుశిష్యో దేవశర్మా విష్ణుభక్తో జితేన్ద్రియః ॥ 24

తపస్వీ బహునిష్ఠావాన్! సర్వదా విష్ణుచిన్తనే ।
మమతాహఙ్కారశూన్యో విషయేషు విరాగవాన్ ॥ 25

షట్ఛత్రువిజయీ శాన్తః షట్తరఙ్గసుభఙ్గకృత్ ।
కుటుమ్బే న మనఃకారీ దారిద్ర్యాత్ పీడితోఽపి చ ॥ 26

భార్యయా ప్రార్థితో నిత్యం దారిద్ర్యాపగమేచ్ఛయా ।
భో నాథ హే పతే! స్వామిన్! ప్రసీద కరుణాకర! ॥ 27

క్షుధయా దుఃఖితా బాలాః తవ పుత్రాశ్చ కేవలమ్ ।
న శక్తాఽహమరణ్యేషు కన్దమూలార్జనాదిషు ॥ 28





శ్రీమన్నారాయణునకు వెంటనే ప్రీతిని కలిగించు నా చరిత్రను మీకు శుభములు కలుగుటకై నేను చెప్పుచున్నాను వినుడు. 19

మీరు దృఢసంకల్పముతో శ్రీవేంకటేశుని సందర్శనమునకై బయలుదేరుడు. మీరు భ క్తికలిగి, ఇంద్రియములను జయించి శ్రీమన్నారాయణుని సేవించి 20

భగవంతుని సద్గుణములను వర్ణించుచు అనేక విధములుగా స్తుతింపుడు. తన కల్యాణగుణాధిక్యమును తెలియుటవలన శ్రీ మన్నారాయణునకు కలుగు సంతోషము 21

అజ్ఞానముచే లేనిదాని నున్నటుల ఉన్నదానిని లేనటుల తెలిసి కొనుటలో పై (అనగా నిర్గుణుడు నిరాకారుడనుటలో) నుండ జాలదు. శ్రీనివాసుడు భక్తిచేతను స్తోత్రముచేతను సంతసించి సకలాభీష్టముల నొసంగును. 22

భక్తిలేనివారియందు స్తోత్రమునొనరింపని వానివిషయమున శ్రీనివాసుని దయకలగజాలదు. ఈ విషయము మీకొక అభిమతమైన ప్రాచీన చరితమును తెలిపెదను. 23

శ్రీమన్నారాయణుని నామమును తలచినంతనే యాతని పాదపద్మముల యందు భక్తికలిగియుండి. విష్ణుభక్తుడై. ఇంద్రియములను జయించినవాడై 24

తపశ్శాలియై, అనేక యజ్ఞములను చేసినవాడై. "నాది, నేను " యనుభావము లేనివాడై విషయములయం దాశ లేనివాడై 25

కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యముల జయించినవాడై, శాంతుడై, షడింద్రియము లకుగల విషయాస క్తిమాన్పిదరిద్రుడైనను కుటుంబమునం దాశలేనివాడై 26

నాథా! ప్రభూ! స్వామీ! దయామయా! దారిద్ర్యమును పోగొట్టుకొను కోరికతో భార్యచేత ప్రతిదినము యీ క్రింది విధముగా ప్రార్థింపబడుచుండెను. 27

నే నాకలిచే మిక్కిలి బాధపడుచున్నాను. నీపిల్లలును ఆకలిచే దుఃఖించుచున్నారు. నేనరణ్యమునకేగి కందమూలాదులను సంపాదింపజాలను. 28

రక్షకో మమ నాన్యోఽస్తి శిశూనాం పాలనే ఽపి చ ।
కృపాం కురుష్వ శిశుషు విజ్ఞాపనమిదం శృణు ॥ 29

కులస్వామీష్టదేవో నో జగద్రక్షణదీక్షితః ।
శరణాగతసన్త్రాణః శ్రీనివాసః సతాం గతిః ॥ 30

పాలకో హి బహూనాఞ్చ భక్తానాం భక్తవత్సలః ।
తల్లక్ష్మీపతిపాదాబ్జం గత్వా తత్ప్రార్థనాం కురు ॥ 31

తేన ప్రీతో భవేత్ సద్యః తతో ఽస్మజ్జీవనం భవేత్ ।
ప్రసీద త్వం దయాసిన్ధో దయాం కురు దయాం కురు॥ 32

ఇతి దైన్యేన మహతా ప్రార్థితోఽహర్నిశం తయా ।
న స్వీచకార తద్వాక్యం తపోవిఘ్నభయాత్తదా ॥ 33

దిష్ట్యా చాదృష్టపాకేన తద్గురుర్వాయురాగమత్ ।
పతివ్రతాయాం శిశుషు ప్రసన్నః కరుణానిధిః ॥ 34

తపోఽవసానే సమ్ప్రాప్తం స్వగురుం జగతాం గురుమ్।
దృష్ట్వా ముదా దేవశర్మా సహసోత్థాయ చాదరాత్ ॥ 35

సాష్టాంగం తం ప్రణమ్యాథ బద్ధాఞ్జలిపుటోఽభవత్ ।
తతో వాయుః ప్రాహ శిష్యం మధురం వచనం హితమ్॥ 36

శ్రీమద్వేఙ్కటనాథస్య యాత్రార్థం గచ్ఛ మా చిరమ్ ।
తేనేహాముత్ర తేఽభీష్ట సిద్ధిర్భవతి నాన్యథా ॥ 37

లక్ష్మీపతేర్దయాసిన్ధోః బ్రహ్మాదివరదాయినః ।
యాత్రాయాం మాఽస్తు సన్దేహః శీఘ్రం గచ్ఛ సుభక్తిమాన్ ॥ 38





నా కెవ్వరును దిక్కులేరు. బాలురను రక్షించువారెవరును లేరు. పసిపిల్లలయందు దయయుంచి ఈ నా మనవి నాలకింపుడు. 29

మన కులదైవము మన కిష్టదైవము జగత్తును రక్షించుటలో దీక్ష కలవాడు శరణు పొందినవారిని రక్షించువాడు నగు శ్రీనివాసుడే సత్పురుషులకు గతియైనవాడు 30

అనేక మంది భక్తులను పాలించువాడాతడే. భక్తుల దోషములను గూడ గుణములుగా నెంచువాడాతడే. కావున నట్టి శ్రీమన్నారాయణుని చరణకమలములవద్ద కేగి ప్రార్థింపుము. 31

ఆ ప్రార్థనచే నాతడు వెంటనే సంతసించును. దానిచే వెంటనే మనము జీవింతుము, నాథా! దయామయా! అనుగ్రహింపు నా యందు దయజూపుము, బిడ్డలయందు దయజూపుము, 32

దీనముగా నామె రాత్రింపవళ్లు (దరిద్రమును పోగొట్టుకొన వలెనను తలంపుతో ప్రార్థించినను ) తన తపమునకు విఘ్నము కలుగునను భయముతో నామె మాటల నంగీకరంపకుండెను, 33

ఇంతలో దైవవశమున, భాగ్యశమున పతివ్రతయగు నాతని భార్యయందును పసిబిడ్డలయందును దయకలిగి కరుణా సముద్రుడును, దేవశర్మ గురువగు 34

వాయు వరుదెంచెను. తన తపము సొంతయయినంతనే వచ్చి నట్టియు జగద్గురువును, తన గురువునగు వాయువునుగాంచి దేవశర్మ సంతసమున లేచి 35

సాష్టాంగముగా నమస్కరించి చేతుల జోడించి నిలచెను. అంత వాయువు తన శిష్యునితో మధురమును, హితము నగునట్లుగా 36

"దేవశర్మా! శ్రీ వేంకటాచలపతిని సేవించు యాత్రకై బయలు దేరుము. ఆలసించవలదు, దానివలన నీ కిహపరములలో కామితము సిద్ధించును, లేనిచో నదిసిద్ధించదు. 37

శ్రియఃపతియు, దయాసముద్రుడును, బ్రహ్మాదులకు వరప్రదాతయు నగు శ్రీనివాసుని భక్తితో సేవించుటకు శీఘ్రముగా బయలుదేరుము. ఈ యాత్రవిషయమై సందియము వలదు. 38

ఇతి దేవేనానిలేన గురుణా స్వస్య చోదితః ।
ముహుర్ముహుర్బోధితోఽథ విష్ణుయాత్రామహాదరః ॥ 39

గురూక్తమర్థం జగ్రాహ గురువాక్యే సదా రతః ।
గురూపదేశో బలవాన్ గురోరాజ్ఞాం న లఙ్ఘయేత్ ॥ 40

ఇత్యర్థమనుసన్ధాయ ప్రతస్థే శేషపర్వతమ్ ।
తత్ర శ్రీవేఙ్కటేశస్య సుదర్శనమహాదరః ॥ 41

ఆనన్దజ్ఞానదం విష్ణుం ఆనన్దమయనామకమ్ ।
ఆనన్దేన దదర్శాయం ఆనన్దనిలయాఽఽలయే ॥ 42

విహరన్తం శ్రీధరాఖ్యం నానాలీలావిలాసినమ్ ।
భక్తదర్శనమాత్రేణ ప్రసాదాత్ మన్దహాసినమ్ ॥
శ్రీవేఙ్కటేశం తం నత్వా భక్త్యా చక్రేఽథ సంస్తుతిమ్ ॥ 43

## శ్రీశ్రీనివాసముద్దిశ్య దేవశర్మాఖ్యవిప్రకృత స్తుతిః

**దేవశర్మా :-**

దయానిధే! దయానిధే! దయానిధే దయానిధే! ।
నమో నమో నమో నమో నమో నమో నమో నమః ॥ 44

శ్రీపద్మనాభ పద్మేశ! పద్మజేశేన్ద్రవన్దిత ।
పద్మమాలిన్! పద్మనేత్ర! పద్మాభయదరారిభృత్ ॥ 45

పద్మపాణే! పద్మపాద! సర్వహృత్పద్మసంస్థిత ।
త్వత్పాదపద్మయుగళం! ప్రణమామ్యతిసున్దరమ్ ॥ 46

త్వత్పాదపద్మమాహాత్మ్యం అప్యనన్త త్రివిక్రమమ్ ।
యత్కనిష్ఠాఙ్గులినఖ మణ్యగ్రగుణసంయుతాన్ ॥ 47





అని గురువగు వాయువుచే ప్రేరేపింపబడి మాటిమాటికి బోధింపబడి విష్ణుయాత్రయం దాదరము కలవాడై 39

గురుని వాక్యమునం దాదరము కలవాడై గురువు తెలిపినదానిని గ్రహించెను. గురుని యుపదేశము గొప్పది. గురునియాజ్ఞను దాటరాదను 40

విషయమును తలంచి శేషాచలమునకై బయలుదేరెను. శ్రీ వేంకటేశ దర్శనాదరముతో 41

ఆనందమును జ్ఞానము లేక భక్తి నొసంగు ఆనందమయుడను పేరుగల శ్రీమన్నారాయణుని ఆనందముతో దర్శించెను. 42

ఆనందమునకు ఆకారమగు మందిరమున విహరించుచున్నట్టియు, అనేక క్రీడా విలాసములచే నొప్పుచున్నట్టియు, భక్తులను గాంచిన మాత్రముననే అనుగ్రహము చిందించు మందహాసము నొనర్చు నట్టి శ్రీ వేంకటేశునికి నమస్కరించి భక్తితో స్తుతింపనారంభించెను. 43

## శ్రీశ్రీనివాసుని దేవశర్మయను బ్రాహ్మణుడు స్తుతించుట

**దేవశర్మ :-**

కరుణానిధే! నమస్కారము. ఇట్లు నాలుగుమారులు నమస్కరించెను. 44

పద్మనాభా! కమలాపతే బ్రహ్మరుద్రేంద్రాదులచే నమస్కరింపబడు స్వామీ! పద్మమాలాలంకృతా! పద్మపత్రేక్షణా! లక్ష్మీదేవి కభయము నొసంగువాడా! చక్రధారీ! 45

పద్మహస్తా! పద్మములవంటి చరణములు కలవాడా! అందరి మనఃకమలముల యందు వసించువాడా! అతిసుందరములగు నీ పాదపద్మములకు నమస్కరించుచున్నాను. 46

అంతములేని స్వామీ! నీ పాదములయెక్క చిటికెనవ్రేలి గోరునందలి మణుల శ్రేష్ఠగుణములతో కూడినట్టియు 47

అనన్తాన్ సువిశేషాంశ్చ పశ్యన్తీ శ్రీర్నిరన్తరమ్ ।
స్తోతుకామా క్షణాదీక్షా హర్షాదాశ్చర్యసాగరే ॥ 48

గహనే గాహమానాఽభూత్ అనన్తశ్రుత్యగోచరే ।
త్వయోపదిష్టో యః పుత్ర వాత్సల్యాచ్చతురాననః ॥ 49

త్వద్గుణానాఞ్చ గణనా దానన్దమతులం భజన్ ।
నాద్యాపి విరరామాసౌ గణనాద్దేవరాడపి ॥ 50

సహస్రవదన శ్శేషోఽశేషవేదార్థకోవిదః ।
'నాహం జానే' ఇతి బ్రూతే యన్నఖాగ్ర్యాగ్రవైభవమ్ ॥ 51

అనన్తవేదా భాషన్తే హ్యన్యోఽన్యం ప్రవిచార్య చ ।
ఏకైకస్మిన్నధికారే నియుక్తా ఏకైకశో బ్రహ్మపూర్వాశ్చ విష్ణోః ॥ 52

సర్వే దేవాః స్వాధికారే నియుక్తాః సత్యాదిలోకేషు యథాక్రమేణ ।
భుఞ్జన్త ఇష్టాని మహాదరేణ భజన్తి శేషాచలగం రమేశమ్ ॥ 53

వయం త్వనన్తా హరిణా నియుక్తా
వేదాః స్తోతుం స్వస్య గుణానుభావమ్ ।
గుణాస్త్వనన్తాః పరమాత్మనో యత్
పదో నఖాగ్రస్థగుణైకదేశమ్ ॥ 54

స్తుతౌ మిలిత్వా వయమత్ర శక్తా! వేదాస్త్వనన్తా జనితాస్తదర్థమ్ ।
ఏవం సునిశ్చిత్య గుణైకదేశ మాహాత్మ్యమేతే త్వవిజానన్త ఏవ ॥ 55





అంతములేని గొప్ప విశేషముల ననవరతము సేవించుచున్న శ్రీదేవి ముల్లోకముల వ్యాపించు నీపాదపద్మమాహాత్మ్యమును స్తుతింపవలెనని క్షణకాల మవలోకించి అపారమగు వేదరాశిచే నెఱుంగదగని దగుటచే మిక్కిలిలోతైన ఆనందాశ్చర్య సాగరమున మునిగిపోయెను గదా! 48

పుత్రుడనెడు వాత్సల్యముతో నీ చేతనే ఉపదేశింపబడిన బ్రహ్మయు 49

నీ కల్యాణగుణానుసంధానమువలన గొప్ప ఆనందము నను భవించుచున్నాడు. దేవేంద్రుడిప్పటికిని నీ కల్యాణ గుణములను లెక్కించుచునే యున్నాడు. 50

అనేక వేదార్థములలో విశారదుడగు వేయిపడగలుగల ఆది శేషుడును నీ కాలిగోరుయొక్క గొప్పదైనవైభవము సూదిమొన యంతైన నెఱుంగజాలనని పలుకుచున్నాడు. 51

అనంతములై యుండియు వేదములు తమలో తాము చక్కగా నాలోచించు కొనియు శ్రీమన్నారాయణుని నఖాగ్రవైభవమును వర్ణింపజాలకున్నవి. భగవానుడా బ్రహ్మ రుద్రుడు మొదలైన దేవత లొక్కొక్క అధికారమున నీచే నియమింపబడిరి. 52

ఇట్లు దేవతలందరు సత్యలోకాదిలోకములలో యథాక్రమముగ నియోగింపబడి తమ యభీష్టముల ననుభవించుచు గొప్ప ఆదరముతో శేషాద్రియందలి శ్రీమన్నారాయణుని సేవించు చున్నారు. 53

తనయొక్క కల్యాణగుణముల వైభవమును వర్ణించుటకై మేమున్ను వేదములున్ను శ్రీమన్నారాయణునిచే నియోగింపబడితిమి, పరమాత్మగుణమును అనంతములే, కావున అతని పాదముల యందలి గోటిమొనయందలి గుణములో నొక భాగమును 54

స్తోత్రముతో కలిపి వర్ణించుటకుమాత్రమే మేము సమర్థులమైయున్నాము. అనంతములగు వేదముల శ్రీమన్నారాయణుని వైభవమును వర్ణించుటకై పుట్టింపబడినవని బ్రహ్మేంద్రాదులు చక్కగా నిశ్చయించి భగవంతుని కల్యాణగుణములలో నొకవంతు మాహాత్మ్యమునైన నెఱుంగనివారైనను 55

ఉపక్రాన్తాః స్తోతుమథో గుణైకదేశోఽ ప్యనన్తాత్మతయాఽభివృద్ధః ।
తం వీక్ష్యతేఽన్యోన్యమథోచురేకం గుణం వదామో విసృజామ శేషాన్ ॥

ఆరేభిరే పూర్వవదేవ తేఽపి గుణా అనన్తా అభవచ్చ సోఽపి ।
గుణైః సుపూర్ణాః శుభదైరనన్తైః ప్రత్యేకశః కిరణానీవ పూష్ణః ॥ 57

విదిక్షు దిక్షూర్ధ్వమధశ్చ వేదా దృష్ట్వా గుణాన్ వ్యాపృతానిత్యవోచన్ ।
ద్రష్టుం శ్రోతుం కీర్తితుం వాఽపి బోద్ధుం అశక్యం నః కిముత స్తోతుమేతాన్ ॥

అస్మానతీతాన్ వయమల్పసారాః కిం వర్ణయామోఽలమలం ప్రశంసయా।
ఇత్యుక్తవన్తః స్వమనోఽనుసారాత్ గుణానేతాన్ వర్ణయామాసురఞ్జసా ॥59

తథాఽపి తే పాదనఖాగ్రగేషు గుణేష్వనన్తేషు విభాజితస్య ।
గుణైకదేశస్య గుణైకదేశకః ప్రవర్ణితోఽంశా బహవో న వర్ణితాః ॥ 60

ఏవం రమాజాహిపవేదముఖ్యాః
శక్తా నాసన్ దర్శనే త్వద్గుణానామ్ ।
యత్సమస్తగుణాన్ విష్ణో ర్వర్ణనే శక్తివర్జితాః
అనన్తవేదాస్తద్భూమన్ గుణాస్తే త్వమితాద్భుతాః ॥ 61

ఇతి శ్రీమదాదిత్యపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే దేవశర్మ కృతశ్రీనివాసపాదనఖాగ్రాది
మహిమవర్ణనం నామ ప్రథమోఽధ్యాయః.





స్తుతించుటకు ప్రారంభించిరి. గుణములన్నిటిలో నొక భాగమైనను అంతములేని దగుటం జేసి అది పెరిగిపోయెను. దాని నవలోకించి వారు ఒక గుణమునే తెలిపెదము. తక్కిన వైభవములను విడిచెదమ'ని తలంచి 56

మొదట వర్ణించినట్లే స్తుతించుట కారంభించిరి, ఒక్కొక్క గుణమునకైన అంతము లేకుండుటంజేసి ఆ ఒక్కగుణమును వర్ణించుటశక్యమాయెను. సూర్యుని కిరణములువలె భగవంతుని కల్యాణగుణము లనేక విశేషగుణములచే పరిపూర్ణములై అగణితములై వర్ణింప నలవికాకయుండెను. 57

వేదములు దిక్కులమూలలయందు దిక్కులయందునుపైభాగమున, క్రింద భాగమున గుణములను గాంచి 'భగవంతుని కల్యాణగుణములు సర్వవ్యాపకముల'ని పలికి చూచుటకు, వినుటకు, స్తుతించుటకు, తెలిసికొనుట మన శక్తిని మించియుండ నింక వీనిని వర్ణించుట కెంతవారము? 58

అల్పజ్ఞులమగు మనము మనలను మించిన భగవంతుని కల్యాణగుణములనేమని వర్ణింతుము? ఇక స్తుతించుట చాలును అని పలుకుచు తమ మనస్సుననుసరించి భగవద్గుణములను వెంటనే వర్ణించిరి. 59

అట్లయినను అనంతములగు గుణములలో కాలియందలి వ్రేలిగోరుకొనగా విభజింపబడిన ఒక గుణములో నొకవంతు మాత్రమే వర్ణింపబడెను కాని ఆ గుణములో పెక్కు భాగములను వర్ణింపలేకుండిరి. 60

ఈ విధముగా లక్ష్మి, బ్రహ్మ, ఆదిశేష చతుర్వేదములును, నీ గుణములను చూచుటకు సమర్థులు కాజాలరైరి. శ్రీమన్నారాయణుని సమస్త గుణములను వర్ణించుటకు అనంతములగు వేదములును అసమర్థములాయెను. ఓ సర్వవ్యాపకా! నీ గుణములు మిక్కిలి యాశ్చర్యకరములైనవికదా! 61

ఇది శ్రీమదాదిత్య పురాణమున శ్రీవేంకటాచల మాహాత్మ్యమున
దేవశర్మచే చేయబడిన శ్రీనివాసుని పాదనఖాగ్రమహిమను వర్ణించుటయనెడు
మొదటి అధ్యాయము.

# అథ ద్వితీయోఽధ్యాయః

## శ్రీ శ్రీనివాసదివ్యమఙ్గళవిగ్రహసౌన్దర్యాదివర్ణనమ్

దేవశర్మా :-

ఇతోఽపృథ త్వత్పదాబ్జ గతసౌన్దర్యమద్భుతమ్ ।
స్వామింస్త్వయా ప్రేరితశ్చేత్ యథామత్యనువాదయే ॥ 1

వక్షఃస్థాఽపి రమా దేవీ తవ పాదామ్బుజే స్థితమ్ ।
సౌన్దర్యమద్భుతం దృష్ట్వా సున్దరీ మోహితాఽభవత్ ॥ 2

విస్మితా ద్రష్టుకామాఽథ స్వస్య నేత్రద్వయేన వై ।
అశక్యం దర్శనం మత్వా త్రిరూపా చాభవత్తథా ॥ 3

దక్షిణే శ్రీరూపిణీ చ వామే భూరూపిణీ స్థితా ।
నీలరూపా చ తత్రైవ త్రిరూపా నేత్రషట్కతః ॥ 4

పశ్యన్త్యనన్యమనసా సౌన్దర్యాఖ్యరసాయనమ్ ।
పిబన్త్యప్యన్వహం నాపి నివృత్తా తృష్ణయాఽధునా ॥ 5

శ్రీసున్దర! శ్రీనివాస నాభిస్థశ్చతురాననః ।
తవ పదామ్బుజే రమ్య సౌన్దర్యే లగ్నమానసః ॥ 6

అష్టనేత్ర్యా దివారాత్రం పశ్యన్ సౌన్దర్యమద్భుతమ్ ।
నాలం నేత్రాష్టకమితి బహురూపీ తదాఽభవత్ ॥ 7

కణ్ఠే చ కౌస్తుభే నాభౌ వైకుణ్ఠాదిత్రిధామసు ।
సత్యలోకే చ మేర్వాదౌ సర్వత్ర చతురాననః ॥ 8

తతః పాదాబ్జసౌన్దర్య రసం చామృతనైచ్యదమ్ ।
ప్రీత్యా పాతుమహోరాత్రం ఆసాద్య సుఖభోగినః ॥ 9





# రెండవ అధ్యాయము

## శ్రీ శ్రీనివాసుని దివ్యమంగళ విగ్రహముయొక్క సౌందర్యాదులను వర్ణించుట

దేవశర్మ :-

నీ పాదపద్మములయందలి సౌందర్య మింతకంటెను అత్యద్భుతమై నది. నీవు ప్రేరేపించినచో నాకు తోచినరీతిని స్తుతింతును. 1

శ్రీదేవి నీ వక్షస్థలమునందే యున్నదైనను నీ పాదపద్మముల యందలి యద్భుత సౌందర్యమును గాంచి మోహితురాలాయెను. 2

పాదపద్మసౌందర్యమున కాశ్చర్యమును చెంది తన రెండు నేత్రములతో చూచుట కశక్యమని యెంచి 3

కుడివైపున శ్రీరూపమునను ఎడమభాగమున భూదేవి రూపము నను ఎడమవైపుననే నీలాదేవి రూపమునను మూడు రూపములను ధరించి ఆరునేత్రములతో నవలోకించుచు

సౌందర్య రసామృతమును నిశ్చలచిత్తముతో ప్రతిదినమున పానము చేయుచున్నను ఇప్పటికిని తృప్తిచెందకున్నది. 5

సౌందర్యనిధీ ! శ్రీనివాసా! నీ నాభికమలమునం దుపవిష్టుడైన బ్రహ్మయు నీ పాదారవింద మనోహర సౌందర్యమున సక్తమైన చిత్తము కలవాడయ్యె 6

ఎనిమిది నేత్రములతో నహోరాత్రములద్భుతమగు సౌందర్యమును విలోకించుచు ఎనిమిదినేత్రములును చాలవను తలంపుతో 7

కంఠమున గౌస్తుభమున నాభియందు వైకుంఠమున సత్యలోకము మేరుపర్వతము మొదలగు స్థలములలో ననేక రూపముల ధరించెను. 8

అమృతమును ధిక్కరించు పాదారవిందసౌందర్యమును రాత్రింబవళ్లు పానముచేయు భాగ్యమును పొందియున్న ఆ బ్రహ్మయొక్క ఆశయిప్పటికిని తీరలేదు. ఆహా! మీ పాదసౌందర్య మిట్టిదికదా ! 9

తృష్ణా శాన్తాఽధునా నాపి పాదసౌన్దర్యమీదృశమ్ ।
శయ్యాసనాతపత్రాది రూపీ త్వత్పాదసేవకః ॥ 10

శేషో బహుసహస్రాక్షః సదాన్తఃస్థో వ్యచిన్తయత్ ।
అస్మత్స్వామ్యఙ్ఘ్రిసౌన్దర్యం విచిత్రం సుమనోహరమ్ ॥ 11

అదృష్టశ్రుతపూర్వఞ్చ మహాగాధం విలక్షణమ్ ।
సులక్షణఞ్చ సన్దృశ్యం జగన్మోహనమోహకమ్ ॥ 12

బహూని మమ నేత్రాణి సమీపే సర్వదా హరేః ।
వాసశ్చేశప్రసాదేన త్వేవం భాగ్యమభూన్మమ ॥ 13

ఇతి సమ్భ్రమసంయుక్తః సర్వదాఽతిప్రియో హరేః ।
నేత్రైర్బహుసహస్రైశ్చ లక్ష్మీపతిపదామ్బుజే ॥ 14

అసమం చిత్రసౌన్దర్యం దృష్ట్వా దృష్ట్వా పునః పునః ।
మహానన్దామ్బుధౌ మగ్నః ఏవం మేనే ఫణీ తదా ॥ 15

వసామ్యహం సదైవాత్ర పాదమూలే చ మత్పతేః ।
వైకుణ్ఠం వా న గచ్ఛామి త్యక్త్వా విష్ణుపదామ్బుజమ్ ॥ 16

యస్త్వానన్దో భవేన్నిత్యం పాదసౌన్దర్యదర్శనాత్ ।
వైకుణ్ఠే ఈదృశానన్దః కైవల్యేఽపి న విద్యతే ॥ 17

పాతాళమాత్రం గన్తవ్యం పాదమూలం యతో హరేః ।
న స్థాస్యామి క్షణమపి యత్సౌన్దర్యామృతం వినా ॥ 18

ఇతి నిశ్చిత్య నాగేన్ద్రః పాదసౌన్దర్యమోహితః ।
యత్ర యత్రేన్దిరేశస్య పాదమూలం ప్రవర్తతే ॥ 19

తత్ర తత్ర సదా పాద సౌన్దర్యామృతపాయ్యభూత్ ।
అథాచిన్తయదేవం హి శఙ్కరో లోకశఙ్కరః ॥ 20





పడకగను, ఆసనముగను గొడుగుగ నుపయోగించు రూపముల ధరించియు నీ పాదములనే సేవించుచున్నను ఇప్పటికిని ఆదిశేషునకు తృప్తికలుగకున్నది. 10

శేషుడనేకవేల నేత్రములుకలవాడై నిరంతరమన్తఃపురముననే యున్నను మా స్వామి పాదసౌందర్యమతిహృద్యమైనది, విచిత్రమైనది 11

మున్నెన్నడు చూడనిది, విననిది, అంతులేనిది, అత్యంత విలక్షణమైనది. చక్కని లక్షణములు కలది. తప్పక సేవింపదగినది, జగత్తును మోహింపజేయువాటిని గూడ మోహింపజేయునది. 12

అహర్నిశము స్వామి సన్నిధానముననుండు నాకనేక నేత్రము లమరియున్నవి. భగవదనుగ్రహమున నాతనికి నివాసమైతిని. నాకిట్టియదృష్ట మబ్బినది. 13

అని యిట్టి యుత్సాహభరితుడై, శ్రీమన్నారాయణున కత్యంతప్రీతి పాత్రుడై అనేకవేల నేత్రములతో శ్రీమన్నారాయణ పాదపద్మముల యందు 14

సాటిలేని చిత్రమగు సౌందర్యమును మాటి మాటికి చూచి చూచి మహాసంతోష సాగరమున మునింగి 15

నేను నా ప్రభుని పాదములవద్ద నెల్లపుడు నిట్లేయుందును. వాటినివీడి వైకుంఠమున నితరానందానుభవమునకైనను చనజాలను. 16

నిత్యము పాదారవింద సౌందర్య సందర్శనమువలన కలుగు నానందము కైవల్యమునగాని, వైకుంఠమునకాని కనజాలను. 17

శ్రీమన్నారాయణుని పాదములుంచు స్థానమగు పాతాళము వరలకైన నేగుదునే కాని క్షణమైన నాతని సౌందర్యామృతము లేక నిలువజాలను. 18

అని నిశ్చయించుకొని యాదిశేషుడు పాదసౌందర్య మోహితుడై శ్రీమన్నారాయణుని పాదములుండు స్థలములందంతటను 19

పాదసౌందర్యమును పానముచేయుచుండును. లోకమునకు సుఖమునొసంగు శంకరుడును 20

“శేషస్య కిమహోభాగ్యం శేషాగేశప్రసాదజమ్ ।
బహునేత్రాణి తత్పాద సౌన్దర్యామృతసేవనమ్ ॥ 21

ఏతద్ద్వయం దుర్లభం మే త్రినేత్రత్వాదహో! బత!
భావిజన్మని శేషత్వ ప్రాప్త్యర్థం వా మహత్తపః ॥ 22

కరోమీత్యతివైరాగ్యాత్ శమ్భుః కైలాసగోఽభవత్ ।
శ్రీవేఙ్కటేశేన్దిరేశ! జిష్ణుస్తవ ముఖామ్బుజాత్ ॥ 23

జాతః సహస్రనయనోఽప్యేవం తత్ర పదామ్బుజే ।
అదృశ్యాశ్చర్యసౌన్దర్యం సమ్పశ్యన్నప్యహర్నిశమ్ ॥ 24

ఇత్యచిన్తయదత్యన్తం పాదసౌన్దర్యమోహితః ।
అమృతస్య పురా పానే మే నాభూదీదృశం సుఖమ్ ॥ 25

సౌన్దర్యమతిసామీప్య దోషాత్ సమ్యక్ న దృశ్యతే ।
ఇతోఽప్యతిశయానన్దః కిఞ్చిద్వ్యవహితే భవేత్ ॥ 26

అతః స్వర్గస్థోఽనిమేషో యావన్నేత్రైరహర్నిశమ్ ।
వీక్ష్యే యావదలంబుద్ధి స్తతో మత్స్థానమావ్రజే ॥ 27

ఇతి స్వర్గగతస్యాపి యావన్నేత్రైః శ్రియఃపతే! ।
త్వత్తేజఃపుఞ్జపాదాబ్జ సౌన్దర్యామృతపాయినః ॥ 28

తృష్ణా శాన్తాఽధునా నాపి తస్మాత్ స్వర్గే స్థిరా స్థితిః ।
శ్రీశ! తే పాదసౌన్దర్యం లేఖానాం మహతామపి ॥ 29

యద్యేవం దుర్లభమభూత్ ఇతరేషాన్తు కా కథా ।
విష్ణో! తే పాదరేఖాణాం మాహాత్మ్యం లోకపావనమ్ ॥ 30





శేషాచలాధీశుని యనుగ్రహమువలన సిద్ధించినట్టి శ్రీమన్నారాయణుని పాదారవింద సౌందర్య మనెడమృతమును సేవించు భాగ్యమును, చాల నేత్రములు కలిగియుండుట బడసిన శేషుడెంతటి యదృష్టవంతుడోకదా యని యాలోచించు చుండును. 21

చాల నేత్రములు కలిగియుండుట శ్రీమన్నారాయణ పాదారవింద సౌందర్యామృత పానమును చేయుట నేను ముక్కంటినగుటచే నాకు దుర్లభములుకదా! రాబోవు జన్మములో నాదిశేషుడనగుటకు గొప్ప తపము 22

నాచరింతు”నని అతివైరాగ్యముతో నీశ్వరుడు కైలాసపర్వత వాసియ్యెను. శ్రీవేంకటాచలపతే! శ్రీనివాసా! నీ వదన కమలమునుండి పుట్టిన 23

వేయికనులుగల దేవేంద్రుడును నీ పాదారవిందములయందలి యద్భుతమును, అందరకు నగోచరమగు సౌందర్యమును రాత్రింబవళ్ళు సేవించుచు 24

పాదసౌందర్యమున మిక్కిలి మోహమును చెందినవాడై “పూర్వమమృతమును త్రావినను నాకిట్టి సుఖము కలుగలేదు. 25

సౌందర్యమనునది మిక్కిలి దగ్గరించుట యను దోషముచే కానరానిది. కొంచెము దూరమునుండి గాంచిననే యింతకంటె నధికమగు నానందము కలుగగలదు. 26

స్వర్గముననుండియే ఱెప్పపాటు లేక వేయి నేత్రములతో రేయింబ వళ్లు సేవించి తృప్తినందినంతనే నా స్థలమునకేగుదు”నని చింతించి 27

స్వర్గమున కేగి తన వేయి నేత్రములతో నీ తేజోరాశిచే రాజిల్లు పాదారవింద సౌందర్యామృతమును పానమొనరించుచున్నను 28

ఇంతదనుక తృప్తిని చెందకుండుటంజేసి స్వర్గమున స్థిర నివాసమును కల్పించుకొని యుండెను. శ్రియఃపతే! నీ పాద సౌందర్యము గొప్ప దేవతలకును 29

ఇట్లు పొందశక్యముకాకుండనుండనిక ఇతరుల సంగతి చెప్పవలసినదేమున్నది? శ్రీమన్నారాయణా! నీ పాదరేఖల జగత్తును పవిత్రమొనరించు మాహాత్మ్యమును గూర్చి 30

విజ్ఞాపనం కరిష్యామి త్వపరాధం క్షమస్వ మే ।
పాదమాహాత్మ్యశ్రోతౄణాం భక్తానాం భక్తవత్సల! ॥ 31

మహాజ్ఞానతమో భిత్త్వా కృత్వా జ్ఞానప్రకాశనమ్ ।
త్వన్మార్గదర్శనార్థాయ చక్రరేఖాం పదేఽధరః ॥ 32

పాదమాహాత్మ్యమన్తౄణాం సాఙ్గవేదచతుష్టయమ్ ।
ఇతిహాసపురాణాని మన్త్రోపనిషదాత్మికాః ॥ 33

సర్వవిద్యా దదానీతి దరరేఖాం పదేఽధరః ।
పాదమాహాత్మ్యధ్యాతౄణాం ఉపద్రవకరాన్ ఖలాన్ ॥ 34

దైత్యరక్షఃపిశాచాదీన్ కూష్మాణ్డబ్రహ్మరాక్షసాన్ ।
సఞ్చూర్ణయామీతి హరే గదారేఖాం పదేఽధరః ॥ 35

పాదమాహాత్మ్యవక్తౄణాం ఉత్తమే మన్దిరే సదా ।
పద్మయా భార్యయా సాకం పద్మజేన సుతేన చ ॥ 36

కుటుమ్బీ పద్మనాభోఽహం వసామీత్యేవ సూచయన్ ।
పద్మరేఖాం పాదపద్మే పద్మేశ! త్వం ధరన్నసి ॥ 37

విరజా మానససరో ధనుష్కోటిర్మహాగహా ।
గఙ్గాదిసర్వతీర్థాని త్వత్పాదాబ్జే వసన్తి హి ॥ 38

సహస్రపత్రపూర్వాణి జాయన్తే తేషు నిత్యశః ।
ఇతి సూచయితుం పాదే పద్మరేఖాం ధరన్నసి ॥ 39

పద్మా హృత్పద్మసంస్థాఽపి పాదపద్మస్య మూలగా ।
పశ్యన్తీ నేత్రపద్మాభ్యాం తత్సౌన్దర్యమలౌకికమ్ ॥ 40

ధ్యాయన్తీ చ స్వహృత్పద్మే తన్మాహాత్మ్యం శ్రుతీరితమ్ ।
భజన్తీ కరపద్మాభ్యాం అజ్కేఽర్చనకరీ సదా ॥ 41





విన్నవింతును. నా యపరాధమును మన్నింపుము. భక్తవత్సలా! నీపాద మాహాత్మ్యమును వినునట్టి భక్తులకు 31

గొప్ప అజ్ఞానమనెడి యంధకారమును భేదించి జ్ఞానమనెడు వెలుగును ప్రసాదించి నిన్నుజేరు మార్గమును చూపుటకై చక్రమను చిహ్నమును పాదమున ధరించితివి. 32

పాదమాహాత్మ్యమును మననము చేయువారికి అంగములతో గూడ నాల్గువేదములను, రామాయణ భారతాది ఇతిహాసములను, అష్టాదశపురాణములను, మంత్రోపనిషత్ రూపములగు 33

సకలవిద్యల నొసంగుదునని శంఖచిహ్నమును పాదమునందు ధరించితివి. నా పాదమాహాత్మ్యమును ధ్యానించువారి కాపదలను కలిగించు దుర్మార్గులను 34

రాక్షసులను, పిశాచములను, పిశాచశేషములను, బ్రహ్మరాక్షసు లను నశింపచేతు"నని పాదమున గదాచిహ్నమును ధరించితివి. 35

నా పాదమాహాత్మ్యమును స్తుతించువారి మందిరశ్రేష్ఠమున శ్రీదేవితోను, పుత్రుడగు బ్రహ్మతోను, 36

సకుటుంబముగ నేను నివసింతునని తెలుపుటకై పాదపద్మమున పద్మరేఖను ధరించుచున్నావు. 37

విరజానది, మానససరోవరము, సకలపాప విధ్వంసకారియగు ధనుష్కోటియు గంగాది సర్వతీర్థములును నీ పాదపద్మముల యందు నివసించుచున్నవి. 38

ఆ సరోవరములలో సహస్ర కమలాదులు ప్రతిదినము వికసించు చున్నవని తెలుపుటకై పాదమున పద్మరేఖను ధరించితివి. 39

శ్రీదేవి వక్షస్థలమున నున్నదైనను పాదపద్మములయందలి విలక్షణమగు సౌందర్యమును పద్మములవంటి నేత్రములతో విలోకించుచు. 40

వేదములలో చెప్పబడిన పాదపద్మమాహాత్మ్యమును తన హృదయ కమలమున ధ్యానించుచు, పద్మములవంటి చేతులతోపూజించుచు తన వడియందుంచుకొని సదా పూజించునదై యున్నది 41

ఇతి సూచయితుం పాదే పద్మరేఖాం ధరన్నసి ।
పాదపఙ్కజమాహాత్మ్యం లిఖిత్వైవ స్వహస్తతః ॥ 42

దాతౄణాం వైష్ణవాగ్రేభ్యో మహోఘౌఘవిభేదనమ్ ।
కరోమీతి జ్ఞాపనాయ వజ్రరేఖాం పదేఽధరః ॥ 43

మాహాత్మ్యస్యార్చకానాన్తు గజాన్ కామాదిసంజ్ఞితాన్ ।
అదమ్యాన్ దమయానీతి హ్యఙ్కుశాభ్యాం పదేఽధరః ॥ 44

శ్రుత్వాఽఽదరేణ సన్తుష్టాన్ భక్తాన్ ధ్వజవదుచ్ఛ్రితాన్।
కరోమీతి జ్ఞాపనాయ ధ్వజరేఖాం పదేఽధరః ॥ 45

అబగ్న్యనిలఖాహంకృ న్మహత్తత్త్వగుణత్రయైః ।
క్రమాద్దశగుణైరణ్డం ఆవృతం పరమాద్భుతమ్ ॥ 46

యన్నఖాగ్రాద్వినిర్భిన్నం తత్పాదం కో ను వర్ణయేత్ ।
శేషో మహత్తపస్తప్త్వా త్వామారాధ్య జగత్పతిమ్ ॥ 47

త్వత్ప్రసాదాన్మహద్భాగ్యం యత ఆప సుదుర్లభమ్ ।
శయ్యాఽఽసనం పాదుకే తత్ ఆతపత్రమభూత్తవ ॥ 48

తత్సుఖం తు రమా దృష్ట్వా మేనే శేషైకభాజనమ్ ।
అహమేవానుభోక్ష్యామి మత్పతేరఙ్గసఙ్గజమ్ ॥ 49

ఆతపత్రేణ యత్ప్రాప్తం పాదుకాభ్యాఞ్చ యత్సుఖమ్ ।
సర్వభాగ్యం మమైవ స్యాత్ ఇతి వక్షఃస్థితాఽపి సా॥ 50

వైకుణ్ఠాదిషు లోకేషు చతుర్దశసు వై తదా ।
బ్రహ్మాణ్డాన్తర్బహిశ్చాపి సర్వహృత్కమలేష్వపి ॥ 51





అని సూచించుటకు పాదమున పద్మరేఖను ధరించుచున్నావు. పాదపద్మముల మాహాత్మ్యమును తమ చేతితో వ్రాసి 42

వైష్ణవోత్తముల కొసంగినవారి ఘోరపాపములను నశింప జేయుదునని తెలుపుటకు వజ్రరేఖను పాదమున ధరించితివి. 43

మాహాత్మ్యమును పూజించువారియొక్క లొంగని కామక్రోధ మోహాది మత్తగజముల నణంచెదనని అంకుశరేఖను పాదమునందు ధరించితివి. 44

పాదపద్మమాహాత్మ్యము నాదరముతో విని సంతసించు భక్తులను పతాకమువలె నుత్కృష్టస్థానీయుల గావింతున'ని తెలుపుటకై పతాకరేఖను పాదమున ధరించితివి. 45

నీరు, అగ్ని, వాయువు, ఆకాశము, అహంకారము, మహత్తత్వము, అనుతత్వముల చేతను సత్వరజస్తమస్సులను మూడు గుణముల చేతను వరుసగ నొకదానికంటె నొకటి పదిరెట్లొనరించియుండునట్లు మిక్కిలి ఆశ్చర్యముగ 46

నెవ్వని కాలిగోటినుండి యుద్భవించెనో నట్టి పాదారవిందము నెవడు వర్ణింపగలడు. శేషుడు గొప్ప తపము నాచరించి జగత్ప్రభు వగు నిన్ను పూజించి 47

నీ అనుగ్రహమున పొందశక్యముగాని మహాభాగ్యమును పొంది నీకు పాన్పుగను, పాదుకలుగను, గొడుగుగను నమరియుండెను. 48

దానినిగాంచి శ్రీదేవి "నాభర్తయొక్క అవయవసంపర్కమువలన కలిగిన సుఖము శేషున కొక్కనికే నేలచెందవలయును. నేనే దాని ననుభవించెదన'ని 49

గొడుగుతో పొందవలసినదానిని పాదుకలతో పొందదగినదానిని అన్నివిధముల భాగ్యము నాకే లభింపవలె"నని వక్షస్థలమున నివసించినదైనను 50

వైకుంఠాది పదునాల్గులోకములలోను బ్రహ్మాండమునకు లోపల బయటను అందరి మనఃకమలములయందును 51

మద్ధృత్పద్మే యదా యత్ర వర్తతే తత్ర తత్ర హి ।
క్రీడావనమభూన్మన్ద వాయుగన్ధాదిరఞ్జితమ్ ॥ 52

మల్లికాకేతకీజాతి చమ్పకైః కుసుమాన్వితైః ।
ఖర్జూరపనసద్రాక్షా కదలీనారికేలకైః ॥ 53

బదరీమాతులుఙ్గైశ్చ కపిత్థైశ్చూతదాడిమైః ।
జమ్బూజమ్బీరక్రముక ప్రముఖైః ఫలనాయకైః ॥ 54

పారిజాతైః కల్పవృక్షైః నిత్యన్తు ఫలసాన్ద్రకైః ।
శ్రీచన్దనేక్షుమన్దారైః సఙ్కులం మధుకాదిభిః ॥ 55

తస్మిన్ సరః స్వచ్ఛనీరం స్వర్ణసోపానమణ్డితమ్ ।
నవరత్నాభకమలైః సువర్ణాభకుశేశయైః ॥ 56

పీతవర్ణైరుత్పలైశ్చ రక్తనీలోత్పలాన్వితమ్ ।
మత్స్యకచ్ఛపహంసాఢ్యం మత్తషట్పదనాదితమ్ ॥ 57

తత్ర రత్నమయం క్రీడా మణ్డపం చాభవద్రమా ।
దివ్యం రత్నమయం తేజః పుఞ్జపీఠమభూన్ముదా ॥ 58

తత్ర త్వామర్చయన్త్యమ్బా షోడశాద్యుపచారకైః ।
పాయసాన్నవ్యఞ్జనాది పఞ్చభక్ష్యామృతాని చ ॥ 59

నూతనాని పవిత్రాణి నానారుచిఫలాని చ ।
ఆర్ద్రకాదీని మూలాని స్వాదూని స్వర్ణపాత్రకే ॥ 60

నిత్యతృప్త్యైయార్పయన్తీ పూర్ణకామాయ చాదరాత్ ।
నిరఙ్కుసర్వసారాయ సర్వసారాత్మికా స్వయమ్ ॥ 61





నా హృదయకమలమునందుండునట్లే వసించుచున్నాడు. అట్లుగాక నేనే యాతనికి మందమైన సుగంధముచే నలంకృతమైన వాయుభరితమైన క్రీడావన మయ్యెదను. 52

మల్లె, మొగలి, సంపంగి, జాజి మొదలగు పుష్పములచే కూడినదియు ఖర్జూరము, పనస, ద్రాక్ష, అరటి, కొబ్బరి 53

రేగి, మాదీఫలము వెలగ, మామిడి, దానిమ్మ, నేరేడు, నిమ్మ, పోక మొదలగు మంచి ఉత్తమ ఫలవృక్షములతోను 54

పారిజాతములతోను, సదా ఫలభరితకల్పవృక్షములతోను, శ్రీచందన, చెరకు, మందారవృక్షములతోను తుమ్మెదలతో నిండినదియునై యొప్పుచుండును. 55

ఆ క్రీడావనమున నిర్మలోదకము కలిగి బంగరు మెట్లతో నలంకరింపబడి నవరత్నముల వంటి కాంతిగల పద్మములతోను బంగరు కాంతివంటి కాంతిగల తామరపద్మములతోను 56

పచ్చని రంగుగల కలువలతోను, ఎర్రని నల్లని కలువలతోను కూడినదై చేపలు, తాబేళ్లు, హంసలచే నుత్కృష్టమైనదై. మదించిన తుమ్మెద ఝంకారములచే నింపైనదైయున్న సరోవరమాయెను. 57

అందు రత్నములచే జటితమగు క్రీడామంటపమాయెను. లక్ష్మి స్వయముగా దివ్యరత్నములచే నిండి కాంతిసముదాయముచే నొప్పుపీఠమాయెను. 58

అచ్చట లక్ష్మి షోడశోపచారములచే నిన్ను పూజించుచున్నది. క్షీరాన్నము, పిండి వంటలు, ఖాద్య, చోష్య, లేహ్య, పేయ, పానీయములను అమృతమువంటి రుచులతోను. 59

క్రొత్తవై పవిత్రమై అనేక రుచులుగల ఫలములను అల్లము మొదలగు దుంపజాతులను, రుచికరపదార్థములను బంగరు పాత్రమున నుంచి 60

నిత్యము తృప్తితో నుండునట్టియు, సమస్తకోరికలను సిద్ధింప జేసికొనినట్టియు, కళంకరహితమగు సమస్త పదార్థసాదర స్వరూపుడైన శ్రియఃపతికి సకల సారస్వరూపిణియగు లక్ష్మీదేవి స్వయముగ సమర్పించి యర్చించెను. 61

అథాஉత్మానం కల్పయన్తీ దోలామఞ్చం మనోహరమ్।
సువర్ణశృఙ్ఖలాలమ్బం సువిశాలం సులక్షణమ్ ॥ 62

ప్రవాలపాదసంయుక్తం సువజ్రఫలకైర్యుతమ్ ।
ఓతం ప్రోతం స్వర్ణపట్టైః మాణిక్యస్తబకైర్వృతమ్ ॥ 63

జామ్బూనదవితానాఢ్యం ముక్తాస్తబకరఞ్జితమ్ ।
భూరూపాஉభూత్ స్వయం శయ్యా శ్రీరూపా సోపబర్హణమ్॥ 64

నీలాஉ భూత్పాదసేవార్థం తామ్బూలం భోగసాధనమ్।
సువర్ణదణ్డవ్యజనం విద్యుదాభసుచామరే ॥ 65

వైదూర్యస్తబకచ్ఛత్రం పాదుకే రత్నపీఠకే ।
సర్వరాజోపచారౌఘా రాజచిహ్నాని యాని చ ॥ 66

సర్వాణ్యభూద్రమాదేవీ దేవాయానన్తతేజసే ।
భోగ్యవస్తుస్వరూపేణ తవ సేవాభిలాషిణీ॥ 67

మహానన్దామ్బుధౌ మగ్నా రమతే సా రమా త్వయా ।
రమసే రమయైవ త్వం వైకుణ్ఠాదిషు ధామసు ॥ 68

ప్రత్యేకావరణైః స్వస్వ మూర్తిభిః బ్రహ్మపూర్వకైః ।
త్రిదశైః దశదిక్పాలైః సేవితః పరమాసనే ॥ 69

శ్రీనివాస! రమానాథ! త్వన్నాభ్యబ్జే చతుర్ముఖమ్ ।
గిరీశమన్తఃకరణే హ్యఙ్గేష్విన్ద్రాదిదేవతాః ॥ 70

ఋష్యాదీంశ్చ యథావత్త్వం సర్వజీవాంశ్చతుర్విధాన్।
సృష్ట్వా తేష్వన్తరావిశ్య బహిః స్థిత్వాஉసి పాలకః ॥ 71





తనను సుందరమును బంగారు గొలుసులచే వ్రేలాడునదియు, విశాలమైనదియు, మంచి లక్షణములు కలదియు 62

పగడములతో నిర్మింపబడిన కోళ్లుకలదియు, మంచి వజ్రముల పలకలు కలదియు,బంగారు పట్టెలచే పడుగుపేకగా నమర్చబడినదియు, మాణిక్యగుచ్ఛములచే నొప్పునదియు 63

బంగారు చాందినీచే విరాజిల్లునదియు, ముత్యముల గుత్తులచే ప్రకాశించునదియునగు, నూయలగా తానే భూదేవియై యమ రెను. శ్రీదేవి స్వయముగా దిండుతో కూడిన పరుపుపక్కఆయెను. 64

లక్ష్మి, నీలారూపముతో పాదసంవాహనమునకైయును, భోగమున కుపయోగపు తాంబూలముగాను, బంగారు దండముకల విసనికర్రగాను మెరపువంటి కాంతిగల చక్కని చామరములుగాను, 65

వైదూర్య మణిగుత్తులుగల గొడుగుగాను రత్నపీఠముననుంచు పాదుకలు గను, రాజోపచారములు కుపరించు పెక్కు రాజచిహ్నాములుగాను 66

అపరిమిత తేజస్సుగల భగవంతునకు సమస్త పరికరములుగా నాయెను. ప్రీతి పాత్రమగు సామగ్రిగా నమరి శ్రీదేవి నీ సేవల నభిలషించునదై 67

మహదానందసాగరనిమగ్నమై నీతో క్రీడించుచున్నది. వైకుంఠాది స్థలములలో 68

ప్రత్యేకములగు ఆవరణములతో నీకు శరీరమువలె బ్రహ్మ మున్నగు దేవతలతోను పదిమంది దిక్పాలురతోను నుత్కృష్టమగు నాసనమున సేవింపబడుచు శ్రీదేవితో క్రీడించుచున్నావు. 69

శ్రీనివాసా! శ్రియఃపతే! నీ నాభికమలమున బ్రహ్మను, హృదయమున నీశ్వరుని, ఇతరావయవములయం దింద్రాది దేవతలను 70

ఋష్యాదులను, స్వేదజ, అండజ, ఉద్భిజ్జ, జరాయుజములనెడు (చెమటవలన పుట్టినవి, గ్రుడ్డునుండి పుట్టినవి, నేలను పెల్లగించు కొని పుట్టినవి, మావినుండి పుట్టినవి) నాల్గువిధముల ప్రాణులను సృజించి లోపల బయట వ్యాపించి 71

**అత్యన్తభిన్నాస్తే సర్వే పృథగ్జీవా జడాత్మకాః ।**
**పారతన్త్ర్యాదిదోషోజ్ఝః స్వాతన్త్ర్యాదిగుణోర్జితః ॥ 72**

**నిరపేక్షో నిత్యతృప్తః పూర్ణకామస్త్వమార్ద్రహృత్ ।**
**సత్యకృత్ సత్యసఙ్కల్పో మాబ్రహ్మేశేన్ద్రవన్దితః ॥ 73**

**సర్వేషాం ప్రేరకస్త్వం హి ముక్తాముక్తనియామకః ।**
**అఘట్యఘటనే శక్తో హ్యగణ్యగుణమణ్డితః ॥ 74**

**అచిన్త్యాశ్చర్యచర్యస్త్వం బ్రహ్మాణ్డాన్తర్బహిస్థితః ।**
**అణోరణీయాన్ మహతో మహీయాన్ సర్వగస్సమః॥ 75**

**సర్వాధారః సర్వసాక్షీ సర్వాపేక్ష్యోఽతిసున్దరః ।**
**సర్వోత్తమశ్చ సర్వజ్ఞః సర్వస్వామీ చ సర్వదః ॥ 76**

**సర్వశక్తోఽజ్ఞేయచర్యో వ్యక్తోఽవ్యక్తః సనాతనః ।**
**శేషోఽశేషశ్చ నిర్లిప్తో బ్రహ్మణ్యః శాశ్వతః శుభః ॥ 77**

**చతుర్వర్ణై స్సదా హీనః చతుర్ధర్మప్రదర్శకః ।**
**చతుఃపుమర్థదాతా చ చతుర్మోక్షప్రదః శ్రుతః ॥ 78**

**అధోక్షజోఽప్రాకృతస్త్వం అనన్తమహిమా తవ ।**
**మూలరూపీ హ్యనన్తస్త్వం అవతారాస్తథాశ్రుతా ॥ 79**





సంరక్షకుడవై వెలయుచున్నావు. జడస్వరూపులగు జీవులంద రును నీకు మిక్కిలి వేరుగానుందురు, నీవు పరాధీనతాది దోషములు లేక స్వాతంత్ర్యము మున్నగు గుణములచే ప్రకాశించుచు. 72

దేనియందు, ఎవరివలన నేకోరికయులేక నిత్యతృప్తుడవై, అవాప్త సమస్తకాముడవై దయాంతరంగహృదయుడవై సత్యస్వరూపుడవై సత్యసంకల్పుడవై లక్ష్మి బ్రహ్మ రుద్ర ఇంద్రులచే సేవింపబడుచు 73

అందరను ప్రేరేపించువాడవై ముక్తులకును బద్ధులకును నియామకుడై, దుష్కరములను కూడ సుకరమొనర్చు శక్తికల వాడవై, అసంఖ్యాకకల్యాణగుణ నిధివై. 74

ఊహకందని ఆశ్చర్యచరిత్రలు కలవాడవై బ్రహ్మాండమునకు లోపల బయట వ్యాపించి యున్నవాడవై అణువుకంటె సూక్ష్మాణువును, గొప్పదానికంటె గొప్పగ నున్నవాడవై అంతటను వ్యాపించి యుండి. యన్నిటియందు సమానభావము కలవాడవై75

అందర కాధారభూతుడవై సకలసాక్షివై అందరచే కోరబడువాడవై, మిక్కిలి సౌందర్యము కలవాడవై, అందరికంటె నుత్తముడవై, సకలము నెఱింగినవాడవై సర్వనియామకుడవై, 76

సకలపురుషార్థముల నొసంగువాడవై, సర్వశక్తిసంపన్నుడవై, ఎవరిచే నెఱుంగనశక్యుడవై, భక్తులకు ప్రకాశించువాడవై, అభక్తుల గోచరుడవై, అనాదిపురుషుడవై, ఒకడవై, సమస్తమునై, దనిచేనంటబడని వాడవై నిత్యుడవై, శుభప్రదుడవై, బ్రహ్మజ్ఞులపట్ల ప్రీతికలవాడవై, 77

నాలుగు వర్ణములకు చెందనివాడవై, ధర్మార్థకామమోక్షముల నెఱింగించువాడవై. ధర్మార్థకామమోక్షప్రదుడవై, సారూప్య, సాలోక్య, సామీప్య సాయుజ్యము లనబడు నాలుగు విధములైన మోక్షముల నొసంగువాడవై. 78

జితేంద్రియుడవై, దివ్యమంగళవిగ్రహుడవై, అనంతమహిమలు కలవాడవై మూలకారణుడవై, అనంతుడవై, అసంఖ్యాకావతారుడవై, 79

నామధేయాన్యనన్తాని జ్ఞానానన్దాదయో గుణాః ।
అనన్తవేదవేద్యస్త్వైః అవేద్యోఽనన్తసౌఖ్యదః ॥ 80

అహో భాగ్యమహోభాగ్యం రమేశ! త్వత్పదామ్బుజే ।
నివిష్టమనసాం సౌఖ్యం ఇహాముత్రాభివర్ధతే ॥ 81

తవ ప్రసాదలేశస్య లేశలేశాతిలేశతః ।
లవమాత్రం యైస్సులబ్ధం తైరలబ్ధం న కిఞ్చన ॥ 82

చరిత్రాణ్యతిచిత్రాణి మహాన్తి చ బహూన్యపి ।
తవ నానావతారేషు దర్శయస్యనువర్తినామ్ ॥ 83

కీటోఽపి త్వద్దయాలేశాత్ సామ్రాజ్యమనుభుక్తవాన్ ।
త్వత్పాదపద్మసంపర్క లేశలేశాతిలేశతః ॥ 84

దృష్టదివ్యాఙ్గనోఽభూద్ధి మనుష్యాణాన్తు కిం బ్రువే ।
అత ఏవార్జునే సూతో బలేశ్చ ద్వారపో హ్యభూః ॥ 85

ఇన్ద్రే త్వం దయయాఽత్యన్తం బలిం యాచితవానసి ।
గజేన్ద్రరక్షణే దూతాన్ ద్వారపాన్ వాప్యనాదిశన్ ॥ 86

అన్వధావః స్వయం శీఘ్రం క్షుద్రనక్రోన్ముముక్షయా ।
"వైకుణ్ఠం వా పరిత్యక్ష్యే న భక్తాంస్త్యక్తుముత్సహే ॥ 87

అతిప్రియా హి మే భక్తాః ఇతి సఙ్కల్పవానసి ।
కామధేనుః కల్పవృక్షః చిన్తామణిరితి త్రయమ్ ॥ 88

వేఙ్కటేశ! త్వ మేవాసి శేషాగే సర్వదానతః ।
దదాతి కామానన్నాదీన్ మణిర్ధేనుశ్చ పాదపః ॥ 89





అనేక నామములు కలవాడవై, అసంఖ్యాకజ్ఞానానందాది గుణములు కలవాడవై, అనంతవేదములచే నెఱుంగదగినవాడవై, వేదములకును నందరానివాడవై, అసంఖ్యాక సుఖముల నొసంగువాడవై వెలయుచున్న 80

ఓ శ్రియఃపతీ! నీ పాదారవిందలగ్నచిత్తుల కిహలోకపరలోకముల యందు సౌఖ్యమభివృద్ధి చెందునుకదా! వారికెంత యదృష్టము వారికెంతయదృష్టము. వారిదెంత భాగ్యము. 81

నీ యనుగ్రహము నణుమాత్రములో రవంతలో రవంతయైనను లభించువారికి పొందని దేదియు నుండదుకాదా! 82

చరిత్ర లతిచిత్రములు, అవి చాలా గొప్పవి. అనంతములు, నీ భక్తులకు వాటి ననేకావతారములలో చూపుచున్నావు. 83

చిన్న పురుగైనను నీ యనుగ్రహలేశమున సామ్రాజ్యపదవి నను భవించెను. నీ పాదపద్మములయందలి సంస్పర్శలేశాతి లేశముచే 84

శీలము చెడిన యువతియు దేవాంగనయైనదికదా ! ఇక మనుష్యులమాట చెప్పనేల? కావుననే యర్జునునకు సారథిగాను, బలికి ద్వారపాలకుడుగాను నయితివి 85

ఇంద్రునియందలి మిక్కుటమగు దయచే బలిచక్రవర్తిని యాచించితివి. గజేంద్రుని క్షుద్రమగు మొసలినుండి విడిపించు కోరికతో దూతలనుగాని ద్వారపాలకులనుగాని ఆజ్ఞాపింపక 86

స్వయముగా నీవే పరువెత్తి వెళ్లితివి. "వైకుంఠమునైన విడతును గాని భక్తులను విడవజాలను. 87

భక్తులు నా కత్యంత ప్రియులను సంకల్పమును పూనియుంటివి కదా! కామధేనువు కల్పవృక్షము చింతామణి యను మూడును 88

శేషాచలముననుండి యన్నియు నొసంగువాడ వగుటచే నీవే యగుచున్నావు, చింతామణి కామధేనువు కల్పవృక్షములు మూడును కోరికలను. అన్నాదుల నొసంగుచున్నవేగాని 89

న చాపవర్గం స్వర్గం వా తేషాం శక్తిశ్చ తాదృశీ ।
యది త్వం సుప్రసన్నోஉసి సర్వార్థాన్ సమ్ప్రదాస్యసి ॥ 90

జాత్యన్ధానాఞ్చ చక్షూంషి దాసి త్వన్మూర్తిదర్శనాత్ ।
శ్రోత్రాణి బధిరాణాఞ్చ త్వత్కథాశ్రవణాత్తథా ॥ 91

అనేదమూకం వాచాలం కరోష్యధ్యయనాన్వితమ్ ।
మన్దబుద్ధిం ప్రాజ్ఞతమం సాఙ్ఖ్యయోగసమాధిగమ్ ॥ 92

అకరఞ్చ కరౌ దత్వా కరోషి తవ పూజకమ్ ।
అపదఞ్చకపదౌ దత్వా త్వత్తీర్థక్షేత్రగామినమ్ ॥ 93

యద్యద్దుఃఖం భవేద్భక్తే తత్త త్సద్యో హరిష్యసి ।
కుబ్జత్వకుష్ఠితానానా రోగానప్యాభిచారికాన్ ॥ 94

హృత్వా దదాస్యఙ్గదార్ఢ్యం సౌన్దర్యఞ్చ దయోదధే ।
శ్రీనివాస బహూక్త్యా కిం భక్తసర్వార్తినాశనే ॥ 95

సర్వార్థపూరణే చాపి త్వత్సమోஉఖ్దే న కుత్రచిత్ ।
ప్రసన్నో నీలమేఘస్త్వం శ్రీభూవిద్యుత్సమన్వితః ॥ 96

హృద్వ్యోమగసీతాపఘ్నో భక్తసర్వేష్టవార్షుకః ।
అభీష్టాష్టమవారాశౌ నిమజ్జ్యోన్మజ్జనం నిజమ్ ॥ 97

ఆనన్దాష్టమసుద్వీపే సంస్థాపయసి చాదరాత్ ।
సర్వసౌఖ్యం దదాస్యత్ర స్వర్ముక్తానన్దవృద్ధిదః ॥ 98

ఇతి శ్రీమదాదిత్యపురాణే శ్రీ వేఙ్కటాచలమాహాత్మ్యే
భగవద్గుణకథాను వర్ణనం నామ ద్వితీయోஉధ్యాయః.





ఆ మూడును మోక్షమునుకాని స్వర్గమునుకాని నొసంగజాలవు. వాని శక్తి యంతమాత్రమే. నీ వనుగ్రహించిన సకల కోరికల నొసంగజాలుదువు. 90

నీ విగ్రహమును సేవించినంతనే పుట్టుగ్రుడ్డివారికిని నేత్రముల నొసంగుచున్నావు. చెవిటివారికి నీ కథను వినినంతనే వినునట్టి శక్తిని కలుగజేయుచున్నావు. 91

(చెవిటి మూగవానిని) ఎక్కువగా మాటలాడువానినిగను. శాస్త్రాధ్యయనునిగను. జడుని జ్ఞానయోగసమాధినిష్ఠుడగు పండితునిగా నొనర్చుచున్నావు, 92

చేతులులేనివానికి చేతులనొసంగి నిన్నుపూజించువానినిగా చేయుచున్నావు. కాలులేని వానికి పాదములనొసంగి నీ పుణ్యక్షేత్రమున కేగువానినిగా చేయుచున్నావు93

నీ భక్తులకు కలుగు దుఃఖములను వెంటనే పోగొట్టుచున్నావు. గూనితనము కుష్ఠరోగము మొదలగు అనేక రోగములను చేతబల్లను 94

పోగొట్టి అవయవములయందు దృఢత్వమును సౌందర్యము నొసంగుచున్నావు కరుణానిధీ! శ్రీనివాసా! పెక్కుమాటలేల? భక్తుల యాపదల నన్నిటిని పారద్రోలుట యందును 95

వారి యభీష్టములను సిద్ధింపజేయుటలోను నీకు సాటియగు స్వామి బ్రహ్మాండమున నెచ్చటన కానరాదు. నీవు మందస్మిత వదనారవిందుడవు. కారుమేఘమువలె నల్లని రంగు కలవాడవు. శ్రీదేవి భూదేవి అనెడు మెరపుతీగెలతో కూడినవాడవు. 96

మనస్సనెడు ఆకాశమున నున్నవాడవు. ఆధ్యాత్మిక, ఆధిభౌతిక, ఆది దైవికములనెడు మూడు తాపములను పోగొట్టువాడవు. భక్తులకై సమస్త వాంఛితములకును వర్షకాలపు మేఘమైనవాడవు. భక్తుల కత్యంత ప్రియమైన ఎనిమిదవ సముద్రమోయనదగు నీ యనుభవమునందు మునుగుచు తేలుచునుండు నీ భక్తుని 97

ఆనంద ప్రచురమను ఎనిమిదవ దనదగు విలక్షణద్వీపమున ప్రేమతో నుంచెదవు. ఇచ్చట నుండగనే సకల సౌఖ్యములను ప్రసాదింతువు, నీవు స్వర్గలోక వైకుంఠలోకమును వృద్ధి పొందించువాడవై సకల సౌఖ్యముల నొసంగుదువు98

ఇది శ్రీమదాదిత్యపురాణమున శ్రీ వేంకటాచలమాహాత్మ్యమున
భగవంతుని కల్యాణగుణ కథలను వర్ణించుట యనెడు
రెండవ అధ్యాయము.

# అథ తృతీయో౽ధ్యాయః

## దేవశర్మకృత శ్రీశ్రీనివాసస్తుతి

**దేవశర్మా :-**

అనన్తవేదసంవేద్య లక్ష్మీనాథాన్తకారణ! ।
జ్ఞానానన్దైశ్వర్యపూర్ణ! నమస్తే కరుణాకర ! ॥ 1

నక్షత్రాణి చ గణ్యన్తే పాంసవశ్చ క్షణాదయః ।
త్వద్వీర్యాణి న గణ్యన్తే బ్రహ్మణా రమయా౽పి వా ॥ 2

తథా౽ప్యహం భక్తదాస దాసదాసో యథామతి ।
స్తౌమి త్వాం వేఙ్కటాధీశ! త్వద్భక్తః ప్రేరితస్త్వయా ॥ 3

శ్రీ వేఙ్కటేశ! మత్స్వామిన్! జ్ఞానానన్ద దయానిధే !
భక్తవత్సల! భో విశ్వ కుటుమ్బిన్! అధునా౽ మామ్ ॥ 4

సత్యేశం సత్యసంకల్పం సత్యం సత్యవ్రతం హరిమ్ ।
సత్యచర్యం సత్యయోనిం సత్యశీర్షమహం భజే ॥ 5

శ్రవణాత్ సర్వపాఘ్నం మననాత్ పుణ్యవర్ధనమ్ ।
స్వధ్యానాత్ సిద్ధిదం విష్ణుం ప్రేక్షణాన్మోక్షదం భజే ॥ 6

శ్రీ వేఙ్కటేశం లక్ష్మీశం అనిష్టఘ్నమభీష్టదమ్ ।
చతుర్ముఖాత్మతనయం శ్రీనివాసం భజే౽నిశమ్ ॥ 7





# మూడవ అధ్యాయము

## దేవశర్మ శ్రీనివాసుని స్తుతించుట

**దేవశర్మ :-**

అంతములేని వేదములచే తెలియదగినవాడా! శ్రియఃపతే! అనంత కారణా! జ్ఞాన, ఆనంద, ఐశ్వర్యములచే పరిపూర్ణుడా! దయానిధీ! నీకు నమస్కారము. 1

నక్షత్రములను లెక్కింపవచ్చును, ఇసుకరేణువులను, నిముషములు మొదలగువానిని లెక్కింపవచ్చును. కాని బ్రహ్మచేనైనను శ్రీదేవిచేనైనను నీ పరాక్రమకృత్యములు లెక్కింపబడజాలవు. 2

అయినను భక్తుల దాసులకు దాసులగువారి దాసుడనగు నేను నాకు తోచినరీతిని నీ భక్తుడనగుటంజేసి నీచే ప్రేరేపింపబడిన వాడనై నిన్ను స్తుతించుచున్నాను. 3

శ్రీవేంకటేశా! నాస్వామీ! జ్ఞానానందస్వరూపా! కరుణానిధీ! భక్తులయందు వాత్సల్యముగల స్వామీ! ప్రపంచమంతను కన్నబిడ్డనువలె కాపాడు ప్రభూ! ఇపుడు నన్ను రక్షింపుము. 4

జీవచక్రవర్తీ! అడ్డులేని సంకల్పమయా! చేతనులను కర్మాను గుణముగ నానాయోనులలో ప్రవేశబెట్టువాడా! తిరుగని భక్తరక్షణ దీక్షకలవాడా! నిన్ను తలచిన వారిపాపములను పారద్రోలువాడా! యథార్థమైన నడవడిగలవాడా! సత్యమునకు కారణమైనవాడా! సత్యమైన ఆకాశమును శిరస్థానముగా కలవాడా! నిన్ను నేను సేవించుచున్నాను. 5

శ్రీమన్నారాయణుని నామమును వినుటవలననే పాపముల న్నియు నశించును. మననము చేయుటవలన పుణ్యము వర్ధిల్లును. తనను ధ్యానించుటవలన సకల సిద్ధులను ప్రసాదించును. చూచుటవలన మోక్షము నిచ్చును. అట్టి శ్రీనివాసుని సేవింతును. 6

శ్రీ వేంకటాచలమునకు ప్రభువును, శ్రియఃపతియు, దుఃఖముల పోగొట్టువాడును, కోరినకోర్కెల నొసంగువాడు, బ్రహ్మకు తండ్రియగువాడు నగు శ్రీనివాసుని అవతారము సేవింతును. 7

యదపాఙ్గలవేనైవ బ్రహ్మాద్యాః స్వపదం యయుః ।
మహారాజాధిరాజం త్వాం శ్రీనివాసం భజేऽనిశమ్ ॥ 8

అనన్తవేదసం వేద్యం నిర్దోషం గుణసాగరమ్ ।
అతీన్ద్రియం నిత్యముక్తం! శ్రీనివాసం భజేऽనిశమ్ ॥ 9

స్మరణాత్ సర్వదోషఘ్నం శ్రవణాదిష్టవర్షిణమ్ ।
దర్శనాన్ముక్తిదం వీరం శ్రీనివాసం భజేऽనిశమ్ ॥ 10

అశేషశయనం శేష శయనం శేషశాయినమ్ ।
శేషాద్రీశమశేషఙ్చ శ్రీనివాసం భజేऽనిశమ్ ॥ 11

భక్తానుగ్రాహకం విష్ణుం సుశాన్తం గరుడధ్వజమ్ ।
ప్రసన్నవక్త్రనయనం శ్రీనివాసం భజేऽనిశమ్ ॥ 12

భక్తభక్తిసుపాశేన బద్ధసత్పాదపఙ్కజమ్ ।
సనకాదిధ్యానగమ్యం శ్రీనివాసం భజేऽనిశమ్ ॥ 13

గఙ్గాదితీర్థజనక పాదపద్మం సుతారకమ్ ।
శఙ్ఖచక్రాభయకరం శ్రీనివాసం భజేऽనిశమ్ ॥ 14

సువర్ణముఖీతీరస్థం సువర్ణేద్యం సువర్ణదమ్ ।
సువర్ణాభం సువర్ణాఙ్కం శ్రీనివాసం భజేऽనిశమ్ ॥ 15





ఎవని క్రీగంటి ప్రసారలేశముచేతనే బ్రహ్మాదులు తమ తమ స్థానములను లభింపజేసి కొనిరో, అట్టి మహారాజాధిరాజువగు నిన్ననవరతము సేవింతును. 8

అనంతమగు వేదములచే తెలియదగినవాడును, దోషములు లేని వాడును, కల్యాణ గుణసముద్రుడును, ఇంద్రియములకు గోచరము కానివాడును, ఎల్లపుడు ప్రకృతి సంబంధమొకింతయును లేని వాడునగు శ్రీనివాసుని సదా భజింతును. 9

తలంచినంతనే సకలదోషములను పోగొట్టువాడును, వినినంతనే కామితముల నీడేర్చువాడును, సేవించినంతనే మోక్షప్రదుడును, పరాక్రమవంతుడునునగు శ్రీనివాసుని సేవింతును. (వీరం= గరుడునెక్కి తిరుగువాని ననియును చెప్పవచ్చును.) 10

అందరి హృదయకుహరములయందు వేంచేసి యుండువాడును, శేషునిపాన్పుగా గలవాడును, ఆదిశేషునిపై పవళించియున్నవాడును, శేషాచలాధీశ్వరుడును, సర్వము తానైన వాడు నగు శ్రీనివాసుని సేవింతును. 11

భక్తుల ననుగ్రహించువాడును, అంతటను నిండియుండువాడును, మిక్కిలి శాంతము కలవాడును, గరుత్మంతుడు పతాకముగా కలవాడును, చిరునవ్వు లొలికించు ముఖము నేత్రములు కలవాడును నగు శ్రీనివాసుని సేవింతును. 12

భక్తులయొక్క భక్తి యనెడు మంచి త్రాటిచే కట్టబడిన మంగళపాద పద్మములు కలవాడును, సనకాది మౌనీంద్రుల ధ్యానమునకు ప్రత్యక్షమగువాడును నగు శ్రీనివాసుని ధ్యానింతును. 13

గంగాదితీర్థములను పుట్టించు పాదపద్మములు కలవాడును, తరింపజేయు చక్కని సాధనమైనవాడును శంఖచక్రములచే నభయము నొసంగువాడును నగు శ్రీనివాసు నెల్లపుడు సేవింతును. 14

సువర్ణముఖీనదీతీరమున నివసించు స్వామియు, మంచి అక్షర సముదాయముచే స్తుతింపదగినవాడును. బంగారము నొసంగు వాడును, బంగారమువంటి కాంతిగలవాడును హరిచందనమును వక్షస్థలమున ధరించినవాడును, ("నారాయణ" అను మంచి యక్షరములచే గుర్తింపబడువాడును) నగు శ్రీనివాసుని సేవింతును. 15

శ్రీవత్సవక్షసం శ్రీశం శ్రీలోలం శ్రీకరగ్రహమ్ ।
శ్రీమన్తం శ్రీనిధిం శ్రీద్యం శ్రీనివాసం భజేఽనిశమ్ ॥ 16

వైకుణ్ఠవాసం వైకుణ్ఠ త్యాగం వైకుణ్ఠసోదరమ్ ।
వైకుణ్ఠదం వికుణ్ఠాజం శ్రీనివాసం భజేఽనిశమ్ ॥ 17

వేదోద్ధారం మత్స్యరూపం స్వచ్ఛాకారం యదృచ్ఛయా।
సత్యవ్రతోద్ధరం సత్యం శ్రీనివాసం భజేఽనిశమ్ ॥ 18

మహాగాధజలాధారం కచ్ఛపం మన్దరోద్ధరమ్ ।
సున్దరాఙ్గం చ గోవిన్దం శ్రీనివాసం భజేఽనిశమ్ ॥ 19

వరం శ్వేతవరాహాఖ్యం సంహృత్య ధరణీహరమ్ ।
దంష్ట్రాకృతధరోద్ధారం శ్రీనివాసం భజేఽనిశమ్ ॥ 20

ప్రహ్లాదాహ్లాదకం లక్ష్మీ నృసింహం భక్తవత్సలమ్ ।
దైత్యమత్తేభదమనం శ్రీనివాసం భజేఽనిశమ్ ॥ 21

వామనం వామనం పూర్ణ కామం వామనమాణవమ్ ।
మాయినం బలిసమ్మోహం శ్రీనివాసం భజేఽనిశమ్॥ 22

ఇన్ద్వాననం కున్దదన్తం కురాజఘ్నం కుఠారిణమ్ ।
సుకుమారం భృగుఋషేః శ్రీనివాసం భజేఽనిశమ్॥ 23





శ్రీవత్సము వక్షస్థలమున కలవాడును, శ్రియఃపతియు, శ్రీదేవియం దాసక్తి కలవాడును, శ్రీదేవిని పరిణయమాడినవాడును, ధనాఢ్య డును, ధనమునకు నిధియు, లక్ష్మీదేవిచే స్తుతింపబడువాడును నగు శ్రీనివాసుని ధ్యానింతును. 16

వైకుంతమున నివసించువాడును, సాధుసంరక్షణార్థమై వైకుంతమును విడచువాడును, ఇంద్రుని సోదరుడును (వామనుడు) వైకుంతము నొసంగువాడును, ఒకానొక మన్వంతరమున వికుంతయను తల్లినుండి పుట్టినవాడునునగు శ్రీనివాసుని నిరంతరము సేవింతును. 17

వేదముల నుద్ధరించినవాడును, మత్స్యరూపుడును, తన సంకల్పానుసారము నిర్మలమగు నాకారమును ధరించువాడును దృఢమైన సంకల్పము కలవారి నుద్ధరించువాడును, సత్య స్వరూపుడునగు శ్రీనివాసుని సేవింతును. 18

మిక్కిలి లోతగు జలమున కాధారమైనవాడును, కూర్మావతారు డును, మందరపర్వతము నెత్తినవాడును. సుందరమైనశరీరము కలవాడును, గోవులను రక్షించువాడునునగు శ్రీనివాసుని సేవింతును. 19

శ్రేష్ఠుడును, భూదేవినపహరించినవానిని సంహరించి శ్వేత వరాహ రూపమున కోరలచే భూమినుద్ధరించిన శ్రీనివాసుని సేవింతును. 20

ప్రహ్లాదునకు సంతోషము నొనగూర్చినవాడును, భక్తులయందు వాత్సల్యము కలవాడును, రాక్షసు లనెడు మదపుటేనుగులను నణచివేసినవాడును నృసింహరూపుడగు శ్రీనివాసుని సేవింతును. 21

అభక్తులపట్ల కౌటిల్యమును జూపువాడును, పూర్తిచెందిన కోరికలు గలవాడును, పొట్టిబ్రహ్మచారియు, ఆశ్చర్య సృష్టికర్తయు బలిని వంచించినవాడును, వామనరూపుడు నగు శ్రీనివాసుని సేవింతును. 22

చంద్రునివలె నాహ్లాదకరమైన శ్రీముఖము కలవాడును, మల్లెల వంటి పలువరస గలవాడును, దుష్టరాజులను సంహరించిన వాడును, పరశువును ధరించినవాడును, భృగుమహర్షి విషయమున మృదువైనవాడును (శాంతస్వరూపుడు)నగు శ్రీనివాసుని సేవింతును. 23

శ్రీరామం దశదిగ్వ్యాప్తం దశేన్ద్రియనియామకమ్ ।
దశాస్యఘ్నం దాశరథిం శ్రీనివాసం భజేఽనిశమ్ ॥ 24

గోవర్ధనోద్ధరం బాలం వాసుదేవం యదూత్తమమ్ ।
దేవకీతనయం కృష్ణం శ్రీనివాసం భజేఽనిశమ్ ॥ 25

నన్దనన్దనమానన్ద మిన్ద్రనీలం నిరఞ్జనమ్ ।
శ్రీయశోదాయశోదఞ్చ శ్రీనివాసం భజేఽనిశమ్ ॥ 26

గోబృన్దావనగం బృన్దా వనగం గోకులాధిపమ్ ।
ఉరుగాయం జగన్మోహం శ్రీనివాసం భజేఽనిశమ్ ॥ 27

పారిజాతహరం పాప హరం గోపీమనోహరమ్ ।
గోపీవస్త్రహరం గోపం శ్రీనివాసం భజేఽనిశమ్ ॥ 28

కంసాన్తకం శంసనీయం సంశాన్తిం సంసృతిచ్ఛిదమ్ ।
సంశయచ్ఛేదిసంవిత్కం శ్రీనివాసం భజేఽనిశమ్ ॥ 29

కృష్ణాహిమర్దనం కృష్ణం కృష్ణోపవనలోలుపమ్ ।
కృష్ణాతాతం మహోత్కృష్టం శ్రీనివాసం భజేఽనిశమ్॥ 30

బుద్ధం సుబోధం దుర్బోధం బోధాఽత్మానం బుధప్రియమ్ ।
విబుధేశం బుధైర్బోధ్యం శ్రీనివాసం భజేఽనిశమ్ ॥ 31





పదిదిశలయందును వ్యాపించి యుండువాడును, పది ఇంద్రియములను నియమించువాడు, పదితలలుగల రావణుని ద్రుంచినవాడును శ్రీరామావతారుడగు శ్రీనివాసుని సేవింతును. 25

గోవర్ధనపర్వతము నెత్తినవాడును, ఎనిమిది వత్సరముల బాలుడును, వసుదేవుని పుత్రుడును, యదువంశశ్రేష్ఠుడును, దేవకీ కుమారుడును, శ్రీకృష్ణావతారుడు నగు శ్రీనివాసుని సేవింతును. 25

నందునిపుత్రుడును, ఆనందస్వరూపుడును, ఇంద్రనీల మాణిక్యము వలె నల్లగ నిగనిగలాడుచు నుండువాడును, కర్మ సంబంధము లేనివాడును, యశోదకు కీర్తినిచ్చువాడును నగు శ్రీనివాసుని భజింతును. 26

ఆవుల మందలతో నడవులకు పోవువాడును, బృందావన క్షేత్రమున నుండువాడును, గోకులమున కధిపతియు, గొప్ప కీర్తికలవాడును, ప్రపంచమును మోహింపజేయువాడు నగు శ్రీనివాసుని సేవింతును. 27

పారిజాతవృక్షమును దొంగిలించినవాడును, పాపములను పోగొట్టువాడును, గోపీస్త్రీల మనస్సును కొల్లగొట్టినవాడును, గోపికల వస్త్రముల దొంగిలించినవాడును, గొల్లవేషధరుడు నగు శ్రీనివాసుని సేవింతును. 28

కంసుని సంహరించినవాడును, స్తుతింపదగినవాడును మంచి శాంతిస్వరూపుడును, సంసారబంధమును పోగొట్టువాడును, సంశయమును ద్రుంచు దర్శనము కలవాడును. (భిద్యన్తే సర్వసంశయాః తస్మిన్ దృష్టేపరావరే అని శ్రుతి ) 29

కాళీయుని తన పాదములచే నణగద్రొక్కినవాడును, నల్లని నీరుగల యమునా నదియొక్క యిరువైపులనున్న వనములయం దాసక్తికలవాడును, ద్రౌపదిని తండ్రివలె కాపాడినవాడును, మిక్కిలి గొప్పవాడును, కృష్ణావతారుడు నగు శ్రీనివాసుని సేవింతును. 30

చక్కగ బోధించువానిని, ఎంత కష్టముచేనైనను స్వప్రయత్నముచే తెలియ శక్యముకాని జ్ఞానస్వరూపుడును, విజ్ఞుల నాదరించువాడును, దేవతలకు నియామకుడును, ప్రాజ్ఞులచే తెలియదగినవాడును బుద్ధావతారుడగు శ్రీనివాసుని సేవింతును. 31

కృష్ణాపతిం కృష్ణగురుం కృష్ణామిత్రమభీష్టదమ్ ।
కృష్ణాత్మకం కృష్ణసఖం శ్రీనివాసం భజేఽనిశమ్ ॥ 32

కల్కినం తురగారూఢం కలికల్మషనాశనమ్ ।
కల్యాణదం కలిఘ్నుఞ్చ శ్రీనివాసం భజేఽనిశమ్ ॥ 33

హరి హంసం కృష్ణం నరహరిమనన్తం మధురిపుం
హృషీకేశం యజ్ఞం కపిలమృషభం వాజివదనమ్।
నరం వ్యాసం నారాయణమనఘమాత్మానమమృతం
భజే దత్తాత్రేయం పురుషమథ ధన్వన్తరిమపి ॥ 34

అనన్తరూపస్వమనన్తచర్య మనన్తవేదైరనువర్ణనీయమ్।
అనన్తనామానమనన్తదేవ మనన్తకల్యాణగుణాభిరామమ్॥ 35

అనన్తశక్త్యంశమనన్తవిక్రమం హ్యనన్తదేహే చ శయాన మీశ్వరమ్ ।
అనన్తసౌభాగ్య మనన్తనేత్ర మనన్తపాదాదిమనన్తసౌఖ్యమ్ ॥ 36

అసురాచలౌఘహర చక్రధరం దురితాచలౌఘ హరవజ్రధరమ్ ।
కరుణాచలౌఘభరచిత్తవరం కనకాచలౌ ఘదరపద్మశరమ్ ॥ 37

భువనేషు వేఙ్కటేశ్వర! బహుపురుషార్థప్రదాననిపుణస్త్వమ్!
నో చేద్వ్యక్తతయా త్వం బహూన్నతా ద్రిస్థలే కుతో వససి ॥ 38





ద్రౌపదిని రక్షించినవాడును, వ్యాసున కాచార్యుడును, యమునా నదికి సఖుడును, ఆశ్రితుల కన్నికోరికలను తీర్చువాడును, విష్ణుస్వరూపుడును, అర్జుననకు మిత్రుడును నగు శ్రీనివాసుని నిరంతరము భజింతును. 32

గుఱ్ఱముపై నధివసించినవాడును, కలివలన కలిగిన పాపమును పోగొట్టువాడును. మంగళముల నొసంగువాడును, కలివైరియును, కల్క్యవతారుడగు శ్రీనివాసుని సదా సేవింతును. 33

శ్రీమన్నారాయణునిగను, హంసావతారునిగను, కృష్ణునిగను, నృసింహునిగను, అంతములేని వానినిగను, మధువనురాక్షసుని ద్రుంచినవానినిగను, ఇంద్రియములను జయించిన వానినిగను, యజ్ఞస్వరూపునిగను, ఋషులలో గొప్పవాడగు కపిలమహర్షి గను, హయగ్రీవునిగను, నరునిగను, వ్యాసునిగను, నారాయణుని గను, పాపరహితునిగను, సకలమునకును ఆత్మస్వరూపునిగను, అమృతరూపునిగను, దత్తాత్రేయునిగను, ధన్వంతరియను వైద్యరూపునిగను సేవింతును. 34

అనేక రూపముల ధరించినవాడును, అనేక విధములగు చేష్టితములనొనర్చిన వాడును, పలువేదములచే స్తుతింపదగినవాడును, అనేక పేర్లుకలవాడును, అంతములేని పరమాత్మయును, పెక్కు కల్యాణగుణ విభాసియు, 35

అంతులేని శక్తిస్వరూపుడును, అంతులేని పరాక్రమవంతుడును, అంతులేని శరీరముల యందు పవళించి యుండువాడును, సర్వనియామకుడును, అంతులేని సంపదల కాకరమైనవాడును, పెక్కు నేత్రములు కలవాడును, పలుపాదములు మొదలగు నవ యవములనుకలవాడును, పెక్కు సుఖములకు నిధియైనవాడును,36

రాక్షసులనెడు పర్వతపంక్తులను ఛేదించు చక్రమును ధరించిన వాడును, పాపములనెడు శైలనికరముల తెగటార్చు వజ్రాయుధమును ధరించినవాడును, మహోన్నతమగు దయతో నిండిన హృదయుడును, అనేక మేరు పర్వతములను ముక్కలు చేయగల పద్మమనెడు ఆయుధము కలవాడును, 37

వేంకటేశ్వరా! ముల్లోకములయందు అనేక పురుషార్థముల నొసంగుటలో నీవు నేర్పు కలవాడవు. కానిచో నీవు జనులందరకును దర్శనమొసంగుచు మిక్కిలి యెత్తగు పర్వతమున నేల వేంచేసియుందువు? 38

గుణౌఘైరపారం స్ఫురద్రత్నహారం స్మరద్దోషహారం స్వభక్తేష్టపూరమ్ ।
భజే వేఙ్కటేశం ఫణీశాద్రివాసం సదా మన్దహాసం శ్రియా సద్విలాసమ్ ॥39

వేఙ్కటేశ! చరణౌ తవ వన్దే సర్వతీర్థశరణౌ శరణౌ మే ।
మా విధాతృ శివ వీశ ఫణీశే న్ద్రార్క సోమ హుతభుఙ్ముఖవన్ద్యౌ ॥ 40

శ్రీనివాస! చరణౌ తవ వన్దే లోకపావన! సుకుఙ్కుమవర్ణౌ
శ్రీప్రదౌ కిల సువర్షినృపాణాం శ్రీ ఋగాదినిగమాగమవేద్యౌ ॥ 41

భజే భజకసౌఖ్యకృన్నిజకటాక్షసమ్ప్రేక్షణమ్
పరాత్పరతరం దరం దధతమబ్జచక్రే గదామ్ ।
చతుర్భుజమధోక్షజం కమలజేశపూర్వార్చితమ్
వరోద్ధతఖలాన్ బహూన్ ఝటితి సంహరన్తం రిపూన్ ॥ 42

అజ్ఞానసాగరసముత్తరణే ప్రశస్తం
సుజ్ఞానసేతురచనే నిపుణం బుధేడ్యమ్ ।
లక్ష్మీపతిం సురవరార్చిత వేఙ్కటేశం
దారిద్ర్యదుఃఖదురితౌఘనిశాచరఘ్నమ్ ॥ 43

లక్ష్మీనాథం కమలనయనం హారకేయూరభూషం
సర్వవాప్తం బహుగుణభరం దోషదూరం దయాబ్ధిమ్ ।
స్వానాం తాపత్రయహరమజం నిర్విశేషం విశేషం
లోకాతీతం పురుషమతులం భావయామీష్టదేవమ్ ॥ 44





వర్ణింపనలవికాని కల్యాణగుణ సముదాయము కలవాడును, మెరయుచున్న రత్నహారములు కలవాడును, తలచినంతనే దోషముల బాపువాడును, తన భక్తుల కామితముల నీడేర్చువాడును, శేషశైలనివాసియు, ఎల్లపుడును చిరునవ్వును చిందించువాడును, శ్రీదేవితో విరాజిల్లువాడును నగు 39

వేంకటేశా! నీ పాదపద్మములకు నమస్కరింతును. సకల తీర్థము లకును నాకరమగు నీ పాదపద్మములే నాకు శరణు. అవి లక్ష్మి, బ్రహ్మ, శివుడు, గరుడుడు, ఆదిశేషుడు, ఇంద్రుడు, సూర్యుడు, చంద్రుడు, అగ్ని మొదలగువారిచే సేవింపబడునవి. 40

శ్రీనివాసా! లోకపావనా! చక్కని కుంకుమరంగు గలిగి, దేవతలకును, ఋషులకును, రాజులకును, సంపత్కరములును, దోషరహితమగు ఋగ్వేదాది చతుర్వేదములచేతను శాస్త్రముల చేతను తెలియదగినవగు నీ పాదపద్మములకు నమస్కరింతును. 41

తనను సేవించువారికి సౌఖ్యమునొసంగు తనక్రీగంటి ప్రసారము లతో జూచువాడును, మహోత్కృష్టుడును, శంఖమును, పద్మమును, చక్రమును, గదను ధరించినవాడును నాల్గు భుజములు కలవాడును. జితేంద్రియుడును, బ్రహ్మ, రుద్రాదులచే పూజింపబడు వాడును. వరములను బడయుటచే గర్వించి విజృంభించు దుర్మార్గులననేకులగు శత్రువులను నతిశీఘ్రముగ సంహరించువాడుననగు శ్రీ శ్రీనివాసుని సేవింతును. 42

అజ్ఞానమను సముద్రమునుండి ఉద్ధరించుటలో శ్రేష్ఠుడును, మంచిజ్ఞానమను వంతెనను నిర్మించుటలో నేర్పుగలవాడును, పండితులచే స్తుతింపబడువాడును, శ్రియఃపతియు, దేవతా శ్రేష్ఠు లచే పూజింపబడువాడును, దారిద్ర్యదుఃఖమును పాపపుణ్యములనెడు రాక్షసులద్రుంచువాడునగు శ్రీవేంకటాచలపతినిసేవింతును. 43

శ్రియఃపతియు, పద్మపత్రవిశాలనేత్రుడును, హారములు భుజకీర్తులచే నలంకరింప బడినవాడును, అన్నిటియందు వ్యాపించి యుండువాడును, అనేక కల్యాణగుణపరిపూర్ణుడును, దోషములు లేనివాడును, కరుణాసముద్రుడును, తన నాశ్రయించినవారికి ఆదిదైవిక ఆదిభౌతిక, అధ్యాత్మికతాపముల పోగొట్టువాడును, పుట్టుకలేనివాడును, తనకంటె నధికులు లేనివాడును, పరాత్పరు డును, లోకముల నతిక్రమించినవాడును, పురుషోత్తముడును. నాకిష్టదైవమగు శ్రీనివాసుని ధ్యానింతును. 44

శ్రీమద్వేఙ్కటనాథపాదజనితా గఙ్గా జగత్పావనీ
యస్యాపాఙ్గనిరీక్షణం విధిభవేన్ద్రార్కాదిసర్వేష్టదమ్ ।
యన్నామస్మరణం మహాఘహరణం స్వర్గ్యఞ్చ మోక్షప్రదమ్
యత్పాదామ్బుజయుగ్మసేవనరతో బ్రహ్మాదిభిః పూజ్యతే॥ 45

దృష్ట్యాద్యత్యన్తదూరం నిగమమనిచయ వేద్యాత్మమాహాత్మ్యపూర్ణమ్
సర్వేషామాదిమిత్రం రవిశశినయం పూర్ణకారుణ్యదేహమ్ ।
నిర్వాణం నిష్ప్రపఞ్చం నిరవధికసమామ్నాయసఙ్ఘైరసఙ్ఘైః
గీర్వాణాద్యైరజస్రం స్తుతినతినియమైకాన్తభక్తైశ్చ పూజ్యమ్॥ 46

కిఙ్కరశఙ్కర! బహుకరుణా తవ బహుచరితం సమస్తభువనేషు ।
జ్ఞాపయసి భక్తిమద్భ్యః ఫణి పతిశుకపైలనారద ప్రముఖైః ॥ 47

వేఙ్కటేశమనుసృత్య య ఆస్తే తస్య భూరి సుభగం దశదిక్షు।
ఐహికం త్రిదివసౌఖ్యమతుల్యం మోక్షమాశు లభతే గుణసామ్యమ్ ॥ 48

శ్రీనిధిం త్విహ జహాతి మదాన్ధో యోఽస్య దుఃఖ మసమం దశదిక్షు ।
ఐహికం భవతి రౌరవకుమ్భీ పాకపావకతమిస్ర మముత్ర ॥ 49

విపద్ఘ్నం శుభదోద్గారం భక్తానాం వశవర్తినమ్ ।
లోకపూజ్యం రమానాథం భజేఽహం ప్రతిజన్మసు ॥ 50





యే శ్రీ వేంకటాచలపతి పాదములయం దవతరించిన గంగ జగత్తును పవిత్రమొనరించునో, ఎవని క్రీగంటి ప్రసారము బ్రహ్మ రుద్ర, ఇంద్ర, సూర్యాదుల కందరికికోరికల నిచ్చునదియో, ఎవనిపేరు తలచిన గొప్ప దురితజాలములు హరించునో స్వర్గ మోక్షముల నొసంగునో, ఎవని పాదపద్మద్వంద్వమును సేవించుటలో నాసక్తిగల పురుషుడు బ్రహ్మాదులచే పూజింపబడునో యా శ్రీనివాసుని సేవింతును. 45

కనులు మొదలగు ఇంద్రియములకు గోచరించనివాడును, వేదాదులచే నెఱుంగదగిన తన మహిమచే పరిపూర్ణుడును, అందరకు ననాదిమిత్రుడును, చంద్ర సూర్యులు నేత్రములుగా కలవాడును, దయయే శరీరమును ధరించె ననునటుల విరాజిల్లు వాడును, మోక్షానందమయుడును, ప్రాకృత గంధహితుడును, దోషసంసర్గములేని అంతులేని వేదసమూహములచేతను, దేవతలచేతను సదా స్తోత్రముచేయుట నమస్కరించుట మొదలగు నియమములు కలిగి శ్రీమన్నారాయ ణునియందే ధ్యానము కలిగిన భక్తులచే నెల్లపుడు పూజింపబడు వాడునునగు శ్రీనివాసుని సేవింతును. 46

శంకరుడు సేవకుడుగా కలిగినస్వామీ! దయసముద్రా! సకల లోకములయందును నీ చరితమునంతను భక్తికలవారికి ఆదిశేషుడు, శ్రీశుకుడు, పైలమహర్షి, నారదాదులచే తెలుపుడు చేయించుచున్నావు, 47

మిక్కిలి సుందరుడగు శ్రీ వేంకటాచలపతి ననుసరించి యుండువానికి పదిదిక్కులయందును భూలోక సౌఖ్యములన్ను. స్వర్గసుఖమున్ను, సాటిలేని మోక్షమున్ను, భగవంతుని సాయుజ్యమున్ను వెంటనే లభించును. 48

గర్వాంధుడై పెన్నిధియగు శ్రీనివాసుని విడచినవానికి భూలోకమున అన్ని దిశలలోను చెప్పనలవికాని దుఃఖమును చనిపోయినపిమ్మట రౌరవనరకము, కుంభీపాత నరకము, పావకమిశ్రమను నరకమును సంభవించును. 49

ఆపదలను పారద్రోలువాడును, శుభముల నొసంగువాడును, భక్తులయధీనమున నుండు వాడును, లోకులచే పూజింపబడు వాడును, శ్రియఃపతియునగు శ్రీనివాసుని ప్రతి జన్మయందు పూజింతును. 50

భక్తౌఘానుగ్రహార్థాయ త్యక్త్వా వైకుణ్ఠముత్తమమ్ ।
ధరణ్యామవతీర్ణోఽసి వరేణ్యో వరదోఽర్చితః ॥ 51

అప్యల్పమాత్రం పరవస్తు లోకే నైవాపహార్యం కిల సత్యసన్ధ!
జనైరనేకైర్బహుజన్మయత్నైః ఆయాససాధ్యం బహుపాపసఞ్చయమ్ ॥52

హరస్యశేషం స్మృతిమాత్రతస్త్వం వాణీమనోదృష్టిపథాద్యగోచరః ।
విలక్షణస్థావరజఙ్గమాత్మకం వీక్షే బహూపాయవిశారదం త్వామ్ ॥ 53

తవ రూపాణ్యనన్తాని చరిత్రాణి తథైవ చ ।
స్మరతాం భక్తిపూర్వన్తు మహావిభవదాని చ ॥ 54

ఇహాముత్రాతుల్యసౌఖ్య ప్రదాని మహతామపి ।
అల్పానాం కిము వక్తవ్యం స్వరూపోద్ధారకాణి చ॥ 55

ప్రపద్యే పుణ్డరీకాక్షం ఈశం భక్తానుకమ్పినమ్ ।
లోకోత్తరం లోకనాథం పరాత్పరతరం విభుమ్ ॥ 56

పుణ్యాత్ త్వద్దయయా లబ్ధం విశేషాదకుతోభయమ్ ।
భగవన్తం విశ్వవన్ద్యం భూతభవ్యభవత్ప్రభుమ్ ॥ 57

యతో భూతాని జాయన్తే యేన సర్వమిదం తతమ్ ।
యేన జాతాని జీవన్తి యం ప్రాప్నువన్తి మహాలయే ॥ 58

దీపవిద్యుత్తారకాగ్ని చన్ద్రసూర్యాదిదీప్తిమాన్ ।
యో యోగైర్యోగయోగ్యైశ్చ దృశ్యోఽదృశ్యోఽశ్రుతః శ్రుతః॥ 59

ఇతి శ్రీమదాదిత్యపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే
భగవద్గుణనామమహిమానువర్ణనంనామ తృతీయోఽధ్యాయః.





భక్తజనుల ననుగ్రహించుటకై ను త్తమమగు వైకుంఠలోకమును వీడి శరణ్యుడవగు నీవు పూజింపబడి వరముల నొసంగుటకై భూమిలో నవతరించితివి. 51

ఓ సత్యప్రతిజ్ఞా! లోకమున నితరుల వస్తువెంత చిన్నదైనను దొంగిలింపరానిదికదా! కాని జనులందరిచే ననేక జన్మలచే బహుప్రయత్నములు కష్టపడి సంపాదింపబడిన పాపరాశి నంతయును 52

వాక్కునకును మనస్సునకును దృష్టికిని కనుపించనివాడవై నిన్ను తలచినంతనే పోగొట్టుచున్నావు. అట్టి నిన్ను విలక్షణమగు చరాచరాత్మకస్వరూపునిగను, అనేకోపాయ నిపుణునిగను సేవింతును. 53

నీ రూపములంతులేనివి. నీచరిత్రలు లెక్కకు మిక్కుటమైనవి, భక్తితో స్మరించువారికి గొప్పఐశ్వర్యదాయకములు 54

గొప్ప జ్ఞానులకును భూలోక పరలోకములయందు సుఖము నిచ్చునని యనగానిక మూర్ఖులకు నాత్మోజ్జీవనకరములనుటలో చెప్పున దేమున్నది? 55

పద్మపత్రవిశాలనేత్రుడును, సర్వలోకనియంతయు, భక్తుల ననుగ్రహించువాడును, పురుషోత్తముడును, జగత్ప్రభువును, పరాత్పరుడును సర్వవ్యాపియు నగు శ్రీనివాసుని సేవింతును. 56

పుణ్యవిశేషమువలన నెవరినుండి భయపడకుండుట నీ దయచే పొందబడినది. భగవంతుడు (కల్యాణగుణనిధియు) సకలలోక సేవితుడును, భూతభవిష్యద్వర్తమాన పదార్థజాతములకు ప్రభువు నగు నిన్ను సేవింతును. 57

ప్రాణులన్నియు నెవనినుండి పుట్టుచున్నవో, ఎవనిచే ప్రపంచ మంతయు వ్యాపింప బడెనో, పుట్టిన ప్రాణు లెవనివలన రక్షింప బడుచున్నవో ప్రళయకాలమున నెనని యందు లీనమగునో 58

దీపము, మెరుపు, నక్షత్రములు, అగ్ని, చంద్ర,సూర్యాదులకంటె కాంతిగల వాడును, యోగములచేతను, యోగముల నెఱింగిన వారిచేతను, దర్శింపబడువాడును. ఇతరుల కదృశ్యుడును, అట్టివారిచేతనే వినబడువాడును, ఇతరుల కగోచరుడును నగు శ్రీనివాసుని సేవింతును. 59

ఇది శ్రీమదాదిత్యపురాణమున శ్రీ వేంకటాచల మాహాత్మ్యమున భగవద్గుణములను నామమాహాత్మ్యమును వర్ణించుటయనెడు మూడవ అధ్యాయము.

# అథ చతుర్థోఽధ్యాయః

## భగవతః విశ్వరూపాదివర్ణనమ్

దేవశర్మా :-
శ్రీవేఙ్కటేశ! మత్స్వామిన్! ప్రణతార్తిప్రణాశన! ।
జ్ఞానానన్దదయాపూర్ణ విజ్ఞాపనమిదం శ్రుణు ॥ 1

యన్ముఖం బ్రహ్మజనకం యద్బాహూ క్షత్రకారణే ।
యదూరుభ్యాం వైశ్యకులం యత్పద్భ్యాం సేవకోఽభవత్॥ 2

శిరసా ద్యౌరభూత్తస్య సహస్రాంశుశ్చ నేత్రజః ।
ముఖాత్పురన్దరోఽగ్నిశ్చ దిగ్దేవాః శ్రోత్రతోఽభవన్ ॥ 3

శీతాంశుర్మనసో జాతః ప్రాణాద్వాయురజాయత ।
అన్తరిక్షం నాభితోఽభూత్ పద్భ్యాం భూమిరజాయత॥ 4

యత్కోమలాఙ్గైరభవన్ ! భువనాని చతుర్దశ ।
కోమలే నాభికమలే బ్రహ్మాణ్డం బ్రహ్మణాఽశ్రితమ్ ॥ 5

శ్రియఃపతే కోఽపి జయేత్ న మాయాం
యయా జనో ముహ్యతి వేదానార్థమ్ ।
వినిర్జితాత్మానమనన్తమాయినం
మాయాపహం త్వాం శరణం ప్రపద్యే ॥ 6

నమోఽతర్క్యాయ తర్క్యాయ సగుణాయా గుణాయ చ।
నమోఽనన్తాయాన్తకాయ వేద్యావేద్యస్వరూపిణే ॥ 7

సిద్ధిప్రదస్త్వం కిల దేవవర్య! త్వత్ప్రేరితోఽహం తవ పాదమాప్తః ।
త్వత్పాదభక్తో బహిరన్తరాత్మనః కిమస్తి విజ్ఞాప్యమశేషసాక్షిణః ॥ 8





# నాల్గవ అధ్యాయము

## భగవంతుని విశ్వరూపాదులను వర్ణించుట

దేవశర్మ :-
శ్రీ వేంకటేశా! నాస్వామీ! నమస్కరించినవారి ఆపదను బాపువాడా! జ్ఞాన, ఆనంద దయాపరిపూర్ణస్వభావా! నాయీ విన్నపము నాలకింపుము. 1

ఏ శ్రీమన్నారాయణుని ముఖమునుండి బ్రాహ్మణులును, బాహువుల నుండి రాజులును, తొడలనుండి వైశ్యులును, పాదములనుండి శూద్రులును, 2

తలనుండి యాకాశమును, నేత్రములనుండి సూర్యుడును, ముఖమునుండి యింద్రుడును, అగ్నియు, చెవులనుండి దిక్కు లనెడు దేవతలును. 3

మనస్సునుండి చంద్రుడును, ప్రాణమువలన వాయువును, బొడ్డునుండి ఆకాశమును, పాదములనుండి భూమియు, 4

సుకుమారావయవములనుండి పదునాల్గుభువనములును పుట్టినవో మృదువగు నాభికమలమున బ్రహ్మచే నాశ్రయింపబడిన బ్రహ్మాండముకలదో 5

అట్టి ఓ రమానాథా! జనులందరు ఏమాయచే మోహపెట్టబడి నిన్నెఱుంగజాల కున్నారో, అట్టి నీ మాయనెవరును జయింపజాల కున్నారు. మనస్సును జయించినట్టియు, అనేక ఆశ్చర్యచేష్టితములు కలిగి (నిన్ను తలంచినవారికి) మాయను పోగొట్టు నిన్ను శరణు వేడుచున్నాను. 6

అభక్తులచే తమపాండిత్యబలము నవరోహించుటకైన నశక్యమైన వాడును. భక్తులచే తన గ్రహమువలన తెలియబడువాడును. కల్యాణగుణనిధియు, హేయగుణ రహితుడును, అంతము లేనివాడును, సంహార మొనరించువాడును, భక్తులచే తెలియతగిన వాడును, ఏ శాస్త్రములచేతను తెలియశక్యముగాని స్వరూపము కలవాడును. 7

మోక్షము నొసంగువాడవు నీవేకదా! సర్వేశ్వరా! నీచే ప్రేరేపింపబడి నిన్ను శరణు వేడుచున్నాను. నీ పాదపద్మములయందు భక్తికలవాడను. అన్నిటికిని బయట లోపల వ్యాపించియుండి సకలమునకు సాక్షివగు నీకేమి విన్నప మొనరింతును? 8

సుఖం నృపాలాః సురదేవముఖ్యాః బ్రహ్మాదయస్తే పదపద్మసంస్థితాః ।
త్వత్కిఙ్కరాస్తేఽపి పృథగ్విభావితాః కురుష్వ శమ్భో మునిదేవమిత్ర ॥ 9

ఉత్పత్త్యధ్వన్యశరణ ఉరుక్లేశదుర్గాన్తకోగ్ర
వ్యాలోత్కృష్టే విషయమృగతృష్ణాత్మగేహోరుభారః ।
ద్వన్ద్వశ్వభ్రే ఖలమృగభయే శోకదావేఽజ్ఞసార్థం
ప్రాప్తః పాదౌ శరణద! కదా యామి తే కామవశ్యః ॥ 10

భవాబ్ధితారం కటివర్తిహస్తం స్వర్ణామ్బరం రత్నకిరీటకుణ్డలమ్ ।
ప్రలమ్బిసూత్రోత్తమమాల్యభూషితం నమామ్యహం వేఙ్కటశైలనాయకమ్ ॥11

జామ్బూనదైరాభరణైః ప్రదీప్తం వక్షఃస్థలే దక్షకుచోర్ధ్వభాగే।
శ్రీవత్సలక్ష్మ్యఞ్చితదివ్యరూపం శ్రీవేఙ్కటాధీశమహం ప్రపద్యే॥ 12

సంస్థితం సువిమానాన్తః విరిఞ్చాద్యైశ్చ సేవితమ్ ।
చామరవ్యజనచ్ఛత్రైః శరదిన్దుముఖం భజే ॥ 13

భక్తానుకమ్పీ గరుడధ్వజస్తత్ స్కన్ధం త్వమారుహ్య కిరీటకుణ్డలీ ।
పీతామ్బరశ్చారుసుమన్దహాసః శ్రీకౌస్తుభశ్చక్రవరాభయాఙ్కితః ॥ 14





నీ చరణకమలముల నాశ్రయించిన రాజులను, దేవతశ్రేష్ఠులును, బ్రహ్మాదులును, సుఖముగా నున్నవారై నీచే వేరు వేరు స్థానము లయందుంచబడిన భృత్యులైయున్నారు. సుఖప్రదుడవగు నోవిష్ణో! ముని, దేవతలకు స్నేహభూతుడా! నన్నును నీ భృత్యునిగా నొనర్పుము. 9

మహత్తరదుఃఖములనెడు దుర్గమధ్యమందు యమునివలె భయంకరమైన సర్పములచే గొప్పవగు శబ్దాది విషయము లనెడు యెండమావులుగల శరీరమను గొప్ప భారము కలవాడనై దుఃఖము లను కార్చిచ్చును, దుష్టజంతుభయమును, ద్వంద్వములనెడు గోతులు కలిగినదియు నగు నీ పుట్టుక యనెడుమార్గమున కామములకు వశుడనైన నేను జ్ఞానహీనుల బృందమున చిక్కుబడినవాడనై ఎప్పుడు నీ పాదములను బడయగలను? 10

సంసారసాగరమునుండి తరింపజేయువాడును. నడుము నందుంచుకొనిన చేయి కలవాడును, బంగరువస్త్రమును ధరించినవాడును, రత్నములచే కూర్చబడిన కిరీటమును కుండలములను ధరించినవాడును, వ్రేలాడుచున్న యజ్ఞోపవీతము కలవాడును. శ్రేష్ఠములగు మాలికలను ధరించినవాడునునగు వేంకటాచలపతికి నమస్కరించున్నాను,

బంగారుభూషణములచే భాసించువాడును, వక్షస్థలమున దృఢమగు రొమ్ము పైభాగమున శ్రీవత్సమనెడు పుట్టుమచ్చచే చిహ్నము గావింపబడిన కాంతివంతమగు సౌందర్యము కలవాడును నగు శ్రీ వేంకటాచలపతిని శరణు వేడుచున్నాను. 12

చక్కని విమానమున వేంచేసియుండి విసనికఱ్ఱ, గొడుగు మొదలగు వస్తువులచే బ్రహ్మాదులచే సేవింపబడు శరత్కాలచంద్రునిబోలు ముఖముగల శ్రీ వేంకటాచలపతిని సేవింతును. 13

భక్తుల ననుగ్రహించువాడవై, గరుత్మంతుని పతాకముగా గలవాడవై, యా గరుత్మంతు మూపుననెక్కి కిరీటము, కుండలములు కలవాడవై, పీతాంబరమును ధరించి సుందరమగు చిరునవ్వు లొలికించుచు, కౌస్తుభమును ధరించి చక్రముచే నభయమొసంగు దునని సూచించుచు, 14

సజయో విజయశ్చైవ దృశ్యోఽదృశ్యః శ్రుతోఽశ్రుతః ।
స భాషణోఽభాషణశ్చ వాచ్యోఽవాచ్యో వృషోఽవృషః॥ 15

త్వత్పాదపద్మయుగళం శ్రేయ ఆసక్తమానసాః ।
విసృజ్యోభయతః సఙ్గం బ్రహ్మాద్యాః సముపాసతే ॥ 16

మాహాత్మ్యం కేన సన్దృశ్యం రమాయా రమణస్య తే ।
యత్కిఞ్చిద్ద్రష్టుమిచ్ఛామి మాయినోఽమాయినః శుభమ్॥ 17

సర్వప్రాణిహృదావాసం వాసుదేవం జగద్ధితమ్ ।
శరణ్యాగ్ర్యం దేవదేవం ప్రధానపురుషం భజే ॥ 18

నమోఽవ్యక్తాయ సూక్ష్మాయ పరాత్పరతరాయ చ ।
జగత్కారణకర్త్రే చ సాక్షిణేఽవ్యక్తమూర్తయే ॥ 19

నమస్తే వాసుదేవాయ నమః సఙ్కర్షణాయ చ ।
ప్రద్యుమ్నాయానిరుద్ధాయ యోగిహృత్పద్మవాసినే ॥ 20

పఞ్చభూతవిసృష్టాయ పఞ్చమాత్రాత్మకాయ చ ।
జ్ఞానకర్మేన్ద్రియేశాయ హృషీకేశాయ తే నమః ॥ 21





జయలక్ష్మీ సమేతుడవై, నీ భక్తులకు విజయమును చేకూర్చువాడవై, భక్తిచే చూడతగినవాడవై, చక్షురాదీంద్రియములకు కనుపించని వాడవై, వేదములచే వినబడువాడవై ఇతర శాస్త్రముల కగోచరుడవై, అవతారములలో నందరితో మాటలాడువాడవై, వేదములచే విన బడువాడవై నను పరమపదమున నెవ్వరితో మాటలాడక నుండ వాడవై, నారాయణాది వైదికశబ్దములచే చెప్పదగిన వాడవైనను ప్రాకృతశబ్దములచే చెప్పదగనివాడవును ధర్మస్వరూపుడవైనను మనుష్యులవలె నా ధర్మములకు బద్ధుడవు కానివాడవును, 15

మోక్షేచ్ఛకలవారై, ఐహికపారమార్థికమిశ్రమైన కోరికను వీడి, బ్రహ్మాదిదేవతలు నీ పాదారవిందద్వంద్వమును సేవించుచున్నారు. 16

శ్రియఃపతివగు నీ మాహాత్మ్యము నెవరును దర్శింపజాలరు. మాయాస్వరూపుడవును. మాయ నతిక్రమించిన నీయొక్క మనస్సునకు శుభాశ్రయమైన నీ దివ్యమంగళవిగ్రహమును కొలదిగనైనను చూడగోరుచున్నాను. 17

ప్రాణులందరి హృదయములందును నివసించి యున్నవాడును, వసుదేవుని పుత్రుడును, జగత్తునకు శ్రేయోదాయకుడును, రక్షకులలో మొదటివాడును నగు పురుషోత్తముడగు శ్రీ వేంకటాచలపతిని సేవింతును. 18

అవ్యక్తస్వరూపుడును, సకలచేతనాన్తః ప్రవేశయోగ్యుడును, సర్వోత్తముడును జగత్తునకు కారణభూతులగు బ్రహ్మ ప్రజాపతి ప్రభృతులను సృష్టించువాడును. అందరకు సాక్షీభూతుడైనను తా నెవ్వరికిని గోచరించనివాడును 19

వాసుదేవునకు నమస్కారము సంకర్షణనకు నమస్కారము. ప్రద్యుమ్ననకు అనిరుద్ధనకు, యోగుల హృదయకమలముల యందు నివసించువానికి నమస్కారము. 20

పృథివ్యాది పంచభూతములకు దూరముగా నుండువాడును (పంచభూతములను నానారూపములుగా సృష్టించువాడును) పృథివ్యాది భూతసూక్ష్మములకంతరాత్మగా నుండి సృష్టిని సాగించువాడును, పంచకర్మేంద్రియములకు నియంతయు, ఇంద్రియములను జయించిన శ్రీనివాసునకు నమస్కారము. 21

విష్ణవే వైష్ణవేశాయ జిష్ణవే జయదాయినే ।
ఇష్టప్రదాయ చేష్టాయ కృష్ణాయో త్కృష్టకర్మణే ॥ 22

క్షరాక్షరోత్తమాయాథ స్వక్షరేశాక్షరాయ చ ।
క్షుక్షిస్థపక్షిసజ్ఞాయ క్షయాఽక్షయకరాయ తే ॥ 23

నమో భవాయ భావాయ ధీరాయ పరమేష్ఠినే ।
వీరాయ వీరవపుషే ఋషయే పరమాత్మనే ॥ 24

నమో నారాయణాభిఖ్యా ధారణోద్ధారణాయ చ ।
నమః సమర్చ్యణార్చ్యాయ ధరణీధరరూపిణే ॥ 25

అర్చ్యార్చ్యాయాచ్యుతాయాపి వన్ద్యవన్ద్యపదాయ చ ।
హిరణ్యగర్భగర్భాయ నమః శివశివాయ చ ॥ 26

స్కన్దాయ శిపివిష్టాయ సచ్చిదానన్దరూపిణే ।
కర్మజ్ఞానద్విరూపాయ శ్రుతిస్మృత్యాలయాయ తే ॥ 27

యమాయ నియమాయాథ దానవ్రతకరాయ చ ।
తపస్వినే చ తప్యాయ తాపత్రయహరాయ చ ॥ 28





విష్ణుభక్తులకు ప్రభువును, జయశీలుడును, జయము నొసంగువాడును, అభీష్టముల నొసంగువాడును, సకలజగత్తునకు ప్రియమైనవాడును, శ్రీకృష్ణావతారుడును, మహాదాశ్చర్యకృత్యముల నొనర్చువాడునగు విష్ణునకు నమస్కారము. 22

బద్ధపురుషవర్గమును, ముక్తపురుషవర్గము కంటెను ఉత్తముడును, చక్కని అక్షరముల కన్నిటికిని నియన్తయగు అక్షర (అనగా ఆకారము) దానిని తనకు వాచకముగా కలవాడు (ఆకారో వై సర్వావాక్, అకారార్థోవిష్ణుః ), ప్రళయము నాశనమును, సృష్టిలో నభివృద్ధిని చేయువాడవగు నీకు వందనము. 23

తన సంకల్పమాత్రమున నవతరించువాడును, కారణభూతుడును, అవిచాల్య సంకల్పుడును, పరమపదనిలయుడును, శ్రేష్టుడును, పరాక్రమముగల శరీరము కలవాడును, వేదస్వరూపుడును, పరమాత్మయగు శ్రీనివాసుని సేవింతును. 24

నారాయణుడను పేరును ధరించినవాడును. సంసారసాగరము నుండి ఉద్ధరించు వాడును, పూజించదగినవాడును, పర్వత స్వరూపుడునునగు (గోవర్ధనమనిగాని నారాయణ పర్వతమనిగాని) శ్రీనివాసునకు నమస్కారము. 25

పూజ్యులచేతను పూజింపబడువాడును, తన భక్తులను మరల సంసారములో చేరనీయనివాడును. నమస్కరింపదగినవారిచేత నమస్కరింపదగిన పాదపద్మములు కలవాడును, బ్రహ్మనాభి కమలమున కలవాడును, శివునకును మంగళప్రదుడగు శ్రీనివాసుని సేవింతును. 26

కుమారస్వామికిని శివునకును అంతరాత్మగా నుండువాడు, సత్,చిత్ ఆనంద స్వరూపుడు, కర్మయోగ జ్ఞాన యోగములు రెండింటిచేతను నిరూపించబడువాడు, వేదములు మనుస్మృతి మొదలగు నవియే గృహముగా కలవాడును, 27

ఇంద్రియ నిగ్రహము కలవాడును, నియమములు కలవాడును, అవతరించి దానములను, వ్రతములను చేయువాడును, ప్రశస్తమైన తననుగురించి తపమాచరింపతగినవాడు, ఆధిభౌతిక ఆధ్యాత్మిక ఆధి దైవికతాపముల హరించువాడును, 28

యజ్ఞాయ విశ్వాయ సుమఙ్గళాయ సుతీర్థపాదాయ సుతారకాయ ।
ప్రసన్నలోకానుగుణాయ శమ్భవే శుద్ధాయ శశ్వదుణ్గవర్మణే నమః ॥ 29

కర్మిణే కర్మలిప్తాయ జ్ఞానాయ జ్ఞానదాయినే ।
నిత్యముక్తాయ హరయే నిత్యముక్తిప్రదాయినే॥ 30

శుద్ధం వపుః పరమయోగమతుల్యసౌఖ్యం
భూమిం ద్యులోకముత తత్త్వమతిం సుభక్తిమ్ ।
వైరాగ్యమన్యసుగుణాన్ భజతాం దదానం
శ్రీశం దయోదధిమహం శరణం ప్రపద్యే ॥ 31

సులభం దుర్లభం వన్దే భగవన్తం సనాతనమ్ ।
సదసత్క్షేత్రగం విష్ణుం మూర్తామూర్తం శుభాశుభమ్ ॥ 32

గోవిన్దం గోగణాతీతం కల్మషఘ్నమకల్మషమ్ ।
ప్రతికల్పేఽనల్పకల్ప తరుం సర్వార్థకల్పకమ్ ॥ 33

దుష్టభావప్రమత్తో వా నామాద్యుచ్చారకోఽపి యః ।
బ్రహ్మహత్యాదిపాపాని దహత్యేవ చ నాన్యథా ॥ 34

అజ్ఞానాదథవా దమ్భాత్ పుణ్యశ్లోకస్య నామ తే ।
యో వదేత్తాని నశ్యన్తి తూలరాశిర్యథానలాత్ ॥ 35





సమస్త యజ్ఞములచే నారాధింపబడువాడును, స్వాభావికము లగు స్వరూప రూపగుణ విభూతులచే పరిపూర్ణుడును, మంగళ రూపుడును, పవిత్రములైన పాదములు కలవాడును, తరింప జేయువాడును, ప్రపన్నులననుసరించియుండువాడును సుఖముల నిచ్చువాడును, పరిశుద్ధుడును, అనేక కల్యాణగుణ స్వరూపునగు శ్రీనివాసునకు నమస్కారము. 29

లోకరక్షణమునకై కర్మల నాచరించువాడును, చేతనుల కర్మనందగాగొని సృష్ట్యాదులను చేయువాడును, జ్ఞానస్వరూపు డును, జ్ఞానము నొసంగువాడును, సదా సంసారగంధ మొకింతయును లేనివాడును, పాపములను హరించువాడును, నిత్యమగు మోక్షము నొసంగువాడును, 30

తనను సేవించువారికి పరిశుద్ధమగు శరీరమును గొప్పయోగమును, సాటిలేని సౌఖ్యమును, భూలోకమును, స్వర్గలోకమును నిశ్చయబుద్ధిని, మంచిభక్తిని, వైరాగ్యము మొదలగు ననేక సద్గుణముల నొసంగునట్టియు, శ్రియఃపతియు, కరుణాసముద్రుడునగు శ్రీనివాసుని శరణుపొందుచున్నాను. 31

భక్తి యోగసులభుడును, ఇతరయోగములచే పొందరానివాడును, కల్యాణగుణ నిధియు, అనాది స్వరూపుడును, మంచి, చెడు శరీరములన్నిటియందు వ్యాపించి యుండు వాడును, స్వసంకల్ప ముచే శరీరమును ధరించువాడును, పంచభూతాత్మక శరీరములేని వాడును, శుభాశుభములకు కారణమైనవాడును, 32

గోవులను సంరక్షించువాడును, వాక్కుల కతీతమైనవాడును, పాపములను పోగొట్టువాడును, పాపరహితుడును, ప్రతికల్పమునందును సాటిలేని కల్పవృక్షము వంటివాడును, భక్తులు కోరినకోర్కెల నొసంగు కల్పవృక్షమైనవాడును. 33

మనసున దుష్టతలంపు కలవాడైనను భగవంతుని నామముల నుచ్చరించినచో బ్రహ్మహత్య మొదలగువాని పాపములన్నియు నశించిపోవును. ఇతరోపాయములచే పాపములు నశించవు. 34

నీ నామమహిమ తెలియకున్ననుసరియే డాంబికమునకై ననుసరియే, సచ్చరిత్రుడవగు నీ నామము నుచ్చరించినవాని పాపములు అగ్నిచే దూదికుప్పవలె నశించిపోవును. 35

క్షుధితో దుఃఖితః శ్రాన్తః తన్నామ యది సంస్మరేత్ ।
తస్య దుఃఖాని సర్వాణి నశ్యన్తి క్షణమాత్రతః ॥ 36

సర్వాణ్యశుభజాతాని దురితాన్యపి యాని చ ।
తాని సర్వాణి లభతే మత్తస్త్వాం వ్యస్మరేద్యది ॥ 37

న తీర్థయాత్రా న చ దానయజ్ఞాః వ్రతం తపో నార్చనమన్యదైవమ్ ।
యచ్ఛ్రీనివాసస్య చ నామకీర్తనం తదేవ సర్వార్థసువృష్టికారణమ్॥ 38

యాత్రా యజ్ఞా వ్రతా ధర్మ దానాన్యన్యాన్యసఙ్ఖ్యయా ।
తవ నామస్మృతేర్భక్త్యా కలాం నార్హన్తి షోడశీమ్ ॥ 39

అహో భాగ్యమహో భాగ్యం విష్ణునామానువర్తినామ్ ।
తేషాం దూరో యామ్యలోకః స్వర్గో మోక్షశ్చ యత్పదమ్॥ 40

మాహాత్మ్యం విష్ణునామ్నో హి వర్ణితుం కేన శక్యతే ।
అజామిలో మృత్యుపాశాత్ ముక్తో వైకుణ్ఠగో యతః ॥ 41

అయమేవ మహాధర్మో నరాణాం తారకః స్మృతః ।
విష్ణౌ సదా భక్తియోగః తన్నామగ్రహణాదిభిః ॥ 42

నైకోజామిల ఏవ పాపజలధిం సన్తీర్ణవాన్ నామతః
ప్రహ్లాదోఽపి గజేన్ద్రభూప్రభృతయో దుఃఖామ్బుధేస్తారితాః ।
యన్నామస్మరణామృతామ్బుధినిమగ్నోఽద్యాపి గౌరీపతిః
యద్ధ్యానే నిరతాః ప్రజపతిముఖాః ప్రాప్తా మహావైభవమ్॥ 43





ఆకలిగొన్నవాడు, దుఃఖములో నున్నవాడు, శ్రమను చెందిన వాడును. శ్రీమన్నారాయణ నామమును స్మరించినచో వాని దుఃఖములన్నియు క్షణములో నశించును. 36

మదించి నిన్ను మరచినవాడు, పాపమువలన వచ్చు కష్టములను, పలురకముల పాపము లన్నిటిని పొందును. 37

పుణ్యక్షేత్రముల కేగుటవలనగాని, దానములచేగాని, యజ్ఞముల చేగాని, వ్రతములచే గాని, తపస్సుచేగాని, ఇతర దేవతలను పూజించుటచేగాని, సకలకోరికలు సమృద్ధిగా లభింపనేరవు. శ్రీనివాసుని నామమును కీర్తించుటచేతనే సకలము సిద్ధించును. 38

యాత్రలు, యజ్ఞములు, వ్రతములు, ధర్మములు, దానములు మొదలగు పెక్కు సత్కర్మలును నీ నామమును భక్తితో కీర్తించుట వలన కలుగు ఫలితమునకు పదునారవ యంశమునకైన సరితూగజాలవు. 39

విష్ణునామసంకీర్తనము నొనర్చువా రెంత యదృష్టవంతులోకదా! వారికి నరకలోక మత్యంతదూరమున నుండును. స్వర్గమోక్షము లాతనికి చేరువై యుండును. 40

శ్రీమన్నారాయణ నామానుసంధానమహిమను వర్ణింప నెవరికిని శక్యముకాదు. అజామీళుడు యమధర్మరాజుబారినుండి విడి పించుకొని వైకుంఠమున కేగుట నీనామోచ్చారణము వలననేకాదా! 41

ఈ నామోచ్చారణ మను ధర్మమే మనుజుల కుద్ధారకమై యున్నది. శ్రీమన్నారాయణుని యందు నిరంతరభక్తి కలిగియుండుట అతని నామము నుచ్చరించుట మొదలగు వానిచేత నీ మనుష్య దుద్ధరింపబడుచున్నాడు. 42

శ్రీమన్నారాయణ నామానుసంధానమున నొక్క అజామీళుడు మాత్రమే పాపసాగర మునుండి యుద్ధరింపబడలేదు, ప్రహ్లాదుడు, గజేంద్రుడు, భూదేవి మున్నగువారును దుఃఖ సాగరమునుండి యుద్ధరింపబడిరి. ఎవని నామానుసంధాన మనెడు అమృత సాగరమున నేటికిని నీశ్వరుడు మునింగియున్నాడో ఏ శ్రీమన్నారాయణుని ధ్యానమున బ్రహ్మాదులందరును మహదైశ్వర్యమునందిరో 43

యన్నామ వై సర్వజగద్గురుస్తత్ దుష్కర్మభారాంశ్చ బహూన్ ఛినత్తి ।
స సర్వశక్తి స్స హి విశ్వరూపః ప్రసీద మేఽనన్తనిరుక్తశక్తే! ॥ 44

అనుగ్రహార్థం భవతాం పదాబ్జం అనామరూపస్త్వగుణో హ్యజన్మా ।
నామాని రూపాణి గుణాన్ క్రియాశ్చ జన్మాని గృహ్ణాసి నమః ప్రసీద ॥ 45

జన్మాదిభిర్జనే మోహానుగ్రహావధికారతః ।
కరోషి సామ్ప్రతం భూయోఽనుగ్రహస్తు భవేన్మయి ॥ 46

త్వదపాఙ్గలవో, భూయాత్ ఇహాముత్రేష్టవార్షుకః ।
అన్యథా నాస్తి సన్దేహ ఇతి చిత్తే సునిశ్చితమ్ ॥ 47

ఓం నమో వేఙ్కటేశాయ పురుషాయ మహాత్మనే ।
మహానుభావాయ మహా మాయినేఽమేయకర్మణే ॥ 48

స్థలేషు దుర్గేషు జలేషు ఖేషు గర్భేష్వరణ్యేషు చ కైతవేషు ।
నామ్నైవ భావ్యం ఖలు సర్వలక్షణం మాయావినో విశ్వకుటుమ్బినస్తే ॥ 49

మహావిపత్సు త్వన్నామ స్మరణం తద్వినాశనమ్ ।
బహుసమ్పత్సు తే నామ విస్మృతిః తద్వినాశికా ॥ 50

తస్మాత్త్వన్నామసక్తోఽహం సర్వదా త్వదనుగ్రహాత్ ।
త్వత్ప్రేరితస్త్వదీయత్వాత్ మత్పుణ్యం త్వద్దయాబలమ్॥ 51





ఏ నీ నామము సకలలోకముల కాచార్యస్థానమున నుండునో, అనేక దుష్కృత్యముల భారములను ఛేదించునో, అట్టి సర్వశక్తిమంతుడవును, విశ్వవ్యాప్తరూపుడవును వాచామగోచరసామర్థ్యము గలవాడవునగు స్వామీ! నన్ననుగ్రహింపుము. 44

మీ యనుగ్రహమునకై మీ పాదపద్మముల (నాశ్రయించుచున్నాను) ప్రాకృత నామరూపములు లేనివాడవై, హేయగుణము లేనివాడవై, కర్మల ననుసరించి జన్మలు లేనివాడవైనను (నీ భక్తుల ననుగ్రహించుటకై) నామములను, రూపములను గుణములను క్రియలను, జన్మలను స్వీకరించుచున్నావు. 45

అట్టి నీకు నేను దాసుడను, నన్ననుగ్రహింపుము. అవతారములు మొదలగువానిచే జనులయందు మోహమును, అనుగ్రహమును వారి వారి కర్మఫలము ననుసరించి యొనరించుచున్నావు. ఇపుడు నాయందు మరల ననుగ్రహింపుము. 46

నీ క్రీగంటి ప్రసారలేశమే ఇహపరలోకములయందు కామితముల నీడేర్చుచున్నది. నీ యనుగ్రహములేనిచో నేదియు లభింపదని మనమున నిశ్చయించుకొంటిని. 47

పురుషోత్తముడును, గొప్పప్రభావము కలవాడును, ఆశ్చర్యగుణ చేష్టితములుకల శ్రీ వేంకటాచలపతికి నమస్కారము. 48

స్థలములయందు, దుర్గములయందు, జలములయందు, ఆకాశమునందు, గర్భములందు, అరణ్యములయందు, వంచనయందు, ఆశ్చర్యగుణరూపుడవు, ఆశ్చర్యచేష్టలను గావించునట్టియు, ప్రపంచమే కుటుంబముగా గలిగియున్నట్టి సకలలక్షణోపేతమగు నామోచ్చారణమే ఆశ్రయింపతగినది. 49

గొప్ప యాపదలయందు నీ నామమును తలంచిన ఆ యాపదలన్నియు నశించును. సకల సంపదలనుభవించునపుడు నీ నామమును మరచిన నా సంపదలన్నియు నశించును.

నేను నీవాడనగుటవలన నీ దయచే ప్రేరేపింపబడినవాడనై యెల్లపుడు నీనామసంకీర్తనమున నాసక్తి కలవాడనై యుందునుగాక! నా పుణ్యము నీ యనుగ్రహముపైననే నాధారపడియున్నది. 51

న కదాచిద్భయం మే౽స్తి దివ్యనామరతో యతః ।
తథా౽పి తే కృపాలేశ లేశలేశో౽స్తి మయ్యహో! ॥ 52

శ్రీశ! చిత్రం చరిత్రం తే న జానే బహుదుష్కృతిః ।
సర్వజ్ఞం సర్వదా కిం త్వాం వదామి కృపయా౽వ మామ్ ॥ 53

నామ్నా మహౌఘౌఘహానిః మనః కాయౌ తతః శుచీ ।
తం దృష్ట్వా ప్రీయసే విష్ణో! తతః సత్కర్మసఙ్గ్రహః ॥ 54

కర్మణా జ్ఞానసిద్ధిశ్చ తేన ప్రీతిస్తవాద్భుతా ।
అపరోక్షమదూరే చ ముక్తిరానన్దవర్ధినీ ॥ 55

గోదానకన్యాదానాని పృథివీరేణుసఙ్ఖ్యయా ।
దుర్భిక్షే జాహ్నవీతీరే ప్రత్యహం కోటిభోజనమ్ ॥ 56

త్వన్నామస్మరణాత్తుల్యం నామమాహాత్మ్యమీదృశమ్ ।
తస్మాన్నామస్మృతిః సిద్ధా సులభా పురుషార్థదా ॥ 57

లోకోత్తరస్త్వయం మార్గః ప్రజానామకుతోభయః ।
యత్ర భక్తివశా స్సర్వే నామస్మృతిపరాయణాః ॥ 58

యేనైకదా విష్ణుపదాబ్జయుగ్మే !
సమర్పితం చిత్తమనన్యబుద్ధ్యా ।
యమో౽పి తద్దూతగణా స్సపాశాః
పశ్యన్త్యఘౌఘాశ్రయమప్యహో న తమ్ ॥ 59

ఇతి మదాదిత్యపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే
భగవద్గుణనామమహిమాను వర్ణనం నామ చతుర్థో౽ధ్యాయః





నేను నీ నామము నుచ్చరించుటయందే లగ్నచిత్తుడ నగుటచే నా కెన్నడును భయమన్నది కలుగనేరదు, అయినను నీ దయలో నణువుకంటె నణువంతైనను నాయందెప్పుడు నున్నది. ఇది యెంత ఆశ్చర్యము! 52

రమేశా! నీ విచిత్ర చరిత్రము నత్యంత పాపాత్ముడనగు నే నెఱుంగజాలను. సర్వజ్ఞుడవగు నిన్ను నే నేమని వర్ణింతును ? దయతో నన్ను రక్షింపుము. 53

నీ నామసంకీర్తనముచే మహాపాతకసముదాయము నశించును. మనస్సు శరీరము పరిశుద్ధమగును. ఆ పరిశుద్ధ మనశ్శరీరముల గాంచి నీవు ప్రసన్నుడవగుదువు. దానివలన మంచికర్మల నాచరించుట సంభవించును. 54

సత్కర్మలవలన జ్ఞానయోగము లభించును. దానివలన నీయొక్క విలక్షణమైన ప్రీతి లభించును. అపుడానందమును వృద్ధి పొందించు మోక్షము ప్రత్యక్షముగాను సమీపముననను నిలచియుండును. 55

భూమియందలి యిసుకరేణువులన్ని గోదాన కన్యాదానము లొనరించుటయు, కాటకమున గంగాతీరమున ప్రతిదినముకోటిమంది కన్నదానము నొసంగుటయు, 56

నీనామమును తలచుటతో సమానములగును. నీ నామమాహాత్మ్య మింత విలక్షణమైనది. కావున నామసంస్మరణము సులభమును పురుషార్థముల నొసంగునదియుగా ప్రసిద్ధి నొందినది. 57

భక్తికి వశమై యుండువారును శ్రీమన్నారాయణ నామస్మరణమునందే యాసక్తి కలిగియుండు మనుష్యులకు దేనివలనను భయము లేకుండునట్టి యీ మార్గము పరమ విలక్షణమైనది. 58

ఎవనిచే నొక పర్యాయమైన నితరచింతలులేక శ్రీమన్నారాయణుని పాదారవింద ద్వంద్వమునందు మనస్సు లగ్నము చేయబడునో యతా డెంత పాపసముదాయభరితుడైనను వానిని యముడుకాని పాశహస్తులగు నాతని దూతసంఘములుగాని చూడజాలరు. 59

**ఇది శ్రీమదాదిత్యపురాణమున శ్రీ వేంకటాచల మాహాత్మ్యమున భగవద్గుణ నామ మాహాత్మ్యమును వర్ణించుట యనెడు నాలుగవ అధ్యాయము.**

# అథ పఞ్చమోఽధ్యాయః

## దేవశర్మాణం ప్రతి స్తుతిప్రసన్న శ్రీనివాసకృతవరప్రదానాది వర్ణనమ్

**దేవశర్మా :-**

సర్వలోకజననీ కమలాలయా దేశకాలవితతా రమణీ తే ।
సాఽతిమృద్వతసికాకుసుమాభో ऽస్రజ్గా చ తవ హృత్కమలస్థా ॥ 1

బ్రహ్మశఙ్కరపదార్పణదక్షా సర్వలోకశుభదా ద్రవచిత్తా।
యత్కటాక్షలవమాత్మపదస్థా ప్రార్థయన్త్యజశివేన్ద్రముఖా హి ॥ 2

భారతీప్రముఖసున్దరయోషి జ్జాలజైత్రబహుసున్దరరూపామ్ ।
ఆలిలిఙ్గిషసి యాం కరపద్మైః మన్దహాసవదనాం సరసస్త్వమ్ ॥ 3

నిత్యముక్తా దోషదూరా త్వదూనాధికసద్గుణా ।
త్వత్పాదపూజనే నిత్యం బద్ధకఙ్కణభూషితా ॥ 4

అభీష్టదానే భక్తానాం కల్పవృక్షాయితా రమా ।
చిన్తామణిః కామధేనుః కరుణాసాగరాయితా ॥ 5

లక్ష్మీః పురస్తాత్ పశ్చాచ్చ దక్షిణోత్తరతశ్చ యా ।
ఊర్ధ్వాధరాదిభాగస్థా జగత్సృజతి పాతి హి ॥ 6

గుణైస్తతా ప్రసవిత్రు వరణీయగుణోర్జితా ।
ప్రకాశమతిమూర్తిశ్చ ధ్యేయా బుద్ధిప్రచోదికా ॥ 7





# అయిదవ అధ్యాయము

## దేవశర్మచేసిన స్తోత్రముచే ప్రసన్నుడైన శ్రీనివాసుడు వరములొసంగుటను వర్ణించుట

**దేవశర్మ :-**

సకలలోకములకు తల్లియు, పద్మనివాసినియు, దేశకాలములన్నిటియందు వ్యాపించి యుండునదియు, నీకు ప్రియురాలునగు లక్ష్మి మిక్కిలి మృదువగు దిరిశెనపూవువంటి నల్లనికాంతిగల నీ కౌగిలియందును, నీ పద్మమువంటి వక్షస్థలమున నలంకరించి యున్నది. 1

బ్రహ్మరుద్రులకు వారి వారి స్థానముల నిప్పించుటకు సమర్థురాలును, సకల లోకములకు శుభముల నిచ్చునదియు, దయాభరిత చిత్తయునగు లక్ష్మీదేవియొక్క క్రీగంటి ప్రసారలేశమును తమ తమ స్థానములయందుండి బ్రహ్మ, శివ, ఇంద్రాదులు ప్రార్థించు చుందురు. 2

సరస్వతి మొదలగు సుందర నారీమణుల నందరను జయించు మిక్కిలి సౌందర్యము కలదియు, చిరునవ్వు లొలికించు ముఖముగల లక్ష్మిని రసికుడవగు నీవు పద్మములవంటి చేతులతో నాలింగనము చేసికొనగోరుచున్నావు. 3

ఎన్నడును సంసారగంధమునైన నెఱుంగనదియు, దోషములు లేనిదియు, నీకంటె తక్కువదియు, నీకంటె యెక్కువ కల్యాణగుణములు కలదియు, నిన్ను నిత్యము పూజించు పూనిక యను యాభరణమును దాల్చియున్నదియు. 4

భక్తులకు కామితముల నొసంగుటలో కల్పవృక్షమువలె నాచరించునదియు చింతామణిని బోలినదియు, కామధేను సదృశయు, దయాసముద్రురాలును, 5

లక్ష్మి యెదురుగను, వెనుకభాగమునను, దక్షిణ, ఉత్తరభాగములయందును, పైన క్రిందభాగములయందునుండి జగత్తును సృష్టించుచున్నది. రక్షించుచున్నది. 6

గుణములచే వ్యాపించినదియు, తల్లికుండవలసిన కోరదగిన గుణములచే ప్రకాశించు నదియు, మిక్కిలి ప్రకాశించు శరీరము కలదియునగు లక్ష్మి బుద్ధిచే ప్రేరేపింప చేయబడినదై ధ్యానింప తగినది. 7

దురన్నాత్ దుర్గ్రహత్వాచ్చ పాతకాదుపపాతకాత్ ।
స్వగాయకత్రాణదక్షా గాయత్రీత్యుదితా రమా ॥ 8

సవితుర్ద్యోతకత్వాచ్చ భక్తేష్టప్రభవే రతా ।
చరాచరప్రసవితా సావిత్రీ కమలా స్మృతా ॥ 9

వాగీశత్వాత్ వచోదానాత్ కీర్తితా చ సరస్వతీ ।
కాన్తిరత్యాదిదానాచ్చ భారతీత్యాదినామికా ॥ 10

గుణపూర్ణత్వయోగేన బ్రహ్మ బ్రహ్మవశే స్థితా ।
బ్రహ్మాణ్డాన్తర్బహిర్వ్యాప్తా స్థూలా సూక్ష్మా చ మధ్యమా ॥ 11

కర్మణాం గురురూపాణాం సర్వేషాఞ్చ నియామికా ।
యద్దయాపాఙ్గలేశేన త్రైవిహికీః సర్వసమ్పదః ॥ 12

స్వర్విరక్తీశసద్భక్తి జ్ఞప్తిముక్తీః వ్రజన్తి హి ।
లోకాతీతా లోకపూజ్యా తవాత్యన్తప్రియా మతా ॥ 13

సర్వశక్తా సర్వసుఖా సర్వలక్షణసంయుతా ।
అనేకగుణసమ్పూర్ణా పూర్ణకామా చ సర్వదా ॥ 14

అప్రమేయా ప్రమేయాఽపి సమస్తపురుషార్థదా ।
సుమహైశ్వర్యసౌభాగ్యా తథాఽ పి త్వాఽ నువర్తినీ ॥ 15

స్మరతి ధ్యాయతి స్తౌతి నమత్యర్చతి పశ్యతి ।
తపతి త్వాం జపతి చ సేవతే త్వాం ప్రతీక్షతే ॥ 16





దుర్భిక్షమునుండియు దుష్టగ్రహములనుండియు, బ్రహ్మహత్యాది ఘోరపాపముల నుండియు, సామాన్యపాపములనుండియు, తనను కీర్తించువారిని రక్షించుటలో సమర్థురాలగు లక్ష్మి గాయత్రి యను నామముచే స్మరింపబడుచున్నది. 8

సూర్యునిగూడ ప్రకాశింపజేయుటచేతను, భక్తుల కిష్టముల నొసంగుటలో నాసక్తికలదగు చేతను, స్థావరజంగమాత్మకసృష్టిని సృజించున దగుటచే లక్ష్మి సావిత్రి నామముచే కీర్తింపబడు చున్నది. 9

వాక్కుల కధిదేవతయగుటవలన, వాక్కులనొసంగుటవలన సరస్వతి యనుపేరుతోను, కాంతిరతి మొదలగు గుణముల నొసంగుటచే భారతి మున్నగు నామములతోను భాసిల్లుచున్నది. 10

గుణములు పరిపూర్ణముగా నుండుటచేతను, చేతనాచేతనములు తన స్వాధీనమందు కలదియు, బ్రహ్మాండమునకు లోపల బయట వ్యాపించియుండునదియు, మహత్ మధ్యమ పరిమాణములుగల వస్తువులయం దన్నిటియందుండునది. 11

మహోత్కృష్ట కర్మలన్నిటికిని నియామకురాలైనదియు, తనయొక్క క్రీగంటి ప్రసారలేశముచే భూలోకమున సకలసంపదలును, 12

స్వర్గలోకమున వైరాగ్యమున్ను, భగవద్భక్తియు, జ్ఞాపకశక్తియు, ముక్తియు సిద్ధించును. లోకములనతిక్రమించినదియు, లోకములచే పూజింపబడునదియు నగు నా లక్ష్మి నీకు మిక్కిలి ప్రియురాలుగా తలపబడుచున్నది. 13

పలుశక్తులు కలదియు, సకల సుఖములు కలదియు, సర్వలక్షణము లతో కూడినదియు, సకల గుణపూర్ణురాలును, లభించిన కోరికలు కలదియు, సకలము నొసంగునదియు 14

యథార్థముగా నెఱుంగ తగినదియైనను, బ్రహ్మాదులకును నింతదియని పరిచ్ఛేదింప శక్యముకానిదియు, సమస్త పురుషార్థ ముల నొసంగునదియు గొప్ప ఐశ్వర్యము సౌభాగ్యములు కలదియైనను నిన్ననుసరించియుండునదై యున్నది. 15

నిన్నుతలంచుచున్నది. ధ్యానించుచున్నది. స్తుతించుచున్నది. నమ స్కరించుచున్నది. పూజించుచున్నది. చూచుచున్నది. తపమొనరించు చున్నది. సేవించుచున్నది. నీకై యెదురు చూచుచున్నది. 16

నిత్యానపాయినీ నమ్రా సమ్ప్రార్థయతి సర్వదా ।
కిముతాన్యేఽల్పజీవాశ్చ మాదృశా వృత్తివర్జితాః ॥ 17

దరిద్రాః బన్ధురహితా అనాథాః జీవనార్థినః ।
తేషాం త్వత్ప్రార్థనాకాఙ్క్షా నాశ్చర్యం భువనత్రయే ॥ 18

శ్రీవేఙ్కటేశ! మత్స్వామిన్ జ్ఞానానన్దదయానిధే! ।
శరణాగతసన్త్రాణ కారణాభీష్టవార్షుక! ॥ 19

శ్రీశ! తే రూపకర్మాణి బ్రహ్మరుద్రాహిపాదిభిః
అగణ్యాని హ్యవేద్యాని హ్యచిన్త్యాన్యద్భుతాని చ ॥ 20

ఏవం పూర్వే త్వన్మహిమ్ని నాఽహం శక్తోఽస్మి వర్ణనే।
కశ్చాహం కా చ మే శక్తిః కిమితి స్తౌమి మన్దధీః ॥ 21

అలసోఽహమహఙ్కారీ చాజ్ఞో మూర్ఖః శఠః ఖలః ।
జ్ఞానభక్త్యాదిహీనశ్చ కామక్రోధాదిపూరితః ॥ 22

మనోజయవిహీనశ్చ సదా విషయలమ్పటః ।
పాంసూనాం వృష్టిబిన్దూనాం మద్దోషాణాం మితిర్న హి॥ 23

గుణాస్త్వయి యథా పూర్ణా దోషాః పూర్ణాస్తథా మయి ।
అలసత్వాదహఙ్కారాత్ అజ్ఞానాల్లోభతో మయా ॥ 24

దమ్భాత్ ప్రమాదాత్ దాక్షిణ్యాత్ స్వభావాత్ సఙ్గతః కృతాన్ ।
అసఙ్ఖ్యానపరాధాన్మేఽగణయిత్వా క్షమస్వ మామ్॥ 25

పితా మాతా గురుర్భ్రాతా సఖా బన్ధుస్త్వమేవ మే ।
విద్యా సత్కర్మ విత్తఞ్చ పురః పృష్ఠే చ పార్శ్వయోః ॥ 26





ఎల్లవేళల నిన్నెడబాయనిది నీకు విధేయురాలు. ఎల్లప్పుడు నిన్ను ప్రార్థించుచున్నదై యుండ అల్పప్రాణులము జీవనోపాయములేని మావంటివారిమాట చెప్పనేల? 17

దరిద్రులు, బంధువులులేనివారు, దిక్కులేనివారు, బ్రతుకుతెరువును కాంక్షించువారు నిన్ను ప్రార్థింపగోరుట ముల్లోకములయం దాశ్చర్య మేమున్నది ? 18

శ్రీ వేంకటేశా! నాస్వామీ! జ్ఞానానందస్వరూపా! కరుణాసముద్రా! శరణుజొచ్చిన వారిని కాపాడువాడా! కారణభూతుడా! ఈప్సితార్థముల నొసంగువాడా! 19

శ్రియఃపతే! నీ రూపము చేష్టితములు, బ్రహ్మరుద్ర శేష మొదలగు వారిచేతను లెక్కింపతరముగానని తెలిసికొనశక్యముకానివి. ఊహింపశక్యముకానివి అద్భుతమైనవి 20

ఈ విధముగానే పూర్వులు నశక్యులైయుండ నీ మహిమను వర్ణింప నేను సామర్థ్యము లేనివాడను నే నెవరిని? నాశక్తియేమి? జడుడనగు నే నేమని స్తుతింతును ? 21

నేను సోమరిని, అహంకారము కలవాడను, అజ్ఞుడను మూర్ఖుడను, కుత్సితుడను, దుష్టుడను, జ్ఞానభక్త్యాదులు లేనివాడను, కామక్రోధాదులచే నిండియుండువాడను22

మనస్సును జయించలేనివాడను, ఎల్లపుడు విషయములయం దాసక్తికలవాడను. ఇసుకరేణువులకును, వర్షబిందువులకును నా దోషములకును హద్దులేదుకదా!23

నీ యందు గుణములు పరిపూర్ణముగా నున్నటుల నాయందు దోషములు పరిపూర్ణముగా నున్నవి. సోమరితనమువలన, అహంకారమువలన, అజ్ఞానమువలన లోభమువలన 24

దంభమువలన, ప్రమాదమువలన, ప్రలోభమువలన, స్వభావమువలన, దుష్టస్నేహము వలన నాచే చేయబడిన లెక్కకు మిక్కుటములగు నపరాధములను లెక్కింపక నన్ను క్షమింపుము. 25

తండ్రి, తల్లి, గురువు, సోదరుడు, స్నేహితుడు, బంధువు, విద్య, మంచికర్మలు, డబ్బు అన్నియు నీవే. నాముందు, వెనుక, ప్రక్కలయందు 26

మూర్ధ్ని హృత్కమలే యేఽన్తః బహిర్జన్మనిజన్మని ।
కులస్వామీష్టదేవో నో వృతః పితృపితామహైః ॥ 27

సర్వం త్వమేవ లక్ష్మీశ! న జానే త్వాం వినా పరమ్।
దుఃస్మృతిం హర దూరాన్మే విస్మృతిం తే విలోపయ॥ 28

త్వత్స్మృతిం సమ్ప్రదేహ్యద్ధా త్వత్సమో నాస్తి మే ప్రియః ।
త్వన్మనాస్త్వద్గతప్రాణః త్వత్పదామ్బుజసంశ్రితః ॥ 29

తవ భక్తోఽస్మి దాసోఽస్మి శిష్యః పుత్రోఽస్మి కేవలమ్।
భృత్యస్త్వమేవ విశ్వస్య స్మరామి త్వామహర్నిశమ్ ॥ 30

శ్రీహరిర్మమ హృత్పద్మ కర్ణికాస్థోఽ తిసున్దరః ।
పద్మాసనసమాసీనః ఇన్ద్రనీలసమద్యుతిః ॥ 31

కఞ్జకోమలపాదాఢ్యః కుఙ్కుమాధికవర్ణవాన్ ।
వజ్రాఙ్కుశధ్వజాబ్జాఙ్క పాదాబ్జనఖరత్నవాన్ ॥ 32

క్వణన్నూపురసన్నాదవలయాఢ్యపదామ్బుజః ।
అతసీపుష్పసఙ్కాశ తేజఃపుఞ్జోరురఞ్జితః ॥ 33

నితమ్బపీతవసనః స్వర్ణకాఞ్చ్యఞ్చితోఽ చ్యుతః ।
విరిఞ్చ్యాధారసౌవర్ణ గమ్భీరాబ్జాభనాభికః ॥ 34

బ్రహ్మాణ్డగూహకమృదు శ్లక్ష్ణరేఖాత్రయోఽధరః ।
ధర్మస్తనోఽధర్మపృష్ఠః శ్లక్ష్ణసూక్ష్మతనూరుహః ॥ 35





శిరస్సున, మనోబ్జమున, లోపల, బయట నీవే వేంచేసియున్నావు. ప్రతిజన్మల యందును మా కులదేవతగను, ఇష్టదైవముగను తండ్రితాతలచే వరింపబడితివి. 27

శ్రియఃపతే! నా కన్నియు నీవే. నిన్ను తప్ప నితరము నెఱుంగను, నా దుష్ట తలంపులను దూరముగా పారద్రోలుము. నిన్ను మరచిపోవుటను పోగొట్టుము. 28

నిన్ను తలంచు జ్ఞానమును నిరాటంకముగా నొసంగుము. నీవలె నాకు ప్రియమగునది వేరొక్కటి యెద్దియును లేదు. నీయందే మనస్సు కలిగి నీయందే ప్రాణములను నిలుపుకొని నీ చరణకమలముల నాశ్రయించితిని. 29

నేను నీ భక్తుడను. నీ దాసుడను. నీకు శిష్యుడను, నీ పుత్రుడను, నీ సేవకుడను, నీవే ప్రపంచమున కాధారభూతుడవు. నిన్నెల్లవేళలయందును తలంతును. 30

శ్రీమన్నారాయణుడు నా మనోబ్జమునందలి మధ్యప్రదేశమున నతిసుందరుడై పద్మాసనముగా కూర్చుండి, ఇంద్రనీలమణివంటి కాంతి కలిగియున్నాడు. 31

పద్మమువలె మృదువగు నరికాలు కుంకుమముకంటె నెర్రని రంగుకలిగియున్నది. పాదపద్మములు, వజ్రము, అంకుశము, పతాకము, పద్మముల చిహ్నములుకలిగి రత్నములవంటిగోళ్లు కలిగియున్నవి. 32

మరియు ధ్వనిచేయుచున్న అందెలు కడియములచే నొప్పుచున్నవి. దిరిశెనపువ్వు వంటి కాంతి సముదాయముతో మిక్కిలి ప్రకాశించుచున్నవి. 33

మొలయందు పచ్చన పీతాంబరమును, బంగరు మొలనూలులచే భాసిల్లుచు, బ్రహ్మ కాధారమగు బంగారు రంగుకలిగి మిక్కిలి పెద్దదగు పద్మముచే కాంతిగల బొడ్డును కలిగియున్నాడు. 34

బ్రహ్మాండమునంతను కప్పివేయు మృదువగు సన్నని మూడు ముడుతలుకల కడుపు కలవాడును. ధర్మమే స్తనములుగా గలవాడును, అధర్మమే వీపుగా గలవాడును సన్నని నూలుపోగువంటి నూగారు శరీరము కలవాడును. 35

శ్రీవత్సాఙ్కః కౌస్తుభాఢ్యో వైజయన్తీహృదమ్బుజః ।
ఉన్నతాంసోఽజానులమ్బి బాహ్వభీతివరప్రదః ॥ 36

కుఙ్కుమాభకరన్యస్త శఙ్ఖచక్రసులక్షణః ।
కిఙ్కిణీకఙ్కణలస ద్వలయాఙ్గదభూషితః ॥ 37

కమ్బుగ్రీవః సుబిమ్బోష్ఠః కున్దకుడ్మలదంష్ట్రవాన్ ।
ఆదర్శవద్దృశ్యసూక్ష్మ గణ్డయుగ్మసుమణ్డితః ॥ 38

సునాసోఽనిమిషః సుభ్రూః కరుణాపూర్ణలోచనః ।
శరత్పూర్ణేన్దువదనః నతనీతలసుకున్తలః ॥ 39

అతుల్యతిలకోపేతో రత్నకుణ్డలమణ్డితః ।
స్ఫురద్రత్నకిరీటశ్చ సర్వలక్షణసంయుతః ॥ 40

జగద్విలక్షణ శ్రీమాన్ మద్బిమ్బో నిత్యచిత్సుఖః ।
సూర్యకోటిప్రతీకాశః చన్ద్రకోటిసుశీతలః ॥ 41

అనన్తవేదైర్బ్రహ్మాద్యైః అవేద్యోఽప్రాకృతో హరిః ।
శ్రీధరాభ్యాం సమాశ్లిష్టో బ్రహ్మరుద్రేన్ద్రసేవితః ॥ 42

పూర్ణానన్దజ్ఞానదయా మూర్తిః పరమమఙ్గళః ।
మఙ్గళాఙ్గో మఙ్గళాఙ్కో భక్తమఙ్గళదాయకః ॥ 43





శ్రీవత్సమను పుట్టుమచ్చకలిగి, కౌస్తుభమణిచేతను, వైజయంతీ మాలచేతను, ప్రకాశించు పద్మమువంటి వక్షస్థలము కలవాడును, ఎత్తగుభుజశిరస్సులు కలవాడును, మోకాటివరకు వ్రేలాడు బాహువులచే అభయమును వరముల నొసంగువాడును. 36

కుంకుమవలె యెఱ్ఱనగు చేతులలోనున్న శంఖచక్రములచే నొప్పువాడును. చిన్నముువ్వలుగల మురుగులచే ప్రకాశించు కంకణములు భుజకీర్తులచే నలంకరింపబడినవాడును. 37

శంఖమువంటి మెడ కలవాడును, మంచి దొండపండువంటి యధరోష్ఠము కలవాడును, మల్లెమొగ్గలవంటి దంతములు కల వాడును, అద్దమువలె కనుపించు నున్నటి చెక్కిళ్లచే నలంకరింప బడినవాడును. 38

చక్కని పట్టువస్త్రములను ధరించినవాడును, ఱెప్పపాటు లేనివాడును, చక్కని కనుబొమలు కలవాడును, దయాపరిపూర్ణ నేత్రుడును, శరత్కాలమునందలి పూర్ణచంద్రునివంటి ముఖము కలవాడును. నున్నని నల్లని చక్కని శిరోజములు కలవాడును. 39

సాటిలేని కస్తూరితిలకము కలవాడును రత్నజటితకుండనములచే నలంకరింప బడినవాడును, మెరయుచున్న రత్నకిరీటము కలవాడును. సకల శుభ లక్షణోపేతుడను. 40

లోకోత్తరపురుషుడును, లక్ష్మీసంపన్నుడును, శుద్ధాత్మసమాన స్వరూపుడును, నిత్యజ్ఞానా నన్దస్వరూపుడును, కోటిసూర్యులతో సమానమగు కాంతికలవాడును, కోటిచంద్రులవలె చల్లనైన వాడును 41

అనంతవేదములచేతను గాని, బ్రహ్మాదులచేతను గాని తెలియ బడనివాడును, (అపరిజిన్నుడు) దివ్యవిగ్రహుడును, శ్రీ భూదేవులచే నాలింగనము చేసుకొనబడిన వాడును. బ్రహ్మ రుద్ర ఇంద్రులచే సేవింపబడువాడును. 42

ఉత్కృష్టానందము జ్ఞానము దయస్వరూపముగా గలవాడును, మిక్కిలి మంగళరూపుడును, శుభమగు శరీరము కలవాడును. శుభమగు శ్రీవత్సమనెడు పుట్టుమచ్చ కలవాడును. భక్తులకు శుభముల నొసంగువాడును. 43

కరుణామృతపూర్ణాభ్యాం మాం నేత్రాభ్యాం సమీక్షతే ।
కా చిన్తా మే ఇహాముత్ర సర్వారిష్టం హరత్యసౌ ॥ 44

తత్పదామ్బుజ విశ్వాసే సర్వాభీష్టం దదాతి హి ।
ఇతి స్మరన్నహోరాత్రం తం త్వాహం శరణం గతః ॥ 45

భోః స్వామిన్ పూర్ణకామ స్త్వం సమ్పూర్ణైశ్వర్యవానపి।
స్వప్రయోజనహీనోఽపి మాయయా బహురూపవాన్॥ 46

లోకోపకరణాయైవ త్వితరాసాధ్యకృత్యవాన్ ।
బహ్వద్రీనుద్ధరన్ సేతుం అనాయాసాదకల్పయః ॥ 47

క్షణేనోత్పాదితశ్చాపి స్థూలబ్రహ్మాణ్డమద్భుతమ్ ।
వహసి త్వముపాయేన బహుసూక్ష్మమృదూదరే ॥ 48

ఏవం మహాభారవహస్య విశ్వ కుటుమ్బినః కరుణాపూర్ణసిన్ధోః ।
మమ త్వదీయస్య సుసూక్ష్మలేశ లవాల్పకస్యోద్ధరణం హి యత్తే ॥ 49

శ్రీవేఙ్కటేశ! మత్స్వామిన్! జ్ఞానానన్దదయానిధే !
దుఃఖసాగరమగ్నం మాం స్వీయం నోద్ధరసే కుతః ॥ 50

శ్రీనివాస! కృపాపూర్ణ! భక్తపోషణదీక్షిత ! ।
సంసారారణ్యపతితం దయయా నేక్షసే కుతః ॥ 51

భక్తబన్ధో! దయాసిన్ధో! త్వత్పాదాబ్జే నమామ్యహమ్ ।
సూక్తాసూక్తమిదం సర్వం అపరాధం క్షమస్వ మే ॥ 52





దయాపరిపూర్ణనేత్రములతో నన్ను విలోకించుచుండును. నాకు భూలోకస్వర్లోకముల యందేమి విచారము? శ్రీనివాసుడు నా బాధ లన్నిటిని పోగొట్టును. 44

"శ్రీమన్నారాయణ చరణకమలములయందు విశ్వాసమున్నచో నీప్సితార్థముల నన్నిటిని చేకూర్చును" అని రాత్రింబవలు తలంచుకొనుచు నిన్ను నేను శరణుజొచ్చుచున్నాను. 45

స్వామీ! నీవు కోరికలన్నియు లభించినవాడవు. పరిపూర్ణ సంపదలు కలవాడవు. నీకు ప్రయోజము లేవియు లేకున్నను జనుల కుపకరించుటకై నీ సంకల్పముచే ననేక రూపములను ధరించు వాడవు. 46

ఇతరులకశక్యములగు చేష్టల నొనర్చువాడవు. అనేక కొండలనెత్తుచు సేతువు నతిసుకరముగ నిర్మించితివి. 47

స్థూలరూపమున కనుపించు నాశ్చర్యకరమగు బ్రహ్మాండ మంతయును క్షణములో పుట్టించితివి. ఆ బ్రహ్మాండమునంతను మిక్కిలి సూక్ష్మమై మృదువగు గర్భమున నుపాయముచే ధరించుచున్నావు. 48

ఈ విధముగా మహాభారమును వహించుచున్నట్టియు, ప్రపంచమే కుటంబముగా కలిగినట్టియు, దయాసముద్రుడవగు నీవాడను, మిక్కిలి సూక్ష్మాతిసూక్ష్మములో మిక్కిలి యణువునగు నన్నుద్ధరించుట నీ కతిసుకర మేకదా! 49

శ్రీ వెంకటాచలపతీ! నా స్వామీ! జ్ఞానానందకరుణలకు సాగరమైనవాడా! దుః ఖసముద్రమున మునింగిన నన్నెందుల కుద్ధరించవు ? 50

శ్రీనివాసా! దయానిధే! భక్తులను పోషించుటలో దీక్షగలవాడా! సంసారమనెడు నరణ్యమునపడిన నన్నెందులకు దయతో విలోకింపవు. 51

భక్తజనులకు బంధువైనవాడా! కరుణాసముద్రా! నీ పాదపద్మములకు నమస్కరించు చున్నాను. లెస్సగా చెప్పబడినదానిని చెప్పని అపరాధము నంతను క్షమింపుము. 52

వరం వరఇ్చ వరయే భక్తిం త్వత్పాదపద్మయోః ।
సదా నానార్థవిజ్ఞానం దేహీహాముత్ర సౌఖ్యదమ్ ॥ 53

శ్రీస్వామితీర్థదుగ్ధాబ్ధౌ శ్వేతద్వీపే సుమణ్డపే ।
శ్రీభూభ్యాం విహరన్ విష్ణో! ముక్తిం భక్తాయ దేహి మే ॥ 54

**శ్రీసూతః :-**
ఇతి స్తుత్వా వేఙ్కటేశం రమేశం తూష్ణీమ్భూతో దేవశర్మా సుభక్తః ।
భక్తేభ్యోఽభీష్టార్థవర్షప్రబుద్ధం సాష్టాఙ్గం తం ప్రాణమత్ స్వేష్టదేవమ్ ॥55

అథ స్తోత్రేణ సన్తుష్టః శ్రీనివాసః సతాం గతిః ।
మేఘగమ్భీరయా వాచా వరదానమథాబ్రవీత్ ॥ 56

**శ్రీభగవాన్ :-**
ప్రీతోఽహం తే ద్విజశ్రేష్ఠ! మదుపాసనకర్మణా ।
యన్మహైశ్వర్యసంసిద్ధి కారణం స్తోత్రముత్తమమ్ ॥ 57

కృతవానసి తస్మాత్ త్వం భైషీర్మాఽత్ర పరత్ర చ ।
మద్భక్తవాయుశిష్యస్య గురుపాదావలమ్బినః ॥ 58

విపన్నాశః సమ్పదాప్తిః భూయాత్తే మదనుగ్రహాత్ ।
మమ భక్తస్య తే గేహే స్వర్ణవృష్టిర్దినే దినే ॥ 59

అయుతాయుశ్చ తే దత్తం పుత్రపౌత్రాస్తథాఽఽయుషః
శతపూరుషపర్యన్తం భుక్త్వా భోగానసేకశః ।
తతో మత్పదమాప్నోషీ త్యుక్త్వాఽదృశ్యో బభూవ హ ॥ 60





నీ పాదపద్మములయందు భక్తిని ఇహపరలోకసౌఖ్యదాయకమగు పలువిధ వస్తు విజ్ఞానమును అను శ్రేష్ఠవరములను కోరుకొనుచున్నాను. ప్రసాదించుము. 53

శ్రీ స్వామిపుష్కరిణి యను క్షీరసాగరమున చక్కగా నలంకరింప బడిన శ్వేతద్వీపమున శ్రీ భూదేవులతో విహరించుచు శ్రీనివాసా! నీ భక్తుడనగు నాకు విముక్తి నొసంగుము. 54

**శ్రీసూతుడు :-**
భక్తపుంగవుడగు దేవశర్మ భక్తుల కిష్టములను వర్షించుటలో జాగరూకుడును తన కిష్టదైవమును శ్రియఃపతియునగు శ్రీనివాసుని స్తోత్రమొనరించి మిన్నకుండి సాష్టాంగముగా నమస్కరించెను. 55

అంతట సత్పురుషులకు ప్రాప్యుడగు శ్రీనివాసుడు దేవశర్మ స్తోత్రమునకు సంతసించి మేఘమువలె గంభీరమగు వాక్కుతో వరము నొసంగుటను గూర్చి యీ క్రింద విధముగ బల్కెను. 56

**శ్రీ భగవానుడు :-**
బ్రాహ్మణోత్తమా! నా ఉపాసనకంగభూతముగా, గొప్ప యైశ్వర్యము నొసంగుటకు కారణమగు స్తోత్రరత్నము 57

నొనరించితివో దానిచే చాల సంతసించితిని. నీవీ లోకమునను పరలోకమునను భయపడవలదు. నా భక్తుడగు వాయువునకు శిష్యుడవై, గురుని పాదపద్మముల నాశ్రయించిన నీకు నా అనుగ్రహముచే 58

నాపదలు నశించి సంపదలు కలుగునుగాక! నా భక్తుడవగు నీ గృహమున ప్రతిదినము బంగారము వర్షించునుగాక ! 59

పదివేల సంవత్సరములవరకు నీ కాయుర్దాయము నొసంగితిని. అట్లే నీ పుత్రులకును, పౌత్రులకు గూడ ననుగ్రహించితిని, నూరు పురుషాంతరములవర కనేక భోగముల ననుభవించి నా పరమలోకమందగలవ'ని పలికి యంతర్హితు డాయెను. 60

శ్రీసూతః :-

భో! శౌనకాద్యా! మునయః నిఃసఙ్గాశ్చ తపస్వినః ।
భక్తవశ్యో వేఙ్కటేశః ప్రసన్నో భవతి ధ్రువమ్ ॥ 61

యూయం గత్వా వేఙ్కటేశం రమేశం నత్వా స్తుత్వా వేదవేద్యం సుభక్త్యా ।
భక్తేభ్యోఽభీష్టార్థవర్షప్రబుద్ధం సమ్ప్రీణీధ్వం తేన వోఽభీష్టసిద్ధిః ॥ 62

శ్రీవేఙ్కటేశస్య కథామృతం త్విదం మాహాత్మ్యసారం సుతపస్విమృగ్యమ్ ।
శ్రీవేఙ్కటేశస్య మహాప్రియప్రియం లోకోత్తరం దేవఋషిప్రియఞ్చ ॥ 63

సమస్తపాపౌఘవినాశకారణం సమస్తపుణ్యౌఘసమృద్ధికారణం ।
శ్రీవేఙ్కటేశస్య పదారవిన్దం సద్భక్తివృద్ధేరసమానకారణమ్ ॥ 64

వక్తుః శ్రోతుః పాఠకస్య పారాయణపరస్య చ ।
పరాత్పరో వేఙ్కటేశః ప్రసన్నో భవతి క్షణాత్ ॥ 65

స్తోత్రేణానేన సన్తుష్టో వేఙ్కటేశో రమాపతిః ।
యాన్ యాన్ కామాన్ కామయన్తే తాంస్తాన్ ముక్తిం దదాతి చ ॥ 66

ఇతి శ్రీమదాదిత్యపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే
శ్రీవేఙ్కటేశస్య సకలాభీష్టప్రదానమహిమానువర్ణనం నామ
పఞ్చమోఽధ్యాయః.





శ్రీ సూతుడు :-

ఓ శౌనకాది మునీంద్రులారా! విషయాసక్తిలేని తపశ్శాలులారా! భక్తుల యధీనమున నుండు వేంకటాచలపతి తప్పక ప్రసన్ను డగును. 61

మీరు. శ్రియఃపతియు, వేదములచే నెఱుంగదగినవాడు భక్తుల కీప్సితార్థముల నొసంగుటలో జాగరూకుడు నగు వేంకటాచలపతిని నమస్కరించి స్తుతించి ప్రసన్నునిగా నొనరించుకొనినచో మీ కామితార్థము సిద్ధించును. 62

శ్రీ వేంకటాచలపతియొక్క యీ కథామృతము గొప్ప మాహాత్మ్యము కలది. గొప్ప తపశ్శాలురచేతను వెదుకతగినది. శ్రీ వేంకటేశున కతిప్రియమైనవారికి మిక్కిలి ప్రియమైనది లోకవిలక్షణమైనది. దేవతలకును, ఋషులకును గూడ ప్రియమైనది. 63

సకల పాపసంచయమును దహించునది సమస్త పుణ్యసముదా యముల యభివృద్ధికి కారణమైనది. శ్రీ వేంకటాచలపతియొక్క చరణకమలములయందు సుస్థిరమగు భక్తి యభివృద్ధి చెందుటకు సాటిలేని కారణమైనది. 64

శ్రీ వేంకటాచలపతి మాహాత్యమును చెప్పువారికి వినువారికి చదువువారికి పారాయణము నొనరించువారికి పరమపురుషుడగు శ్రీనివాసుడు క్షణములో ననుగ్రహించును. 65

ఈ స్తోత్రముచే శ్రియఃపతియగు శ్రీ వేంకటాచలపతి సంతసించి కోరిన కోరిక లన్నిటినొసంగిముక్తిని గూడ నొసంగునని సూతుడు శౌనకాదిమహామునుల కెఱింగించెను.

ఇది శ్రీమదాదిత్య పురాణమున శ్రీ వేంకటాచల మాహాత్మ్యమున
శ్రీవేంకటాచలపతి సకల కోరికలనొసంగు మహిమను
వర్ణించుటయనెడు అయిదవ అధ్యాయము.